ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ : fb.com/vaartha Digital
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
20-7-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 169 పేజీలు: 10+4 వెల: 8.00

రష్యాపై ఇయు మరిన్ని ఆంక్షలు
ప్రధాని వచ్చేవారం యుకె, మాల్దీవుల పర్యటన
5

## కులగణన సర్వే అంటే.. తెలంగాణ మెగా హెల్త్ చెకప్


శనివారం హైదరాబాద్‌లో కులగణన నివేదికను సిఎంకు అందజేస్తున్న నిపుణుల కమిటీ సభ్యులు జస్టిస్ సుదర్శన్ రెడ్డి, ప్రొఫెసర్ కంచె ఐలయ్య. చిత్రంలో డి.సిఎం భట్టి తదితరులు

### 300 పేజీల నివేదికను సమర్పించిన నిపుణుల కమిటీ

సామాజిక న్యాయం అమలుకు నివేదిక ఉపయోగం: ముఖ్యమంత్రి రేవంత్

గ్రామ, పట్టణ ప్రాంతాల వ్యత్యాసంపై అధ్యయనం

స్వతంత్ర నిపుణుల కమిటీతో సిఎం భేటీ

సమావేశంలో పాల్గొన్న డి.సిఎం భట్టి, మంత్రులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై19:** రాష్ట్రంలో చేపట్టిన కులగణనను అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన స్వతంత్ర నిపుణుల కమిటీ ప్రభుత్వానికి 300 పేజీల నివేదికను సమర్పించింది. శనివారం ఎంసీహెచ్ఆర్డీలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో ఇండిపెండెంట్ ఎక్స్‌పర్ట్ వర్కింగ్ గ్రూప్ చైర్మన్ జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలోని నిపుణులు సమావేశమయ్యారు. స్వతంత్ర నిపుణుల కమిటీతో సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఇది కేవలం డేటా కాదు. ఇది తెలంగాణ మెగా హెల్త్ చెకప్ అని పేర్కొన్నారు. మా నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కులగణన సర్వే విజయవంతంగా నిర్వహించామని చెప్పారు. రాష్ట్రంలో బలహీన వర్గాల అభ్యున్నతికి, సామాజిక న్యాయాన్ని అమలు చేసేందుకు ఈ నివేదిక ఉపయోగపడుతుందని చెప్పారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య వ్యత్యాసాలు, ఇందుకు కారణాలపై నిపుణుల కమిటీ అధ్యయనం చేయాలని కోరారు. రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని, ప్రజల అవసరాలను గుర్తించి సరైన సూచనలు ఇవ్వాలని సిఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. నిపుణుల కమిటీ >>2

## హైకోర్టు సిజెగా ఎకె సింగ్ ప్రమాణం

రాజ్‌భవన్‌లో కార్యక్రమానికి హాజరైన సిఎం రేవంత్, స్పీకర్ ప్రసాద్ కుమార్, కౌన్సిల్ చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డి.సిఎం భట్టి, పలువురు మంత్రులు


శనివారం రాజ్‌భవన్‌లో హైకోర్టు సిజెగా ప్రమాణం చేసిన అపరేష్ కుమార్ సింగ్‌కు అభినందనలు తెలుపుతున్న గవర్నర్ జిష్ణుదేవ్. చిత్రంలో సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై19:** తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేష్ కుమార్‌సింగ్ ప్రమాణ స్వీకారంచేశారు. గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ రాజ్‌భవన్‌లో ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, >>2



## ఓఆర్ఆర్ వెలుపలకి కాలుష్య పరిశ్రమలు

హౌసింగ్ బోర్డు ఇళ్ల విక్రయాలు సామాన్యులకు అందేలా ఉండాలి: డి.సిఎం భట్టి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై19:** ఒఆర్ఆర్ లోపల ఉన్న కాలుష్యకారక పరిశ్రమలన్నిటిని ఔటర్ రింగ్ రోడ్డుకు వెలుపల తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆదాయ వనరుల సమీకరణ సమావేశంలో మంత్రులు, కమిటీ సభ్యులైన ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావులు పాల్గొన్నారు. పరిశ్రమల తరలింపునకు సంబంధించి విధి విధానాలు, తరలింపు కేలండర్‌ను రూపొందించాలని, తరలింపు ప్రక్రియకు తుది గడువును ఖరారు చేయాలని సబ్ కమిటీ సభ్యులు అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఉన్న రాజీవ్ స్వగృహ పథకం కింద వివిధ దశల్లో ఉన్న ఇల్లు, హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఉన్న ఖాళీ స్థలాల విక్రయాలకు సంబంధించి సమావేశంలో సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో కొనసాగే బహిరంగ వేలం ప్రక్రియ >>2

## రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్ల అభివృద్ధి

సికింద్రాబాద్-జోధ్‌పూర్ రైలును ప్రారంభించిన కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, కిషన్‌రెడ్డి

తెలంగాణలో రైల్వే విద్యుదీకరణ పూర్తి

రూ. 720 కోట్లతో సికింద్రాబాద్ స్టేషన్ పునర్నిర్మాణం


శనివారం సికింద్రాబాద్ -జోధ్‌పూర్ రైలును ప్రారంభిస్తున్న రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్. చిత్రంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు తదితరులు

**హైదరాబాద్ (తార్నాక), జులై 19 ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్రమోది చొరవతో రాష్ట్రంలోని 40 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేయడం జరుగుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కాచిగూడ రైల్వే స్టేషన్‌లో సికింద్రాబాద్-జోధ్‌పూర్ రైలును కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో కలిసి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు వచ్చి ఇక్కడ నివసిస్తున్న వారు ఎన్నో సంవత్సరాలుగా హైదరాబాద్-జోధ్‌పూర్ మధ్య నేరుగా రైలు సదుపాయం కల్పించాలని కోరుతూ వస్తున్నారని చెప్పారు. ఈ డిమాండ్ దాదాపు 40 సంవత్సరాలుగా కొనసాగుతోందని ఈ డిమాండ్‌ను నెరవేర్చాలని కోరుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌లను కోరడం జరిగిందన్నారు. అందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పందించి ఆయన ఆదేశాలతో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ >>2


శనివారం హైదరాబాద్‌లో నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష చేస్తున్న మంత్రి ఉత్తమ్

## ఎస్ఎల్‌బిసి పునరుద్ధరణ చర్యలు

### నీటిపారుదల భూముల ఆక్రమణల తొలగింపునకు ప్రత్యేక డ్రైవ్

వేగంగా పూడికతీత పనులు

ప్రణాళికాబద్ధంగా సాగునీటి పంపిణి

రాష్ట్ర నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్

**హైదరాబాద్,జూలై 19,ప్రభాతవార్త:** లైడార్ సర్వేతోపాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎస్.ఎల్.బి.సి పునరుద్ధరణ చర్యలు చేపట్టబోతున్నామని నీటిపారుదలశాఖ మంత్రి నల్లమడ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. సొరంగం పనులలో అపారమైన అనుభవం కలిగిన మాజీ ఇంజినీర్ ఇన్ చీఫ్ జనరల్ హర్బల్ సింగ్‌ను నీటిపారుదల శాఖకు సలహాదారుగా నియమిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. శనివారం రోజున డాక్టర్ బి.ఆర్. అంబెద్కర్ సచివాలయంలో ఖరీఫ్ పంటకు నీటి విడుదల, ఎస్.ఎల్.బి.సి పునరుద్ధరణ, నీటిపారుదల శాఖా భూముల పరిరక్షణ అంశాలపై నీటిపారుదల శాఖాధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉత్తమ్ మాట్లాడుతూ మాజీ ఇంజినీర్ ఇన్ చీఫ్ జనరల్ హర్బల్ సింగ్ సాంకేతిక అనుభవంతో ఎస్.ఎల్.బి.సి సొరంగ మార్గంతో పాటు ఇతర సొరంగాలను పూర్తి చేసేందుకు దోహదపడతారని ఆయన చెప్పారు. సుమారు 10 కిలో మీటర్ల దూరం సొరంగమార్గం పనులు పూర్తి చేసేందుకు గాను చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణా రాష్ట్రానికి జీవనాడిగా మారనున్న ఎస్.ఎల్.బి.సి పనుల పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారుఆధునిక పరిజ్ఞానంతో పూర్తి చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపధ్యంలో జాతీయ భౌగోళిక పరిశోధనా సంస్థ (ఎన్.జి.ఆర్.ఐ)తో పాటు భారత భూగర్భ సర్వే సంస్థ (జి.ఎస్.ఐ)ల సహకారంతో పనులు చేపట్టబోతున్నట్లు ఆయన తెలిపారు. పునరుద్ధరణ పనులలో మునుముందు ఎటువంటి ఆటంకాలు ఎదురు కాకుండా ఉండేందుకు గాను చేయనున్న ఏరియల్ లైడార్ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ మేరకు ఎన్.జి.ఆర్.ఐ శాస్త్ర వేత్తలతో సమావేశం అయి సర్వేకు సంబంధించిన సాంకేతిక విధానాలను రూపొందించామన్నారు. పునరుద్ధరణ విషయంలో అయ్యో వ్యయం విషయంలో వెనక్కి తగ్గేది లేదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పూడిక తీత పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నీటి నిల్వసామర్థ్యం పెంపొందించేందుకు చేపట్టిన పూడిక తీత పనులను మరింత వేగవంతం చేయాలన్నారు. వర్షాకాలంలో సంభవించే అతి భారీ వర్షాలతో ప్రమాదాలకు గురయ్యే వాటిని గుర్తించి అత్యవసరంగా పూడిక తీత పనులు చేపట్టాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్యాక్రాంతం అవుతున్న నీటిపారుదల శాఖా భూముల పరిరక్షణకు తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. >>2

## రేవంత్ ప్రకటన పార్టీ విధానాలకు విరుద్ధం: రాజగోపాల్ రెడ్డి 2



## కడుపులో కత్తులతో కుట్రలా?


శామీర్‌పేటలో మీడియాతో ఎంపి ఈటల

సొంత పార్టీ నేతలపై ఎంపి ఈటల సంచలన వ్యాఖ్యలు

కరీంనగర్‌లోని ఓ నేతపై తీవ్రంగా విమర్శలు

ఎంత వరకు ఓపిక పట్టాలో తెలుసు

ఎవరి దయాదాక్షిణ్యాలు అవసరం లేదు: ఎంపి

**మేడ్చల్, జూలై 19, ప్రభాతవార్త:** స్వంతపార్టీ నేతలపై పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కడుపులో కత్తులు పెట్టుకొని తనపై కుట్ర రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శామీర్‌పేట లోని తన నివాసంలో శనివారం హుజూరాబాద్ బీజేపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈటల సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్‌లోని ఒక నేతను దృష్టిలో ఉంచుకుని ఆయన తీవ్రపదజాలంతో వ్యాఖ్యలు చేశారు. తనతో జాగ్రత్తగా ఉండాలని, అబద్ధాల పునాదులపై బతుకుతూ తనపైనే సోషల్ మీడియాలో కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. శత్రువుతో పోరాడవచ్చని, కడుపులో కత్తులు పెట్టుకున్న వారితో పోరాడలేమని ఆయన విమర్శించారు. రాజకీయాల్లో కొందరు ఉంటారని వారు ఇతరులను ఎదగనివ్వకుండా కుట్రలు పన్నడమే వారి పని అని ఆయన ఘాటుగా విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రులు రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి, కేసీఆర్‌లాంటి వారితోనే తాను కొట్లాడానని ఆయన అన్నారు. తన చరిత్ర ఏమిటో వారికి తెలుసు, ధీరుడు వెనుదిరగడు, ఎంత వరకు ఓపికపట్టాలో తనకు తెలుసని ఆవేశంగా ఉన్నారు. కార్యకర్తల అవేదన తనకు తెలుసని, వారి రాజకీయ అవసరాలు తీర్చలేనంత నిస్సహాయంగా తాను లేనని ఆయన ధీమాగా అన్నారు. తన అనుభవం వాడుకుంటే పార్టీకి ఉపయోగపడుతుందని, ఎవరి దయాదాక్షిణ్యాలు అవసరం లేదని ఆయన చెప్పారు. రాజకీయాల్లోనే కాదు అన్నింటిలోను కోవర్టులు ఉన్నారని విమర్శించారు. వారి గురించి ఆలోచించవద్దని, తాను హుజురాబాద్‌లోనే ఉంటానని, కార్యకర్తలకు అండగా ఉంటానని ఆయన చెప్పారు. 2021 ఉప ఎన్నికల ప్రస్తావన తెస్తూ, కొందరు >>2

## ఎపి లిక్కర్ కేసు: ఎంపి మిథున్ రెడ్డి అరెస్టు

ఆరు గంటలు పైగా విచారణ జరిపిన సిట్



**విజయవాడ,జూలై19,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో జరిగినట్లు చెప్పబడుతున్న లిక్కర్ స్కామ్ వ్యవహారం కేసులో సిట్ విచారణకు వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి శనివారం హాజరయ్యారు. 6 గంటల కుపైగా జరిగిన సిట్ విచారణ ఈ సాయంత్రం ముగిసింది. విచారణముగిసిన నేపథ్యంలో సీట్ అరెస్ట్ చేస్తున్నట్లు ఆయనకు వెల్లడించింది. ఇందుకు సంబంధించిన సమాచారాన్ని మిథున్ కుటుంబ సభ్యులకు వెల్లడించింది. ఆరు గంటలకుపైగా ఎంపీ మిథున్ రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించారు. డొల్ల కంపెనీల నుంచి అంతిమ >>2



## వరద వెల్లువ

ఉత్తరాదితోపాటు దక్షిణాది రాష్ట్రాలలో వానముంపు

తెలుగు రాష్ట్రాలు, కేరళ, కర్ణాటకలో అతి భారీ వర్షాలు

బీహార్‌లో పిడుగుపాటుకు 34 మంది మృతి

ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తున్న నదులు, వాగులు

**న్యూఢిల్లీ,జూలై 19:** రుతు పవనాల ప్రభావంతో దేశవ్యాప్తంగా పలుచోట్ల విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈనేపథ్యంలో దక్షిణాది రాష్ట్రాలకు భారత వాతావరణ విభాగం (ఐఎండి) కీలక అలర్ట్‌ను జారీ చేసింది. జులై 19 నుంచి 23 వరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ప్రత్యేకించి కేరళకు అతి భారీ వర్ష సూచన ఉందని తెలిపింది. జులై 19 నుంచి 20 వరకు ఆ రాష్ట్రంలో గరిష్ఠంగా 21 సెంటీమీటర్ల వర్షపాతం కురవొచ్చని ఐఎండీ అంచనా వేసింది. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా ప్రాంతం, దక్షిణ కర్ణాటక, లక్షద్వీప్‌లలోనూ అతిభారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నట్లు పేర్కొంది. రాబోయే ఐదు రోజుల పాటు దక్షిణాది రాష్ట్రాల్లోని తీర ప్రాంతాల్లో గంటకు 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని అంచనావేసింది. జులై 20 నుంచి 23 మధ్య మహారాష్ట్ర, గోవాలలో భారీ వర్షాలు కురవొచ్చని అంచనా వేసింది. వరద ముంపునకు గురయ్యే అవకాశమున్న ప్రాంతాల్లో ముందుజాగ్రత్త చర్యలను చేపట్టాలని, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఐఎండీసూచించింది. జనజీవనంపై భారీ వర్షాలు, వరదల ప్రతికూల ప్రభావాన్ని వీలైనంత మేరకు తగ్గించేందుకు ముందస్తు చర్యలు అవసరమని తెలిపింది. హిమాచల్, ఉత్తరాఖండ్, జమ్ముకశ్మీర్‌లకు భారీ వర్షసూచన ఐఎండీ ప్రకారం హిమాచల్ ప్రదేశ్‌లో జులై 21 నుంచి >>2



గ్రేటర్ నోయిడాలోని ఎలక్ట్రానిక్స్ ఫ్యాక్టరీని శనివారం సందర్శించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

## హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సివి భాస్కర్‌రెడ్డిని పరామర్శించిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై19:** జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డిని సిఎం రేవంత్ రెడ్డి శనివారం పరామర్శించారు.

## సిజెగా ఎకె సింగ్ ప్రమాణం

>> మంత్రులు,ప్రభుత్వ సలహాదారులు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ లు తదితరులు హాజరయ్యారు. హైకోర్టు నూతన సీజేను అభినందించారు. తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్‌లుగా ఇప్పటి వరకు ఆరుగురు పనిచేశారు. త్రిపుర హైకోర్టు నుంచి బదిలీపై వచ్చిన జస్టిస్ ఏకే సింగ్ ఏడో చీఫ్ జస్టిస్. ఆయన ప్రమాణ స్వీకారోత్సవానికి హైకోర్టు న్యాయమూర్తులు, శాసనమండలి చైర్మన్, శాసనసభ స్పీకర్, సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు హాజరయ్యారు. కాగా, హైకోర్టులో మొత్తం జడ్జీల సంఖ్య 42 కాగా ప్రస్తుతం 26 మంది పనిచేస్తున్నారు. ఇద్దరు జడ్జీల బదిలీ.. ఒకరి చేరికతో ఆ సంఖ్య 25కు తగ్గింది. న్యాయకోవిదుల కుటుంబంలో మూడో తరానికి చెందిన జస్టిస్ ఏకే సింగ్ 1965 జూలై 7న డాక్టర్ రాంగోపాల్‌సింగ్, డాక్టర్ శ్రద్ధ సింగ్ దంపతులకు జన్మించారు. ఆయన తల్లివైపు కుటుంబానికి చెందిన తాత జస్టిస్ బీపీ సిన్హా సుప్రీంకోర్టు ఆరో ప్రధాన న్యాయమూర్తిగా, మరో తాత జస్టిస్ శంభుప్రసాద్ సింగ్ పట్నా హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఢిల్లీ యూనివర్సిటీ నుంచి బీఏ ఆనర్స్, న్యాయశాస్త్రంలో డిగ్రీ పొందిన ఏకే సింగ్ 1990లో ఉమ్మడి పాట్నా హైకోర్టులో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. 1990 నుంచి 2000 వరకు పాట్నా హైకోర్టులో, 2001 నుంచి 2012 వరకు జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా పలు కీలక కేసులు వాదించారు. 2012లో జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా, 2014లో శాశ్వత న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. 2022 లో జార్ఖండ్ హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్‌గా సేవలు అందించారు. 2023లో త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. తాజాగా తెలంగాణ హైకోర్టు సీజేగా బదిలీపై వచ్చారు.

## కడుపులో కత్తులతో కుట్రలా?

>> నాయకులు అమ్ముడుపోయినా, హుజూరాబాద్ ప్రజలు నన్ను గెలిపించారని చెప్పారు. సమైక్య పాలనలో కూడా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకున్నానని అన్నారు. తాను పదవుల కోసం పార్టీ మారలేదని ఈటెల స్పష్టం చేశారు. గతంలో సిఎంగా ఉన్న కేసీఆర్‌కు నా నిర్ణయాలు మొహమాటం లేకుండా చెప్పానని, తనకు తాను పార్టీ నుంచి బయటకు రాలేదని, వారు వెళ్లగొట్టారని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నా అడుగు పడని గ్రామాలు లేవని, తాను చేసిన ప్రతి పోరాటానికి కరీంనగర్ ప్రజలు తనకు అండగా ఉన్నారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజూరాబాద్ గడ్డలోని ప్రతి గ్రామంలోని వార్డు సభ్యులను గెలిపించుకుంటానని ఆయన ధీమాగా అన్నారు. హుజూరాబాద్ రాజకీయ చైతన్యానికి మారుపేరని, తాను కేడర్‌కు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన పేర్కొన్నారు. రాజకీయాల్లో అవమానాలు, అవహేళనలు ఉంటాయని, వాటిని తట్టుకుని నిలబడ్డానని, పైకి ఒక మాట, లోపల మరో మాట మాట్లాడే తత్వం తనది కాదని ఆయన అన్నారు. గతంలో కేసీఆర్, ప్రస్తుతం రేవంత్‌రెడ్డి కుట్రలు చేస్తున్నారని అన్నారు. తాను నిజాయితీగా పార్టీ కోసం కష్టపడటం తప్ప మరొకటి తనకు తెలియదని చెప్పారు, గత 20 ఏళ్లుగా హుజూరాబాద్ కార్యకర్తలు తన వెంటే ఉన్నారని, వారి సహకారం మరవలేనిదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. తాను ఎప్పుడూ పదవుల కోసం పార్టీలు మారలేదని పునరుద్ఘాటించారు. పార్టీ వీడిన తర్వాత కూడా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ తనకు నరకం అంటే ఏమిటో చూపించారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## పునరుద్ధరణ చర్యలు

>> వాటర్ అండ్ ల్యాండ్ మేనేజ్మెంట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ తో పాటు ఇంజినీరింగ్ రీసెర్చ్ లాబొరేటరీ వంటి సంస్థలకు చెందిన భూముల ఆక్రమణకు గురయ్యాయని అటువంటి ఆక్రమణలను తక్షణమే తొలగించాలని ఆయన ఆదేశించారు.ప్రత్యేక డ్రైవ్ తో నీటిపారుదల శాఖా భూములన్నింటిని తిరిగి స్వాధీనం చేసుకోవాలన్నారు.ఏక్కడికక్కడ పురపాలక సంఘం,పోలీస్ అధికారులను ఈ డ్రైవ్ లో వినియోగించుకుని నీటిపారుదల శాఖా భూములను స్వాధీనం చేసుకోవాలన్నారు.శాఖాపరమైన అంశాన్ని ప్రస్తావిస్తూ పెండింగ్ లో ఉన్న డి.యి ల నుండి ఇ.ఎన్.సి ల వరకు వచ్చే రెండు నెలల్లో ఫించన్ల ప్రక్రియను పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.వానకాలం పంటలకు సమృద్ధిగా నీరు అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మీదట అటు వానాకాలం ఇటు యాసంగి పంటలకు ప్రణాళికా బద్దంగా నీటిని అందించినందుకు అద్భుతమైన ఫలితాలు సాదించామన్నారు. వ్యవసాయశాఖాధికారులతో నీటిపారుదల శాఖాధికారులు సమన్వయం చేసికున్నందునే తెలంగాణా రాష్ట్రం 281 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధించి యావత్ భారత దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. వానాకాలం పంటలకు నీటి విడుదలపై రూట్ మ్యాప్ రూపొందించుకుని తక్షణమే అమలులో పెట్టాలన్నారుసాగునీటి అంశంలో ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. నీటి విడుదల విషయమై నీటిపారుదల శాఖా మొత్తం దృష్టి కేంద్రీకరించి చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా చూడాలన్నారు.

ఈ వర్షాకాలంలో భారీ నుండి అతి భారీ వర్షాలు సంభవిస్తే ఎదురయ్యే పరిణామాల పట్ల ముందస్తు బందోబస్తు చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. వర్షా కాలంలో సంభవించే అతి భారీ వర్షాలకు గండ్లు పడకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలన్నారు.విపత్తులు సంభవిస్తే తక్షణమే నష్టానివారణ చర్యలకు అధికారులు అప్రమత్తంగా ఉండి పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టాలన్నారు.అటువంటి విపత్తులు సంభవించిన పక్షంలో మిగిలిన శాఖాలతో ఎప్పటికప్పుడు సమీక్షి ంచుకుంటూ తక్షణమే స్పందిస్తూ నష్టనివారణ చర్యలు చేపట్టాలన్నారు. మంత్రిసమీక్షా సమావేశంలో నీటిపారుదల శాఖా ప్రధాన కార్యదర్శి రాహుల్ బొజ్జా,ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,నీటిపారుదల శాఖా సలహాదారు అదిత్యా దాస్ నాధ్,నీటిపారుదల శాఖా సహాయ కార్యదర్శి కే.శ్రీనివాస్, ఇ. ఎన్.సి లు అంజద్ హుస్సేన్,శ్రీనివాస్, రమేష్ బాబు తదితరులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నీటిపారుదల సిఇ లు,ఎస్.ఇ లు ఇతర ఉన్నతాధికారులు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.

## రేవంత్ ప్రకటన పార్టీ విధానాలకు విరుద్ధం

**-రాజగోపాల్ రెడ్డి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై19:** గత కొద్ది రోజులుగా కాంగ్రెస్ పెద్దలపై గుర్రుగా ఉన్నారు కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి. మంత్రి పదవి ఇవ్వకపోవడంతో తన అసంతృప్తి వెళ్లగక్కుతున్నారు. ఈ నేపథ్యంలోనే సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలని తప్పుపట్టారు. సీఎం వ్యాఖ్యలు కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌లో అధిష్ఠానం ఆదేశాల మేరకు, ప్రజాస్వామ్యబద్ధంగా ముఖ్యమంత్రి ఎన్నిక ఉంటుందని చెప్పుకొచ్చారు. తెలంగాణ కాంగ్రెస్‌ని వ్యక్తిగత సామ్రాజ్యంగా మార్చుకునే ప్రయత్నాలను నిఖార్సైన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సహించరని కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లాలో పర్యటించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో యంగ్ ఇండియా స్కూల్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. మరో పదేళ్ల తానే ముఖ్యమంత్రిగా ఉంటానని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఘాటుగా స్పందించారు. ఎక్స్ వేదికగా రాజగోపాల్ రెడ్డి స్పందిస్తూ... రేవంత్ ప్రకటన పార్టీ విధానాలకు విరుద్ధంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో అధిష్ఠానం ఆదేశాల మేరకు, ప్రజాస్వామ్యబద్ధంగా ముఖ్య మంత్రి ఎన్నిక ఉంటుందని చెప్పారు. తెలంగాణ కాంగ్రెస్‌ను వ్యక్తిగత సామ్రాజ్యంగా మార్చుకునే ప్రయత్నాలను నిఖార్సయిన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు సహించరని అన్నారు. రాజగోపాల్ ట్వీట్ చర్చనీయాంశంగా మారింది. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవిని ఆశించి రాజగోపాల్ రెడ్డి భంగపడ్డారు. ఈ క్రమంలో ఆయన తొలిసారి ధిక్కారస్వరం వినిపించినట్టయింది.

## వారం - వర్జ్యం

20-07-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
దశమి మ.12.12
కృత్తిక రా.10.53
వర్జ్యం : మ.1.43-3.11
దు.సా.4.56-5.48, 2)సా.5.07-6.44
శుభసమయం: ఉ.6.30-7.15, సా.7.00-8.00
రాహుకాలం - సా.4.30-6.00

## వారాఫలం

**మేషం :** వివాహ యత్నాలు అనుకూలిస్తాయి. వీసా, పాస్‌పోర్ట్ వంటి అంశాలు అనుకూలిస్తాయి.

**వృషభం :** సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. జీవిత భాగస్వామి నుండి సహాయ సహకారాలు అందుతాయి.

**మిథునం:** సంతానం నూతన ప్రయత్నాలలో విజయం సాధిస్తారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**కర్కాటకం :** ఉద్యోగాల్లో పదోన్నతులు పొందుతారు. రాజకీయ, కళారంగాల వారికి అనుకూల పరిస్థితులు.

**సింహం:** కోర్టుకేసుల నుండి బయట పడతారు. ఆర్థికపరిస్థితి మెరుగు పడుతుంది.

**కన్య :** ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురై చికాకు పరుస్తాయి. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు.

**తుల :** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైన సన్నిహితుల సాయంతో పూర్తిచేస్తారు.

**వృశ్చికం:** దైవకార్యక్రమాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి స్త్రీలతో విభేదాలు రాకుండా జాగ్రత్త వహించండి.

**ధనుస్సు:** ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. నూతన మిత్రులు పరిచయమై కొత్త కారక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మకరం:** ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు అవకాశాలున్నాయి. నూతన భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**కుంభం:** శ్రమాధికంతో కార్యక్రమాలు పూర్తికాగలవు. భాగస్వామ్య వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**మీనం :** ఆదాయ మార్గాలు పెరుగుతాయి. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న అవకాశాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తెలంగాణ మెగా హెల్త్ చెకప్

>> సమర్పించిన నివేదికలోని అంశాలను, సూచనలను కేబినెట్ లో చర్చించి తదుపరి చర్యలు తీసుకోవాలని సిఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. నిపుణుల కమిటీతో సమావేశంలో సీఎంతో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు సిఎం ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సాంఘీక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఈ.శ్రీధర్, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏ. శరత్ తదితరులు పాల్గొన్నారు. వర్కింగ్ గ్రూప్ ఛైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కంచె అయిలయ్య, సభ్యులు ప్రొఫెసర్ శాంతా సిన్హా, ప్రొఫెసర్ హిమాన్షు, డా. సుఖదేవ్ తొరాట్, నిఖిల్ డే, ప్రొఫెసర్ భాంగ్య భూక్య, ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి, ప్రొఫెసర్ జీన్ డ్రెజ్, ప్రొఫెసర్ థామస్ పికెట్టి, ప్రవీణ్ చక్రవర్తి, సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి ఈ సందర్భంగా తమ నివేదికను అందించారు. ఈ సర్వే సైంటిఫిక్, అథెంటిక్, రిలయబుల్ అని నిపుణుల కమిటీ అభిప్రాయపడింది తెలంగాణ నిర్వహించిన సర్వే చారిత్రాత్మకమని, ఇది దేశానికి రోల్ మోడల్‌గా మారుతుందని నిపుణులకమిటీ అభిప్రాయపడింది. సామాజిక న్యాయం, అన్ని వర్గాల సాధికారత లక్ష్యంగా దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, కుల సర్వేను నిర్వహించింది. మొదటి దశలో 2024 నవంబర్ 6వ తేదీ నుంచి డిసెంబర్ 25వ తేదీ వరకు 50 రోజుల పాటు రాష్ట్రమంతటా సర్వే నిర్వహించింది. రాష్ట్రంలో ఉన్న మొత్తం జనాభాకు చెందిన సమాచారం సేకరించేందుకు ప్రతి జిల్లాలో ప్రతి 150 కుటుంబాలను ఒక బ్లాక్‌గా ఎంచుకుంది. ఒక్కో బ్లాక్‌కు ఒక ఎన్యుమరేటర్‌ను, ప్రతి 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్‌వైజర్‌ను నియమించింది. రాష్ట్రవ్యాప్తంగా 1,03,889 మంది ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లతో శాస్త్రీయంగా సర్వే చేయించింది. మొదటి విడతలో రాష్ట్రంలో రాష్ట్రంలో 96.9 శాతం కుటుంబాలను సర్వే చేసి ఆయా కుటుంబాల వివరాలను 36 రోజుల్లో డేటా ఎంట్రీ చేయించింది. మొదటి దశలో హౌస్ లిస్టింగ్ చేసిన కుటుంబాలు కొన్ని వేర్వేరు కారణాలతో సర్వేలో తమ వివరాలు నమోదు చేయకపోవటంతో ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు రెండో విడతలో వివరాల నమోదుకు అవకాశం కల్పించింది. మీ సేవా కేంద్రాలు, జీహెచ్‌ఎంసీ, ఎంపీడీవో ఆఫీసులు, వెబ్సైట్ ద్వారా తమ వివరాలకు నమోదు చేయించింది. ఈ సర్వే ఫలితాల ప్రకారం రాష్ట్రంలో 1,15,71,457 గృహాలు ఉన్నాయి. 1,12,36,849 (97.10 ) కుటుంబాల నుంచి 3,55,50,759 మంది ఈ సర్వేలో తమ వివరాలు నమోదు చేసుకున్నారు.ఈ సమగ్ర కుల గణన సర్వే ఫలితాల ప్రకారం రాష్ట్రంలో ఎస్సీలు 61,91,294 మంది (17.42 ), ఎస్టీలు 37,08,408 మంది (10.43 ), బీసీలు 2,00,37,668 మంది (56.36 ), ఇతర కులాలకు చెందిన వారు 56,13,389 మంది (15.89 ) మంది ఉన్నారు.ఈ సర్వే వివరాల నివేదికను ప్రభుత్వం అసెంబ్లీకి సమర్పించింది. సర్వే ఫలితాలను అధ్యయనం చేసి విధాన నిర్ణయాలను రూపొందించేందుకు వీలుగా సర్వే డేటాను విశ్లేషించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ సుప్రీంకోర్టు జడ్జి సుదర్శన్‌రెడ్డి అధ్వర్యంలో 11 మంది సభ్యులతో స్వతంత్ర్య నిపుణుల వర్కింగ్ గ్రూప్ను ఏర్పాటు చేసింది. సర్వే ఫలితాలను విశ్లేషించి వివరణాత్మక నివేదికను అప్పగించే బాధ్యతను ఈ నిపుణుల కమిటీకి అప్పగించింది. వివిధ దఫాలుగా సమావేశాలు జరిపిన కమిటీ డేటాను సేకరించిన పద్ధతి నిశితంగా ఉందని గుర్తించింది. ప్రభుత్వ విధానాల రూపకల్పనతో పాటు ఇప్పుడు అమల్లో ఉన్న విధానాలను మెరుగుపరిచేందుకు, సామాజిక న్యాయం, సామాజిక సాధికారత వెనుకబడిన బలహీనవర్గాల వర్గాల అభ్యున్నతిని మెరుగుపరిచేందుకు సహాయపడుతుందని సూచించింది.

## 40 రైల్వే స్టేషన్ల అభివృద్ధి

>> వైష్ణవ్ ఈ డిమాండ్‌కు స్పందించారని చెప్పారు. సికింద్రాబాద్ నుంచి జోధ్‌పూర్‌కు రోజువారీ నేరుగా రైలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం మంచి పరిణామం అన్నారు. నేడు స్వయంగా జోధ్‌పూర్ రైలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత తెలంగాణలో రైల్వే మౌలిక వసతుల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇప్పటికే కరీంనగర్, వరంగల్, బేగంపేట స్టేషన్లు అభివృద్ధి చేసి ప్రారంభించామని బేగంపేట రైల్వే స్టేషన్ పూర్తిగా మహిళా సిబ్బందితో నడపడం గర్వించదగిన విషయం అన్నారు. హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరమైన వరంగల్‌లో రైల్వే కోచ్‌లు, రైల్లు, వ్యాగన్ల తయారీకి మాన్యుఫాక్చరింగ్ యూనిట్ నిర్మాణం ప్రారంభమైందన్నారు. ఇది ప్రధాని మోదీ ఆదేశాలతో జరుగుతోందన్నారు. పీవీ నరసింహారావు హయాంలో కూడా కోచ్ ఫ్యాక్టరీ కోసం ఉద్యమాలు జరిగాయన్నారు. అప్పటి పోరాటాలు నేడు ప్రధాని మోదీ నాయకత్వంలో సాకారం అవుతున్నాయి.తెలంగాణలో అన్ని రైల్వే స్టేషన్లలో విద్యుదీకరణ పూర్తయిందన్నారు.

**2047 నాటికి ప్రపంచ రెండవ ఆర్థిక వ్యవస్థగా భారతదేశం రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్**

**సంగారెడ్డి బ్యూరో జూలై 19, ప్రభాతవార్త :** 2047 నాటికి భారతదేశాన్ని మొదటి రెండు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా నడిపించాలని నేటి యువతకు కేంద్ర రైల్వే, కమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ పిలుపునిచ్చారు. శనివారం సంగారెడ్డి సమీపంలోని ఐఐటి హైదరాబాద్ లో జరిగిన, 14వ స్నాతకోత్సవంలో కేంద్ర మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థి జీవితంపై వ్యక్తిగత ఆలోచనలను పంచుకున్నారు నేటి గ్రాడ్యుయేట్లు సాంకేతిక రంగంలో దేశం అభివృద్ధి చెందడానికి గట్టి పునాదికి నాంది పలకాలని అన్నారు. భారతదేశం యొక్క సాంకేతిక పరివర్తన పురోగతిని, ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్ తయారీ మరియు సెమీకండక్టర్ మిషన్‌లో దేశం సాధించిన విజయాలు, అభివృద్ధి గురించి వివరించారు.ఐఐటి హైదరాబాద్ యొక్క సమిష్టి ప్రయత్నాలను ఆయన ప్రశంసించారు మరియు గ్రాడ్యుయేటింగ్ బ్యాచ్ భారతదేశ వృద్ధికి మరియు ప్రపంచ స్థాయికి అర్థవంతంగా దోహదపడుతుందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఐఐటి హైదరాబాదులో విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న 1273 మంది విద్యార్థులకు పట్టాలను అందజేశారు. ఇందులో నలుగురికి బంగారు పథకాలు, 44 మందికి వెండి పథకాలు ఉన్నాయి. కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు, బోర్డ్ ఆఫ్ గవర్నర్ బివి మోహన్ రెడ్డి, ఐఐటి డైరెక్టర్ బి ఎస్ మూర్తి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఎస్పీ పారితోష్ పంకజ్ లు పాల్గొన్నారు.



ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లో భారీ వర్షాల కారణంగా గంగా నదికి భారీ వరదలు పొటెత్తడంతో శనివారం నీట మునిగిన దశాశ్వమేధ ఘాట్

## ఓఆర్ఆర్ వెలుపలకి కాలుష్య పరిశ్రమలు

>> పారదర్శకంగా జరిగేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సబ్ కమిటీ సభ్యులు సూచించారు.సామాన్యులు, మధ్య తరగతి వర్గాలకు ఇల్లు అందుబాటులో ఉండేలా హౌసింగ్ బోర్డు అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. గత నెల రోజుల వ్యవధిలో వివిధ శాఖల ఆదాయాల పెరుగుదలపై ఆయా శాఖలో ఉన్న అధికారులు సమావేశంలో నివేదిక సమర్పించారు. కమర్షియల్ టాక్స్ శాఖలో 1.8 శాతం, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖలో 3.6 శాతం, గనుల శాఖలో 7శాతం ఆదాయం పెరుగుదల ఉన్నట్టు అధికారులు మంత్రులకు నివేదించారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రదీప్ కుమార్ సుల్తానియా, పరిశ్రమల శాఖ స్పెషల్ సిఎస్ సంజయ్ కుమార్, గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, మెట్రోపాలిటన్ ఏరియా నగర అభివృద్ధి శాఖ సెక్రటరీ,ఇలంబర్తి, హెచ్‌ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్, గనుల శాఖ కమిషనర్ శశాంక, కలెక్టర్లు హరిచందన, నారాయణరెడ్డి, టిజిటిడిఎస్ ఎండీ వల్లూరు క్రాంతి, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు నోటీసులు

**హైదరాబాద్, జూలై 19, ప్రభాతవార్త:** రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు లో బిఆర్ఎస్ నేత మాజీ అదనపు డిజి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. అయితే దీనిపై ఆయన ఇంతవరకు స్పందించ లేదు. గతంలో ఆయన గురుకులాల డైరక్టర్‌గా పదవీ విరమణ చేశాక రాజకీయంలో చేరి బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడుగా వున్న సమయంలో నాటి బిఆర్ఎస్ సర్కారు తన ఫోన్‌ను హ్యాక్ చేయడంతో పాటు ట్యాపింగ్ చేస్తోందని ఆరోపించడం తెలిసిందే. ఇదే విషయమై అప్పట్లో ఆర్ఎస్ ప్ర వీణ్ కుమార్ స్వయంగా డిజిపితో పాటు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు కూడా చేశారు. అయితే ఆ తరువాత ఆయన మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో బిఎస్‌పికి రాజీనామా చేసి బిఆర్ఎస్‌లో చేరి నాగర్ కర్నూల్ ఎంపి స్థానం నుంచి పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో ఆయన ఓటమి చెందా రు. అప్పటి నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బిఆర్ఎస్‌లో వున్నారు. అయితే నాటి ఫోన్ ట్యాపింగ్‌పై ఫిర్యాదు చేసిన నేపథ్యంలో తాజాగా వాంగ్మూ లం ఇవ్వాలని సిట్ అధికారులు ఈ నెల 14వ తేదీన ఆయనకు నోటీసులు ఇచ్చారు. రెండు రోజుల్లో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం ఆ రు గంటలలోపు విచారణకు రావాలని అందులో పేర్కొన్నారు. సిట్ అధికారుల నోటీసులకు ఆయన స్పందించలేదు. దీంతో మరోసారి నోటీసులు ఇచ్చేందుకు సిట్ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

## మిథున్ రెడ్డి అరెస్టు

>> లబ్ధిదారునికి ముడుపులు చేర్చడంపై మిథున్ రెడ్డిని ఎక్కువగా ప్రశ్నలు అడిగినట్టు తెలుస్తోంది. మిథున్‌రెడ్డి విచారణ ఈ కేసులో కీలకంగా భావిస్తున్న పోలీసులు.. లిక్కర్ కేసు ప్రాథమిక చార్జ్‌షీట్లను కోర్టుకు తీసుకెళ్తున్నట్లు సమాచారం. ఏపీ మద్యం స్కాం కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి ఏ4 నిందితుడిగా ఉన్నారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం ఏపీ హైకోర్టును ఆశ్రయించాడు. ఆయన ముందస్తు బెయిల్‌ను హైకోర్టు తిరస్కరించింది. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. లిక్కర్ కేసులో తన ప్రమేయం లేకపోయినా రాజకీయ కక్షలో భాగంగా తనను అరెస్ట్ చేయాలని ప్రయత్నిస్తున్నారని సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో మిథున్ రెడ్డి పేర్కొన్నారు.అయితే, ఈ పిటిషన్ పై వాదనలువిన్న సుప్రీంకోర్టు ధర్మాసనం.. ముందస్తు బెయిల్ కోసం మిథున్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. దీంతో శనివారం విజయవాడలోని సిట్ కార్యాలయంలో విచారణకు మిథున్ రెడ్డి హాజరయ్యారు. అంతకుముందు ఢిల్లీ నుంచి గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకున్న మిథున్ రెడ్డికి వైసీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వాగతం పలికారు. అక్కడ నుంచి ఆయన సిట్ కార్యాలయంకు చేరుకున్నారు. గన్నవరం ఎయిర్ పోర్టులో మీడియాతో మాట్లాడిన ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.

**రాజకీయ కక్షతో నా పై తప్పుడు కేసు పెట్టారు**

సిట్ విచారణకు హాజరయ్యే ముందు మిథున్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాజకీయ కక్షతో తప్పుడు కేసులు పెట్టి.. తాత్కాలికంగా రాక్షస ఆనందం పొందుతున్నారని కూటమి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నోటి మాటలతో కేసు పెట్టారు,ఎలాంటి ఆధారాలు లేవు. కేసులను చట్టపరంగా ఎదుర్కొంటామని మిథున్ రెడ్డి చెప్పారు.విచారణ అనంతరం తనను అరెస్ట్ చేస్తారని ఇందు తాను భయపడనన్నారు.అరెస్ట్ చేస్తే చట్టపరంగా పోరాడి బయటకు వస్తాను.న్యాయం స్దానం బెయిల్ ఇస్తుందని నమ్ముతున్నట్లు తెలిపాను. మిథున్ రెడ్డి సిట్ కార్యాలయం వద్దకు చేరుకోవటంతో పెద్ద సంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. సిట్ కార్యాలయం వద్ద బారికేట్లు పెట్టిన పోలీసులు.. ట్రాఫిక్ పక్క రోడ్లకు మళ్లించారు. సిట్ కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## వరద వెల్లువ

>> 23 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉత్తరాఖండ్, ఒడిశా, బెంగాల్, సహా పలు రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో రాబోయే 3 నుంచి 4 రోజుల పాటు భారీ వర్షాలు కురవొచ్చు. జమ్మూకశ్మీరులోని 8 జిల్లాలకు రాబోయే 48 గంటల్లో భారీ వర్ష సూచన ఉంది. అందుకే ఆయా జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్‌ను ప్రకటించారు. ఉత్తరాఖండ్‌లోని పలు ప్రాంతాల్లో జులై 20, 21 తేదీల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీంతో ఆయా ప్రాంతాల్లో రెడ్ అలర్ట్‌ను ప్రకటించారు. దేశంలోని వివిధ రాష్ట్రాలను భారీ వర్షాలు వణికిస్తున్నాయి. గత 24 గంటల్లో మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షాలు కురిశాయి. కొన్ని చోట్ల 21 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. రాజస్థాన్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాల్లో పలుచోట్ల 7 నుంచి 20 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. మిజోరం, అసోం, అరుణాచల్ ప్రదేశ్, గోవా, మహారాష్ట్ర, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో పలుచోట్ల 7 నుంచి 11 సెంటీమీటర్ల వర్షం కురిసింది. భారీ వర్షానికి రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో ఉన్న జవహర్‌లాల్ నెహ్రూ ఆస్పత్రిలోకి వరదనీరు ప్రవేశించింది. వర్షాల కారణంగా బిహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో గంగా, దాని ఉప నదుల నీటిమట్టాలు వేగంగా పెరుగుతున్నాయి. ఉత్తర ప్రదేశ్‌లోని బలియాలో గంగానది నీటిమట్టం ప్రమాదకర స్థాయిని మించిపోయింది. వర్షాల కారణంగా హిమాచల్ ప్రదేశ్‌లోని 250కిపైగా రోడ్లు మూతపడ్డాయి. ఈ నేపథ్యంలో కిన్నౌర్ మీదుగా కైలాసానికి వెళ్తున్న యాత్రికులను శుక్రవారం రోజు తాత్కాలికంగా ఆపేశారు. వర్షాలు తగ్గాక దాదాపు 260 మంది యాత్రికులను కైలాస యాత్ర కోసం అధికారులు అనుమతించనున్నారు. కిన్నౌర్ కైలాశ్ అనే పర్వతంపైకి యాత్రికులు వెళ్తారు. దాన్నే ఆ రాష్ట్రంలో కైలాశ్ యాత్ర అని పిలుస్తారు. బీహార్‌లో ఖగరియా, ముజఫర్‌పూర్, భాగల్‌పూర్‌లలోని కోసి, బాగ్మతి, కున్ కున్, బుర్హి గండక్ నదుల నీటిమట్టాలు బాగా పెరిగాయి. దీంతో వాటి పరిసర ప్రాంతాలకు వరద ముప్పు పొంచి ఉంది. బిహార్‌లో గత 48 గంటల్లో పిడుగుపాటు బారినపడి 34 మంది ప్రాణాలు కోల్పోయారు. నలంద, వైశాలి జిల్లాల్లో ఆరుగురు చొప్పున, షేక్ పురాలో ఐదుగురు, పాట్నా, ఔరంగాబాద్‌లలో ముగ్గురు చొప్పున, నవాదా, మాకా ప్రాంతాల్లో ఇద్దరు చొప్పున చనిపోయారు. ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు బిహార్‌లో వేర్వేరు పిడుగుపాటు ఘటనల్లో 90 మందికిపైగా చనిపోయారు.

## రెండేళ్లలో ప్రపంచంలోనే మూడో ఆర్థికవ్యవస్థగా భారత్: కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**రుద్రపూర్(ఉత్తరాఖండ్), జూలై 19:** ఎన్డీయేపాలనలో భారత్‌ప్రపంచంలోని అభివృద్ధిచెందిన దేశాలతోపోటీపడుతూ వేగంగా ముందుకువెళుతోందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. 2027 నాటికి దేశం ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందన్న విశ్వాసం వ్యక్తంచేసారు. ఉత్తరాఖండ్‌లోని రుద్రపూర్‌లోనిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొన్న అమిత్‌షా 2014లో బిజెపి ప్రభుత్వం ఏర్పడినప్పటినుంచి దేశంలో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. పదేళ్లలో దేశాభివృద్ధిలో 60శాతం పెరుగుదలచోటు చేసుకుందన్నారు. దేశవ్యాప్తంగా 45వేల కిలోమీటర్ల రైల్వేలైన్లు, రోడ్లునిర్మించామని అమిత్‌షా అన్నారు. ప్రధానిగా ఉన్న సమయంలో అటల్‌బిహారీ వాజ్‌పేయి దేశాన్ని 11వ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మార్చితే మోడీ భారత్‌ను నాలుగోస్థానానికి తీసుకువచ్చారన్నారు. భారత్‌ను ప్రపంచంలోనే మూడో ఆర్థికశక్తిగా మార్చేందుకు తమ ప్రభుత్వం విశేష కృషిచేస్తోందన్నారు. 2047నాటికి దేశంఅభివృద్ధిచెందిన దేశాలతో నిలబెడతామని ప్రధానిమోడీ ప్రతిజ్ఞచేసారని,అందుకోసం తామంతా పనిచేస్తుననట్లు తెలిపారు. దేవభూమిగా పేరుగాంచిన ఉత్తరాఖండ్‌కు రానున్న రోజుల్లో ప్రపంచం నలుమూలలనుంచి అనేక మంది పర్యాటకులు వచేనచలా పర్యాటకరంగం అభివృద్ధిచేస్తామని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. దేశ ఆర్థికవృద్ధిని తెలియజేసేఐఎంఎఫ్ అంచనాలను ఉటంకిస్తూ అమెరికా,చైనా జర్మనీ మాత్రమే ప్రపంచ ఆర్థిక ర్యాంకింగ్స్‌లో మనకంటే ముందున్నాయని అమిత్‌షా అన్నారు. ఇదేవిధంగా మనం ముందుకు సాగితే మరో మూడేళ్లలోజర్మనీని దాటుకుని మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మారుతుందన్నారు. ఇందుకోసంమూలధన వ్యయాల పెంపు సులభతర వ్యాపార నిర్వహణ, దేశంలో పెట్టుబడులు పెట్టడానికి ప్రపంచంలోని వివిధ కంపెనీలను ఆహ్వానించడం వంటిచర్యలు ఇప్పటికే చేపట్టామని కేంద్రమంత్రి తెలిపారు.

# అంగన్‌వాడీల్లో పోషణ్ వాటిక

## కూరగాయలు, పండ్లతో కూడిన కిట్లు

## పట్టణ ప్రాంతాల్లో మొబైల్ కేంద్రాలు

**హైదరాబాద్, జూలై 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలు త్వరలోనే చిన్న తరహా పోషకాహార కేంద్రాలుగా మారనున్నాయి. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పోషణ్ వాటిక కార్యక్రమంలో భాగంగా ఈ కేంద్రాలకు కూరగాయలు, పండ్ల విత్తనాలతో కూడిన కిట్లు అందించనున్నారు. ఈ విత్తన కిట్‌లలో పాలకూర, తోటకూర, టొమాటో, వంకాయ, బెండకాయ, మెంతికూర వంటి పౌష్టిక కూరగాయలు ఉంటాయి.
నిర్వహకులు కేంద్రం అందించే ఈ విత్తనాలను అంగన్‌వాడీ కేంద్రాల్లోనే పంట పండించి. వాటి నుంచి వచ్చిన కూరగాయలతోనే చిన్నారు, గర్భిణీలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించనున్నారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల్లోనే పండిన తాజా, ఆరోగ్యకరమైన ఆహారం అందించడమే లక్ష్యంగా కేంద్రం ఈ తోటల పద్ధతిని అమలు చేస్తోంది.
ఇది జాతీయ పోషణ మిషన్‌కు అనుబంధంగా తీసుకున్న కీలక ముందడుగు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 4,500 అంగన్ వాడీలకు ఈ వి త్తన కిట్‌లు అం దనున్నాయి.
రా ష్ట్రంలో 35 వేల కుపైగా అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా, ఇవి ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్ మెంట్ స్కీమ్ కింద పిల్లలు, మహిళలకు పోషణ సేవలు అందిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలు తరచూ పోషకాహార లోపంతో బాధపడుతున్న నేపథ్యంలో, ఈ చర్యలు వారికి నేరుగా మేలు చేస్తాయి.
ఇక, పంటల తోటకు స్థలం లేని పట్టణ ప్రాంతాల్లో మొబైల్ అంగన్‌వాడీలు ప్రారంభించనున్నారు. ఇవి వారానికి రెండు సార్లు పోషకాహారాన్ని పిల్లలకు అందిస్తాయి. ఇంతకుముందు తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ న్యూట్రిషన్ ప్లాన్స్‌ను ప్రారంభించింది. దాని కింద ప్రతిరోజు 200 మిల్లీలీటర్ల పాలు, పల్లీలు, మిల్లెట్ బార్లు, వారానికి రెండుసార్లు ఎగ్ బిర్యానీ అందిస్తోంది.
ప్రభుత్వం ఇప్పటికే గ్రామీణ ప్రాంత ప్రజల్లో పోషకాహారంపై అవగాహన పెంచేందుకు స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని తీసుకుంటోంది. ఈ సరికొత్త చర్యలు రాష్ట్రంలోని పోషకాహార లోపాన్ని తగ్గించి, ఆరోగ్యవంతమైన తరం తయారవ్వడాన్ని లక్ష్యంగా చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.

# భారీ స్థాయిలో పెరిగిన గుర్తింపులేని రాజకీయ పార్టీల ఆదాయాలు!

**న్యూఢిల్లీ, జూలై 18:** రిజిస్ట్రేషన్ అయినప్పటికీ గుర్తింపు లేని రాజకీయ పార్టీల ఆదాయాలు 2022-23 ఆర్థిక సంవత్సరంలో అమాంతంగా 223 శాతం పెరిగిపోయాయి. వీటిలో 73 శాతం పార్టీలు తమ ఆర్థిక వివరాలను బహిర్గతం చేయడంలో విఫలమైనట్లు ఎన్‌జీఓ అసోసియేషన్ ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక(ఏడీఆర్) వెల్లడించింది. అత్యధిక ఆదాయం సమకూర్చుకున్న గుర్తింపులేని రాజకీయ పార్టీలలో గుజరాత్‌కే ప్రథమ స్థానం దక్కింది. మొత్తం టాప్ 10 పార్టీలలో గుజరాత్ పార్టీలదే అత్యధికంగా రూ.1158 కోట్లు (70 శాతానికి పైగా) ఉంది. వీటిలో గుజరాత్‌కు చెందిన భారతీయ నేషనల్ జనతాదళ్ 2022-23లో తన ఆదాయాన్ని రూ.576.58 కోట్లుగా చూపించింది. తర్వాతి స్థానంలో న్యూ ఇండియా యునైటెడ్ పార్టీ(రూ. 407.45 కోట్లు) ఉంది. అత్యధిక ఆదాయం ఉన్న పార్టీలలో చాలా పార్టీలు 2015 తర్వాతే ఏర్పడ్డాయి. 2019-20 నుంచి 2023-24 మధ్య తమ మొత్తం ఆదాయం రూ. 957 కోట్లు ఉన్నట్లు భారతీయ నేషనల్ జనతా దళ్ ప్రకటించి గుర్తింపు లేని పార్టీలలో అత్యంత సంపన్న పార్టీగా నిలిచింది. టాప్ 10 పార్టీలు ప్రకటించిన మొత్తం ఆదాయం రూ. 1581 కోట్లు కాగా ఇందులో గుజరాత్‌కు చెందిన పార్టీల వాటా రూ. 1158 కోట్లు(73.22 శాతం) ఉన్నట్లు ఏడీఆర్ వెల్లడించింది.

# ట్రాఫిక్ చలాన్ల పేరిట నకిలీయాప్‌పై టిజిసిఎస్‌బి హెచ్చరిక

**హైదరాబాద్, జూలై 19, ప్రభాతవార్త:** పెండింగ్ ట్రాఫిక్ చలాన్ల పేరిట సైబర్ నేరగాళ్లు వాహనదారులను మోసం చేస్తుండడంపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టిజి సిఎస్‌బి) తీవ్రంగా పరిగణించింది. ఈ తరహా నేరాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామని టిజిసిఎస్‌బి డైరక్టర్ శిఖా గోయల్ శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇదే సమయంలో ప్రజలు ముఖ్యంగా వాహనదారులు పెండింగ్ చలాన్ల పేరిట ఎపికె ఫైల్ పేరిట వచ్చే యాప్ విషయంలో అప్రమత్తంగా వుండాలని ఆమె కోరారు. సైబర్ నేరగాళ్లు అసలైన ట్రాఫిక్ చలాన్ల మాదిరిగానే చలాన్లు పంపుతూ వాహ న దారులను బోల్తా కొట్టిస్తున్నారని, ఈ యాప్‌ను క్లిక్ చేయగానే బ్యాంకు ఖాతాలను ఖాళీ చేస్తున్నారని ఆమె తెలిపారు. ఈ తరహా యాప్‌లను ఎవరూ క్లిక్ చేయవద్దని, పెండింగ్ ట్రాఫిక్ చలాన్లపై పోలీసుల నుంచి సమాచారం అందితే దీనిపై ట్రాఫిక్ పోలీసుల వెబ్ సైట్‌లో పరిశీలన చేసుకొని, ఇది నిజమని నిర్ధారణ అయ్యాక అధికారిక ఖాతాలకు చెల్లింపులు జరపాలని కోరారు. దేనిని పడితే దానిని గుడ్డిగా నమ్మరాదని ఆమె కోరారు.

# పని ఒత్తిడి తాళలేక బ్యాంకు మేనేజర్ ఆత్మహత్య!

**పుణె, జూలై 19:** విధినిర్వహణలో పని ఒత్తిడిని అధిగమించలేకపోవడంతో తీవ్ర మానసిక ఒత్తిడికి లోనయిన బ్యాంకు మేనేజర్ ఆత్మహత్య చేసుకున్నాడు.



పూణె జిల్లాలోని బారామతి బ్రాంచ్ బ్యాంక్ ఆఫ్ బరోడాలో 52 యేళ్ల శివశంకర్ మిత్రా పనిచేస్తున్నాడు. నెలరోజులక్రితమే రాజీనామా చేసిన మిత్రా ఇపుడు నోటీస్ కాలంలో ఉన్నాడు. 90 రోజులముందే ఆతడు బ్యాంకు ఉన్నతాధికారులకు నోటీసు పంపించాడు. ఆమోదం పొందేంతవరకూ విధులకు హాజరవుతున్నట్లు తెలింది. ఈనెల 17వ తేదీ రాత్రి మేనేజర్‌మిత్రా ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు అనుమా నిస్తున్నారు. కేవలం పనిఒత్తిడివల్లనే ఆత్మహత్యచేసుకున్నట్లు భావిస్తున్నారు. అంతేకాకుండా ఆతడి వద్దనుంచి ఒక స్యూసైడ్‌నోట్ కూడా స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు గంటలుముగిసాక అందరినీ వెళ్లిపోవాలని మిత్రా ఆదేశించి ఆ తర్వాత బ్రాంచ్‌ను మూసివేయించాడు. సెక్యూరిటీ గార్డుకూడా రాత్రి 9.30గంటలప్రాంతంలో వెళ్లిపోయాడు. అంతకుముందే మిత్రా తన సహోద్యోగి ఒకరిని తాడు తీసుకురావాలని కోరాడని, ఆ తాడుసాయంతోనే ఆతడు ఉరివేసుకున్నట్లు భావిస్తున్నారు. బ్యాంకుశాఖ సీలింగ్‌కు రాత్రి పదిగంటలసమయంలో ఉరివేసుకుని ఉన్నట్లు తేలింది. బ్యాంకు సిసిటివి ఫుటేజీలో స్పష్టంగా కనిపించింది. ఎన్నిసార్లు ఫోన్లుచేసినా స్పందన లేకపోవడంతో భార్య పోలీసులకు ఫిర్యాదుచేసింది. అంతేకాకుండా ఆమె స్వయంగా బ్యాంకు నరబాంచ్‌వద్దకువెళ్లింది. లైట్లు ఇంకా వెలుగుతూనే ఉండటం, లోపలినుంచి ఎలాంటిస ్పందన లేకపోవడంతో ఇతర సిబ్బందిని అప్రమత్తంచేసారు. తలుపులు తెరిచిన తర్వాత తన భర్త మిత్రా జీవచ్ఛవంగా వేలాడుతున్న స్థితిని గమనించి ఆమె ఒక్కసారిగా రోదిస్తూ కూలబడి పోయింది. బారామతి సిటీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ విలాస్ నాలే మాట్లాడుతూ ఆయన రాజీనామా లేఖ, ఆత్మహత్య లేఖలను స్వాధీనంచేసుకున్నామని, ఇందులో ఎలాంటి నాటకం లేదని అనుకోని, అనుచిత ఒత్తిడి ఏదైనా ఉందే మోనన్న కోణంలోను, నోటీస్‌పీరియడ్‌లో వచ్చిన వొత్తిడులపైనా విచారణ చేస్తామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు పంపించారు.

# కెటిఆర్ తీరు మార్చుకోకుంటే బుద్ధి చెబుతాం

## పిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్‌గౌడ్ ధ్వజం

**హైదరాబాద్, జూలై 19, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు అవమానకర రీతిలో మాట్లాడటాన్ని సహించబోమని టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. కెటిఆర్ భాష దివాళాకోరుతనంతో ఉన్నదని, భాష మార్చుకోవాలని, లేకుంటే సరైన విధంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. తెలంగాణ ప్రజలకు కెటిఆర్ కుటుంబం లెక్కలేనన్ని వాగ్దానాలు చేసి, ఏ ఒక్కటీ సరిగా నెరవేర్చలేదని బండి దుయ్యబట్టారు. ప్రజా ప్రయోజనాలను పక్కనబెట్టిన కెటిఆర్ కుటుంబం తెలంగాణ వనరులను వ్యక్తిగత ప్రయోజనాలకు ఉపయోగించుకున్నదని, ప్రజలను నిండా ముంచిందని విమర్శించారు. తెలంగాణ అమర వీరుల త్యాగాలకు ద్రోహం చేసిన కెటిఆర్ కుటుంబం తెలంగాణ ప్రజల కలలను, ఆశలను వమ్ము చేసిందని బండి స్పష్టం చేశారు. పదేళ్ళ అధికారాన్ని అనుభవించిన కెటిఆర్ కుటుంబం తెలంగాణ రాష్ట్రానికి చేసిందేమీ లేదని బండి అన్నారు. ప్రజలు పూర్తిగా ఛీత్కరించినా కెటిఆర్ కు బుద్ధి రాలేదని, బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని పగటి కలలు కంటూ, ప్రజలను మభ్య పెడుతున్నారని ఎద్దేవా చేశారు.
బిఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు పోలీసు వ్యవస్థను వాడుకున్న కేటీఆర్, ఇవాళ అదే పోలీసులను బెదిరిస్తున్నాడని విమర్శించారు. కెటిఆర్ బాధ్యతారాహిత్యంగా మాట్లాడటాన్ని ప్రజలంతా గమనిస్తున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఇప్పటికైనా కెటిఆర్ తాను చేసిన తప్పుడు వ్యాఖ్యలను ఉప సంహరించుకొని క్షమాపణలు చెప్పాలని, లేదంటే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని బండి సుధాకర్ గౌడ్ హెచ్చరించారు.

# ఇక మరణశిక్ష కాదు, యావజ్జీవ ఖైదు

## రాజ్యాంగ సవరణలు చేస్తున్న పాకిస్థాన్

**కరాచి, జూలై 19:** పాకిస్థాన్ పార్లమెంటులో క్రిమినల్ లాస్ (అమెండ్‌మెంట్) బిల్లు2025 ఆమోదం పొందింది. ఈ బిల్లు టెర్రరిస్టులకు, హైజాకర్లకు ఆశ్రయం ఇవ్వడం, మహిళలకు బహిరంగంగా బట్టలు ఊడదీయడం వంటి నేరాలకు మరణశిక్షను రద్దు చేసి, బదులుగా జీవిత ఖైదును విధించేలా చేస్తుంది. ఈ బిల్లును పాక్ హోం శాఖ సహాయ మంత్రి తలాల్ చౌదరి చట్టసభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు పాకిస్థాన్ పీనల్ కోడ్‌లోని సెక్షన్ 354 ఎ, 402సి లలో సవరణలు చేస్తున్నది. సెక్షన్ 354ఎ ప్రకారం, ఎవరైనా మహిళపై దాడి చేసి, ఆమె బట్టలు ఊడదీసి, బహిరంగంగా అవమానిస్తే, మరణశిక్ష లేదా జీవిత ఖైదు, జరిమానాతో శిక్షించబడతారు. కానీ, కొత్త బిల్లు ఈ నేరాలకు మరణశిక్షను తొలగించి, జీవిత



ఖైదును తప్పనిసరి శిక్షగా విధిస్తుంది. ఈ బిల్లు యూరోపియన్ యూనియన్ తో జీఎస్‌పీ ప్లస్ వాణిజ్య ఒప్పందంలో భాగంగా అంతర్జాతీయ బాధ్యతలను నెరవేర్చేందుకు తీసుకొచ్చినట్లు అధికారులు తెలిపారు.
కాగా, ఈ సవరణలకు పాకిస్థాన్ తెహ్రీక్‌ఎఇన్సాఫ్ (పీటీఐ) పార్లమెంటరీ నాయకుడు సయ్యద్ అలీ జఫర్, బలూచిస్థాన్ అవామీ పార్టీ సెనెటర్ సమీనా ముంతాజ్ జెహ్రీ తదితరులు వ్యతిరేకత వ్యక్తం చేశారు. మహిళలపై ఇటువంటి దాడులు హత్యకు సమానమైన నేరాలని, వీటికి మరణశిక్షను కొనసా గించాలని వారు వాదించారు. 1982లో జనరల్ జియా ఉల్ హక్ హయాంలో మహిళను బట్టలు ఊడదీయడం వంటి నేరానికి ఏడేళ్ల జైలు శిక్ష నుంచి మరణశిక్షగా మార్చినట్లు సెనెటర్ జఫర్ గుర్తు చేశారు. అయితే, ఈ చట్టాన్ని కొందరు కుటుంబ, ఆస్తి వివాదాల్లో దుర్వినియోగం చేస్తున్నారని, పోలీసులకు లంచాలు ఇచ్చి తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని మంత్రి తలాల్ వెల్లడించారు. మరోవైపు ఈపరిణామాలపై చైనా సానుకూలంగా స్పందించడం గమనార్హం. ఉగ్రవాదం ఏరూపంలో ఉన్నా దాన్ని మేం వ్యతిరేకిస్తామని, ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని చెపుతున్న చైనా ఉగ్రవాదాన్ని నిరోధించేందుకు అమెరికా చర్యలు హార్షణీయమని, ప్రాంతీయ భద్రత, స్థిరత్వంపై దేశాలు పరస్పర సహకారంతో ముందుకువెళ్లాలని చైనా పిలుపునివ్వడం ఆశ్చర్యకరంగా మారింది.

# బిజెపి ఎంపి రఘునందన్‌రావుకు మళ్లీ బెదరింపులు

**హైదరాబాద్, జూలై 19, ప్రభాతవార్త:** రాష్ట్ర బిజెపి ఎంపి రఘునందన్ రావుకు మరోసారి బెదిరింపులు వచ్చాయి. మావోయిస్టుల పేరుతో ఈ బెది రింపుల కాల్ వచ్చింది. 7297965748 నంబర్ నుంచి వచ్చిన కాల్‌లో ఈ రోజే నీ అంతు చూస్తామని బె దిరించినట్లు రఘునందన్ రావు పోలీ సులకు ఫిర్యాదు చేశారు. ఆపరేషన్ కగార్‌ను ఆపండి...లేదంటే నీ ప్రాణాలు తీస్తాం...ఇప్పటికే మా ప్రత్యేక బృందాలు హైదనాబాద్‌లో వున్నాయి.. .దమ్ముంటే నీ ప్రాణాలు కాపాడుకో...అంటు అగంతకులు రఘునందన్ రావును బెదిరించారు. రఘునందన్ రావుకు వచ్చిన ఫోన్ కాల్ మధ్యప్రదేశ్ నుంచి వచ్చిందని తేలింది. ఇంతకు ముందు రెండుసార్లు ఆయనకు బెదిరింపుల కాల్స్ రాగా తాజాగా మూడవసారి వచ్చింది. కాగా ఈ బెదిరింపుల కాల్‌పై పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేబట్టారు. తాజా ఘటన నేపథ్యంలో రఘునందన్ రావుకు భద్రతను పెంచారు. ఆయన ఇంటి వద్ద కార్యాలయం వద్ద రక్షణ వ్యవస్థను కట్టుదిట్టం చేశారు.



# ఐఐటి ఖరగ్‌పూర్ హాస్టల్‌లో బిటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థి ఆత్మహత్య

**కోల్‌కతా, జూలై 19:** ఐఐటీ ఖరగ్‌పూర్‌లో బీటెక్ నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఏడాది జనవరి నుంచి ఆ ఇన్స్‌టిట్యూట్‌లో ఆత్మహత్య ఘటన జరగడం ఇది నాలుగోది. మెకానికల్ ఇంజినీరింగ్ చదువుతున్న రిథమ్ మోండల్ అనే విద్యార్థి తన రూమ్‌లో ఉరి వేసుకున్నాడు. క్యాంపస్‌లోని రాజేంద్ర ప్రసాద్ హాల్ అతను ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆ విద్యార్థి కోల్‌కతాకు చెందినవాడు. గురువారం రాత్రి డిన్నర్ ముగిసిన తర్వాత అతను రూమ్‌కు వెళ్లాడు. అతని ప్రవర్తనలో ఎటువంటి తేడా కనిపించలేదని హాస్టల్‌లోని విద్యార్థులు పేర్కొన్నారు. ఎన్ని సార్లు తలుపు కొట్టినా అతను తీయలేదని ఐఐటీ కేజీపీ అధికారి ఒకరు తెలిపారు. హాస్టల్ సెక్యూర్టీ గార్డులు మధ్యాహ్నాం 12 గంటల సమయంలో డోర్లను పగులగొట్టారు. ఆత్మహత్య చేసుకున్న స్టూడెంట్ పేరెంట్స్ కు సమాచారాన్ని చేరవేసినట్లు చెప్పారు. విద్యార్థి మృతితో క్యాంపస్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. జనవరి 12వ తేదీన ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ చదువుతున్న షాన్ మాలిక్ అనే విద్యార్థి కూడా ఉరివేసుకున్నాడు. ఏప్రిల్ 20వ తేదీన ఓషియన్ ఇంజినీరింగ్ చదువుతున్న అనికేత్ వాకర్ కూడా ఉరి వేసుకున్నాడు. మే 4న బీటెక్ చదువుతున్న మహమ్మద్ ఆసిఫ్ ఖామర్ అనే విద్యార్థి కూడా హాస్టల్ రూమ్‌లో మృతి చెందాడు.

# ఇ-సెట్ ఫైనల్ ఫేజ్‌లో 10,186 సీట్ల కేటాయింపు

## 80.27 శాతం సీట్లు కేటాయింపు

## 22వ తేదీలోగా కాలేజీల్లో చేరాలి

**హైదరాబాద్, జూలై 19, ప్రభాతవార్త:** ఇంజినీరింగ్‌లో నేరుగా 2వ సంవత్సరంలో అడ్మిషన్ల కోసం నిర్వహించిన ఈ సెట్-2025 ఫైనల్ ఫేజ్‌లో 10,186 సీట్లు కేటాయించారు. మరో 3719 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఇంజనీరింగ్‌లో 80.27 శాతం సీట్లను కేటాయించగా.. ఫార్మసీలో 4.42 శాతం సీట్లను కేటాయించినట్టు సాంకేతిక విద్య శాఖ కమిషనర్ శ్రీదేవసేన ప్రకటనలో తెలిపారు. ఈ సెట్-2025లో 17,768 మంది క్వాలిఫై కాగా వారిలో ఫైనల్ ఫేజ్ నాటికి 13,001 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తి చేసుకున్నారు. వారిలో 8909 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. మొత్తం 3,52,593 వెబ్ ఆప్షన్లు వచ్చినట్టు అధికారులు తెలిపారు.
రాష్ట్రంలో ఇంజనీరింగ్ 12,618 సీట్లు అందుబాటులో ఉండగా వాటిలో 10,129 సీట్లను కేటాయించారు. ఇక ఫార్మసీలో 1287 సీట్లు అందుబాటులో ఉంటే వాటిలో కేవలం 57 సీట్లను మాత్రమే కేటాయించారు. ఇంజనీరింగ్‌లో 2489 సీట్లతోపాటు ఫార్మసీలో 1230 సీట్లు ఖాళీగా ఉన్నాయి. సీట్లు పొందిన వారు ఈ నెల 22 లోపుగా కాలేజీల్లో చేరాల్సి ఉంటుందని అధికారులు ప్రకటించారు. ఇంజనీరింగ్‌లో 15 యూనివర్సిటీ కాలేజీల్లో 1607 సీట్లు ఉండగా వాటిలో 1395 సీట్లను(86.80 శాతం) కేటాయించారు. రెండు ప్రైవేటు యూనివర్సిటీల్లో 198 సీట్లు అందుబాటులో ఉంటే వాటిలో 197 సీట్లను (99.49శాతం) కేటాయించారు. 151 ప్రైవేటు కాలేజీల్లో 10,813 సీట్లు అందుబాటులో ఉంటే.. అందులో 8537 సీట్లను(78.95 శాతం) కేటాయించారు. మొత్తం 168 కాలేజీల్లో 12,618 సీట్లకు గానూ 10,129 సీట్లను కేటాయించగా మరో 2489 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఫార్మసీలో 6 యూనివర్సిటీ కాలేజీల్లో 69 సీట్లకు 27 సీట్లను కేటాయించారు ఒక ప్రైవేటు యూనివర్సిటీలో 11 సీట్లు ఉంటే మొత్తం ఖాళీగానే ఉన్నాయి. ఇక 116 ప్రైవేటు కాలేజీల్లో 1207 సీట్లు ఉంటే వాటిలో కేవలం 30 సీట్లు మాత్రమే కేటాయించారు. 1177 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఫార్మసీలో కేవలం 4.42 శాతం సీట్లను మాత్రమే కేటాయించారు.

# బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై గూగుల్, మెటాకు ఇడి నోటీసులు

**హైదరాబాద్, జూలై 19, ప్రభాతవార్త:** బెట్టింగ్ యాప్‌లపై కఠినచర్యలు తీసుకునేందుకు నిర్ణయించిన కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్ట రేట్ (ఈడీ) టెక్ దిగ్గజాలు గూగుల్, మెటాకు నోటీసులు జారీ చేసింది. ఈ నెల 21వ తేదీన విచారణకు రావాలని అందులో కోరింది. మనీ లాండరింగ్, హవాలా వంటి తీవ్రమైన ఆర్థిక నేరాలపై ఓవైపు విచారణ చేస్తున్న ఈడీ బెట్టింగ్ యాప్‌లపై కొరడా ఝుళిపించడం తెలిసిందే. ఇందులో భాగంగా ఇప్పటికే బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్ సహా పలు భాషలకు చెందిన సినీ ప్రముఖులకు నోటీసులు ఇవ్వడం విదితమే. ఓవైపు బెట్టింగ్ యాప్‌లపై రాష్ట్ర పోలీసు శాఖ ఐజి స్థాయి అధికారి నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేసి విచారణ చేస్తుండ గా ఇదే సమయంలో ఈడీ కూడా వేరుగా దర్యాప్తు మొదలు పెట్టింది. ఈ క్రమంలో మొదట సినీ తారలకు నోటీసులు ఇవ్వగా తాజాగా టెక్ దిగ్గజాలు గూగుల్, మెటాలకు తాఖీదులు ఇచ్చింది. ఈ రెండు సం స్థలు బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్నట్లు ఈడీ ఆరోపించింది. ఈ రెండు కంపెనీలకు చెందిన వెబ్‌సైట్లలో బెట్టింగ్ యాప్‌లకు సంబంధి ంచిన ప్రకటనలు వస్తూనే వున్నాయని, ఇది అక్రమ కార్యకలాపాల విస్తృతికి దోహదం చేస్తోందని ఈడీ పేర్కొంది. పలువురు హై ప్రొఫైల్ సెలబ్రీటీలు కూడా బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహిస్తున్నట్లు ఈడీ వెల్లడించింది. ఇది సరైన విధానం కాదని పేర్కొంది.

# రేవంత్ నాటు కోడి.. కెటిఆర్ బ్రాయిలర్




గాంధీభవన్‌లో శనివారం మీడియాతో మాట్లాడుతున్న పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

## పదేళ్లలో మీరు అమలుచేయని పథకాలు 18 నెలల్లో మేము అమలుచేశాం: జగ్గారెడ్డి

**హైదరాబాద్, జూలై 19, ప్రభాతవార్త:** రేవంత్ నాటు కోడి.. కెటిఆర్ బ్రాయిలర్ కోడి నాజూకు నాయకుడివి నువ్వు అంటూ సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో శనివారం జగ్గారెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ రేవంత్‌ను తట్టుకునే గట్స్ కెటిఆర్‌కు ఉన్నాయా అని అనుమానం వ్యక్తం చేశారు. మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడే పోలీసులను అదరగొట్టినం అని తెలిపారు. రేవంత్ నువ్వు మొగోడివా అనేంత సీన్ కెటిఆర్‌కు లేదనిఅనవసరంగా ముఖ్యమంత్రిని రెచ్చగొట్టకు అని సలహా ఇచ్చారు. రేవంత్ సడన్ గా వస్తే నీకు హార్డ్ ఎటాక్ వస్తుందేమో చూసుకో మల్లా అని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి బెడ్ రూమ్ లోకి పోలీసులను పంపించింది నువ్వు కానీ ఇప్పుడు రేవంత్ మీ ఇంటికి పోలీసులను పంపడం లేదు అదీ మీకు మాకు ఉన్న తేడా అని పోల్చిచెప్పారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్, మంత్రులు ప్రజా పథకాలు బ్రహ్మాండంగా అమలు చేస్తూ, పదేళ్లలో మీరు అమలు చేయని పథకాలు18 నెలల్లో మేము అమలు చేశాం అనిచెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పొన్నం ప్రభాకర్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించారు. రేషన్ కార్డులు.. సన్నబియ్యం.. సన్న వడ్లకు బోనస్ పై ఉత్తమ్ ఇస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లను పొంగులేటి అందిస్తున్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పై డిప్యూటీ సీఎం భట్టి ఇస్తున్నారు. ఈ పథకాలు అమలుపై సిద్దిపేట..సిరిసిల్ల..గజ్వేల్ లో చర్చకు సిద్ధం..మీరు సిద్ధమా.. అని ఆయన ప్రశ్నించారు. పదేళ్ళు మీరు పడ్డ కథలకు ఎన్ని తిట్లు తిట్టినా, తప్పులేదు అని అన్నారు. కెసిఆర్ ఆయన కుటుంబం మల్లన్న సాగర్ రైతులకు పెట్టిన హింసకు వాళ్ళను తిట్టుడు కాదు తలకాయ నేలమీద కనపడేలా మీ బాడీ లు భూమిలో పాతి పాములను వదిలేసి ఆ నరకం చూపించాలని ఆవేశంగా అన్నారు. కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లా డుతూ కెటిఆర్ భాష అసహ్యంగా ఉంది అని ఆవేదన చెందారు.. అమెరికా లో చదివిన నువ్వు నేర్చుకున్న సంస్కారం ఇదేనా..?అనిప్రశ్నించారు. కెటిఆర్ ప్రస్టేషన్ లో ఉన్నాడు ఆయనకు పోటీగా చెల్లె వచ్చింది అని బాధ ఎక్కువైందని అన్నారు. అయ్యను అడ్డుపెట్టుకుని రాజకీయం చేస్తుంది నువ్వు విచ్చల విడిగా దోచుకున్నది నువ్వు, బిడ్డా జాగర్తగా మాట్లాడు తొక్కి నారా తీస్తాం, తోలు వలుస్తాంపాస్ పోర్టు బ్రోకర్ చరిత్ర మీ కుటుంబంది డ్రగ్ ఎడిక్ట్ చరిత్ర నీది అని పటేల్ రమేశ్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు.

# ఐఐటిల్లో చేరుతున్న ఎప్‌సెట్ టాపర్లు

## టాప్-100 ర్యాంకర్లలో రాష్ట్రంలో చేరింది ముగ్గురే!

## 1,000లోపు చేరినవారు 187 మంది

## 5వేలలోపు ర్యాంకుల్లో 2,710 మంది చేరారు

**హైదరాబాద్, జూలై 19, ప్రభాతవార్త:** ప్రభుత్వ, ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో బిటెక్ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన ఎప్ సెట్-2025లో టాప్ ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులు రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కాలేజీల్లో చేరకుండా ఐఐటీల్లో చేరడానికి ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తున్నారు. ఎప్ సెట్‌లో టాప్-100 ర్యాంకుల సాధించిన వారిలో కేవలం ముగ్గురే రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కాలేజీల్లో చేరారు. మిగిలిన వారు దేశంలోని ఐఐటీల్లో చేరినట్టు తెలుస్తోంది. టాప్-1000లోపు ర్యాంకులు సాధించిన వారిలో 187 మంది రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కాలేజీల్లో చేరారు. ఇక 5వేల లోపు ర్యాంకర్లలో 2710 మంది మాత్రమే రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో చేరారు. ఎప్ సెట్-2025 కౌన్సెలింగ్‌లో భాగంగా ఈ నెల 18న మొదటి విడత సీట్ల కేటాయింపు చేసిన విషయం తెలిసిందే. అందులో భాగంగా టాప్ ర్యాంకర్లు ఎక్కడ సీటు అలాట్ అయిందనే విషయాలను ప్రకటించారు. మొదటి విడతలో 77,561 మందికి సీట్ల కేటాయింపు చేశారు. వారిలో 41,924 మంది బాలురు ఉండగా, 35,637 మంది బాలికలు ఉన్నారు. వారిలో ఓసి విద్యార్థులు 15,470 మంది ఉండగా వారిలో 51.8 శాతం మంది బాలురు, 48.2 శాతం మంది బాలికలున్నారు. ఇక బిసిల్లో 41,087 మందికి సీట్లను కేటాయించగా వారిలో 54.6 శాతం బాలురు కాగా, 45.4 శాతం బాలికలున్నారు. ఎస్సీల్లో 13,083 మందికి సీట్లను కేటాయిస్తే వారిలో 51.7 శాతం బాలురు, 48.3 శాతం బాలికలున్నారు. ఎస్టీల్లో 7921 మందికి సీట్లను కేటాయించగా వారిలో 59.3 శాతం బాలురు, 40.7శాతం బాలికలున్నట్టు అధికారులు వెల్లడించారు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL -II
1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT: HYDERABAD
O.A. No. 355 OF 2025
ICICI BANK LIMITED ...Applicant
AND
BOMMENA NARSIMLU ...Defendant(s)
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1. Bommena Narsimlu, S/o. Bommena Yellaoah Aged about : 40, Occ: Pvt Employee R/o: Flat No. 302, Sreyas Classic Apartments, Plot No. 551 & 552,6th Phase, Near Forum Mall, KPHB Colony, Kukatpally, Hyderabad- 500072
Also at:-
Bommena Narsimlu, S/o. Bommena Yellaoah Aged about : 40, Occ: Pvt Employee R/o: Nagarro Enterprises Services Pvt. Ltd, 12th Floor Western Aqua, Near Shilpaeamam, Madhapur, Hyderabad-500081 ...Defendants
Please take the summons in the above O.A. No. 355 OF 2025 filed by the Applicant for Recovery of money Rs. 35,54,176.52/- against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VARTHA" a Telugu Daily newspaper, and posted the matter on 14.08.2025
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants, are directed as under;
I)To show cause within thirty days of the service of summons as to why the relief prayed for should not be granted;.
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary cotirse of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v)You shall be liable to account for the sale proceeds realized by the sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 14.08.2025 at 10.30 am at Debts Recovery Tribunal-II, 1st floor, Triveni Complex, Abids, Hyderabad-500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default, the Application will be heard and determined in your absence 14th Day of July,2025.
(By order of the Court)
Registrar
Debts Recovery Tribunal- II
Hyderabad.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II
1st FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT : HYDERABAD
O.A. No. 354 OF 2025
ICICI Bank Limited ...Applicant
And
Smart Agro Feeds Pvt. Ltd. & Another ...Defendant(s)
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1. Smart Agro Feeds Pvt. Ltd, Rep. by it's Proprietor R/o. Flat No. 501 E-2 & E-3, Annapurna Arcade, Green Hills Colony, Alkapuri, Hyderabad-500035
Also at :-
2. Dyapa Vinay Chander Reddy, S/o. Thirupathi Reddy Dyapa Aged about : 31, Occ : Pvt. Employee, R/o. H. No. 4-38,Near Petrol Bunk, Sangyapally, Rampur, Mahabubnagar- 509357
Also at :-
3. Sirivooru Vikram S/o. Sirivooru Ram Kumar, Aged about : 44; Occ: Pvt Employee, R/o. Flat No. 603, Kendriya Vihar Phase-3, Near SMP School Road, Hydershakote, Hyderabad- 500091 ...Defendants
Please take the summons in the above O.A. No. 354 of 2025 filed by the Applicant for Recovery of money Rs. 32,75,558.02/- against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VARTHA" a Telugu Daily newspaper, and posted the matter on 13.08.2025.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants, are directed as under:-
i) To show cause within thirty days of the service of summons as to why the relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by the sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 13.08.2025 at 10:30 AM at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad- 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default, the Application will be heard and determined your absence.
Given under my hand and seal of this Tribunal on this 14th day of July, 2025.
(By order of the Court)
Registrar
Debts Recovery Tribunal- II
Hyderabad

# సాగులో వెనుకబడిన సాంకేతికత

**సిహెచ్ వి వి రఘుబాబు**

దేశంలోని వ్యవసాయ రంగంలో అధునిక సాంకేతిక పరిజ్ఞానం అంతంత మాత్రంగానే అమలవుతోంది. అవగాహన లేకపోవడం, ప్రభుత్వాలు విస్తృతంగా రైతులకు తెలియ చేసేలా ప్రచారం చేయకపోవడం వంటి కారణాలతో రైతులు ఇంకా సాంకేతిక వైపు మళ్లడం లేదు. ఇండియాలో ఎక్కువ మంది వ్యవసాయ రంగాన్ని నమ్ముకొని జీవనం సాగిస్తున్నారు. భారత ఆర్థికవ్యవస్థకు వ్యవసాయం కేంద్ర బిందువుగా ఉంది. రైతు సేద్యంచేస్తారు. ప్రభుత్వం అతనికివిద్యుత్, ధరల విషయంలో చట్టపరమైన సహకారం అందిస్తుంది. ప్రైవేటు వ్యాపారులు పంటకు విలువను జోడిస్తారు. దాన్ని వినియోగదారుడి దగ్గరకు చేర్చే పాత్రను మార్కెట్ పోషిస్తుంది. అయితే, ఈ వ్యవస్థలోని కొందరి అసమర్థత కారణంగా దేశంలో అదనపు ఉత్పత్తి ముఖ్యంగా వరి, గోధుమల విషయంలో ఎక్కువగా జరిగింది.1950లో సుమారు 5 కోట్ల టన్నులుగా ఉన్న ఈ అదనపు ఉత్పత్తి, నేడు 50కోట్ల టన్నులకు చేరుకుంది. కానీ, ఇప్పటికీ దేశంలోని పంటల దిగుబడి రేటు మాత్రం తక్కువగానే ఉంది. ప్రపంచ సరాసరి దిగుబడితో పోల్చినప్పుడు ఈ లోపం స్పష్టంగా కనిపిస్తుంది.అమెరికా తర్వాత అత్యధిక శాతం వ్యవసాయ భూమి ఉన్న దేశం భారత్. దిగుబడిలో మాత్రం ఆ దేశం కన్నా నాలుగురెట్లు వెనకబడి ఉంది. భారత్‌తో పోల్చినప్పుడు చైనాలో సేద్యపు భూమి తక్కువ, కానీ దిగుబడి ఎక్కువ. భారతదేశపు సగటు వ్యవసాయ భూకమతం వినియోగం 1.08 హెక్టార్లు కాగా చైనాలో అది 0.67 హెక్టార్లుగా ఉంది. కానీ ఆ దేశ వ్యవసాయోత్పత్తి భారత్ కన్నా మూడింతలు ఎక్కువ. వ్యవసాయంలో వైవిధ్యంతోపాటు పరిశోధన,అభివృద్ధి మీద వారు ఎక్కువ దృష్టిపెడతారు. భారతీయ జనాభాలో ఎక్కువ మందికి వ్యవసాయం అనేది జీవనోపాధికి ప్రధాన వనరు అయినప్పటికీ ఇప్పటికీ సాంకేతిక పరంగా ఇంకా వెనుకబడి ఉంది. మరో పక్క ప్రధాన మంత్రి ధన్‌ధాన్య కృషి యోజన పథకం అందుబాటులోకి తెస్తోంది. వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం, భారతదేశం అంతటా స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించే లక్ష్యంతో దీనిన్ని అమలు చేయాలని కేంద్ర మంత్రివర్గం తీర్మానించింది. ఈ పథకం 11 వేర్వేరుమంత్రిత్వ శాఖల నుండి ఇప్పటికే ఉన్న 36 పథకాలను విలీనం చేస్తుంది. ఇది 2025-26 నుండి ప్రారంభమయ్యే ఆరు సంవత్సరాల పాటు సంవత్సరానికి రూ.24,000 కోట్ల ఆర్థిక వ్యయాన్ని కలిగి ఉంటుంది. దేశవ్యాప్తంగా 1.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూర్చడం దీని లక్ష్యం. 112 వెనుకబడిన జిల్లాలను వ్యవసాయ ఉత్పత్తులను పెంచడం వంటి



వాటిలో అభివృద్ధి చెందేలా చేయనుంది. ఇదే సమయంలో వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఆర్థిక వ్యవస్థకు ప్రాముఖ్యత ఉన్నప్పటికీ ఈ రంగాన్ని పునరుద్ధరించడానికి భారత ప్రభుత్వం చాలా తక్కువ మొత్తంలో నిధులను కేటాయిస్తున్నది. పనిముట్ల నుండి ఫైనాన్సింగ్ వరకు కూడా భారతీయ వ్యవసాయ రంగం అనేక సమస్యలతో బాధపడుతోంది. నాణ్యత, పరిమాణం, పంపిణీ నిల్వకు సంబంధించిన సవాళ్లను పరిష్కరించడం ద్వారా టెక్నాలజీ భారతీయ వ్యవసాయాన్ని మార్చగలదు. వ్యవసాయ ఉత్పత్తుల సమాచారం ఎల్లపుడు రైతులు గత సీజన్ పోకడల ఆధారంగా పంటలను ఎంచుకుంటు ఉంటారు. వాతావరణ పరిస్థితులు, ఎక్కువ డిమాండ్ గల విషయాలు, ధరల యొక్క హెచ్చుతగ్గుల వివరాలను జాగ్రత్తగా విశ్లేషించడానికి ప్రస్తుతం పెరిగిన సాంకేతికత పరిజ్ఞానం వారికి సహాయపడుతుంది. అలాగే ఈ టెక్నాలజీ సరఫరా డిమాండ్ మధ్య మంచి సమతుల్యతను సృష్టిస్తుంది. టెక్నాలజీ ఎనేబుల్డ్ ఫార్మింగ్ టూల్స్ అనేది చిన్న చిన్న పొలాలకు ఒక వరంగా మారింది. అభివృద్ధి చెందిన దేశాలలో ఉపయోగించే పెద్ద యంత్రాలు మన చిన్న పొలాలలో ఉపయోగించడానికి సరిపోవు. చిన్న పొలాలకు అనువైన యాంత్రికరణలను ఉపయోగించడం ముఖ్యమైన భాగం. అలాగే తక్కువ సమయంలో ఎక్కువ పనిని చేయడానికి కూడా ప్రేరిపి స్తాయి. దేశంలో కొత్త టెక్నాలజీలు వ్యవసాయ రంగం అభివృద్ధి చెంద డానికి, మంచి దిగుబడిని సాధిం చడానికి ఆ పంటకు తగ్గ స్థలాన్ని గుర్తించడం చాలా అవసరం. వ్యవసాయ రంగంలో మొబైల్ అప్లికేషన్స్ స్మార్ట్‌ఫోన్‌లు తక్కువ ధరలో దొరు కుతున్న కారణంగా రైతులు డిజిట లైజేషన్ పరంగా అడుగులు వేయాల్సిన అవసరం ఉంది. ఈ కొత్త మొబైల్ అప్లికేషన్స్ సాంకేతికత వ్యవసాయ రంగంలో కూడా ప్రయోజనాల సామర్థ్యాన్ని పెంచే వీలుకలుతుంది. అలాగే వ్యవసాయ ఉత్పత్తుల వస్తువుల కోసం ఎలక్ట్రానిక్ ట్రేడింగ్ పోర్టల్ అయిన ఇనామ్ (నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్)తో వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంపై ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించింది. రైతులకు ప్రయోజనం చేకూర్చే కొన్ని రాష్ట్రాలు వ్యక్తి గత కార్యక్రమాలు చేపట్టాయి. పంజాబ్ ప్రభుత్వం పంజాబ్ రిమోట్ సెన్సింగ్ సెంటర్‌ను ప్రవేశపెట్టింది. వీటితో పాటుగా ఐఖెట్ మెన్, ఇపెహాల్ ఇప్రివెంట్ వంటి మరో అప్లికేషన్లు కూడా ఉన్నాయి. ఇక వ్యవసాయ రంగంలో డ్రోన్స్ పనితీరు విషయానికి వస్తే ఇది పంటల అన్ని రకాల డేటాను సేకరిస్తుంది. ఇవి ఖచ్చితమైన లేదా స్మార్ట్ వ్యవసాయం కోసం అవసరమైన ఖచ్చితమైన సమాచారాన్ని అందిస్తుంది.సరైన సెన్సార్లను ఉపయోగించడం ద్వారా డ్రోన్లు రైతులకు వారు ఎంచుకోవలసిన పంటలు, నేలక్షీణత, పొడి ప్రాంతాలు, ఫంగల్ ఇన్ఫెక్షన్ మొదలైన వాటికి సంబంధించిన నిజమైన సమాచారాన్ని అందించగలవు. అలాగే ఈ డ్రోన్లను ఉపయోగించి పంట పొలాలపై మందులను పిచికారీ చేయడానికి కూడా ఉపయో గిస్తారు. కానీ వీటని రైతాంగానికి అందుబాటులో తేవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగినంత శ్రద్ధ చూపించడం లేదు. కలుపు తీయడం విత్తనాలను నాటడం వంటి వాటికి చిన్నచిన్న పనిముట్ల ను అందుబాటు ధరలో లభిస్తున్నాయి. ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేయడానికి రైతులకు అవగాహన కల్పించడంలో అధికారులు ముందుకు రావడం లేదు. వ్యవసాయంమీద ఆధారపడే పడే రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆఫర్లను అందిస్తున్నా ఆ సమాచారం వారికి చేరడంలేదు. వ్యవసాయ యంత్రాలను కొనుగోలు చేయడానికి లోన్‌లను సబ్సిడీ ధరలకు అందిస్తున్నాయి.కాని బ్యాంకులు రైతులకు రుణాలపై యంత్రాలను అందించేందుకు ముందుకు రావడం లేదు. కొత్తగా రైతులకోసం కేంద్రప్రభుత్వం కిసాన్ క్రెడిట్ కార్డులను కూడా అందించడం మొదలు పెట్టింది. కిసాన్ క్రెడిట్ కార్డ్‌ల ద్వారారైతులు రాయితీ రేటుకురుణాలుతీసుకోవడానికి వీలు కల్పిస్తుంది. మనీలెండర్లు వసూలు చేసే అధికరేట్ల నుండి రైతులను కాపాడడానికి రూపొందించిన ఈ పథకం కింద రైతులు రెండు శాతంకంటే తక్కువ వడ్డీరేటుతో రుణాలను పొందవచ్చు. అంతేకాకుండా లబ్ధిదారులు వారు తీసుకున్న మొత్తాన్ని పంట కోత లేదా మార్కెటింగ్ వ్యవధిపై ఆధారపడి తిరిగి చెల్లించే అవకాశాన్ని కూడా అనుమతిస్తుంది. ఈకార్డుల ద్వారా ప్రతి రైతు సుమారు మూడు లక్షల వరకు రుణమొత్తాన్ని పొందవచ్చు. కానీ ఇక్కడ కూడా రైతులకు బ్యాంకులు అన్యాయమే చేస్తున్నాయి. నిరక్షరాశ్యులైన ఎక్కువ మంది రైతులకు కిసాన్ క్రెకెడిట్ కార్డులు గూర్చి తెలియని పరిస్థితి ఉంది.రుణాల నిమిత్తం సహకార సంఘాలు, బ్యాంకుల్లో రైతులకు ఖాతాల ఉన్నప్పటికీ, వారందరికీ కిసాన్ క్రెడిట్ కార్డులు ఇవ్వడం లేదు.తెలిసిన రైతులు దరఖాస్తు చేసుకున్నా వారికి కార్డులు మంజూరు చేయకుండా బ్యాంకులు మోకాలడ్డుతున్నాయి. వీటన్నింటిని అధిగమించి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయాలంటే అందుకు కేంద్ర, రాష్ట్రాలు గట్టి కృషి చేయడం ద్వారానే లక్ష్యాలను అధిగమించే వీలుంటుంది. ●

ప్రభుత్వ తోడ్పాటు, ప్రజల సహకారంతో ఏ దేశమైన అద్భుతాలు చేయవచ్చని ఇజ్రాయిల్ నిరూపించింది. ఇజ్రాయిల్ దేశ భూభాగంలో సగానికి పైగా ఎడారి వాతావరణం వ్యవసాయానికి అనుకూలంగా ఉండదు. దీనికి తోడు సాగు నీటి కొరత. 20 శాతం భూభాగం మాత్రమే సాగుకు అనుకూలం. కానీ వ్యవసాయంలో సాగు విధానంలో ప్రపంచానికే ఇజ్రాయిల్ దేశం ఆదర్శంగా నిలుస్తుంది. ఇజ్రాయిల్లో ఆధునిక వ్యవసాయం అభివృద్ధి 19వ శతాబ్దం చివరిలోమొదలైంది. 1948లో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి సాగులో ఉన్న మొత్తం విస్తీర్ణం 4.8 లక్షల ఎకరాల నుండి 10.70లక్షల ఎకరాలకుపెరిగి వ్యవసాయ ఉత్పత్తి పదహారు రెట్లుపెరిగింది. వ్యవసాయం ముఖ్యంగా రెండు పద్ధతుల్లో సాగుతుంది. మొదటిది సామూహిక వ్యవసాయ పద్ధతి.ఊరు లేదాప్రాంతం అంతా కలిసి తలా ఒక పనిచేస్తూ సామూహికంగా పంట ఉత్పత్తి చేస్తారు.రెండవది మోస్ పద్ధతి. కుటుంబం తన సొంత భూమిలో పంట సాగు చేయడం. ఇజ్రాయిల్ మొత్తం వ్యవసాయ ఉత్పత్తులు, పండ్లు,కూరగాయలు 50శాతం. 2014లో పండ్లు, కూరగాయలు, ఉత్పత్తులు విలువ 3బిలియన్ డాలర్లు. మొత్తం వ్యవసాయ ఉత్పత్తుల విలువ 8 బిలియన్ డాలర్లు. ఇజ్రాయిల్లో డ్రిప్ మైక్రోఇరిగేషన్ పరిష్కారాలు ప్రపంచ వ్యాప్తంగా వాడుతున్నారు. డ్రిప్ ఇరిగేషన్లో సొంతంగా శుభ్రపరచుకొని ఏకరీతినీటి ప్రవాహం ఉండేటట్లు అభివృద్ధి చేశారు.నీటిని 50 శాతం వరకు తగ్గించడం, జీవ సంబంధమైన తెగులు నియంత్రణకోసం ప్రయోజనకరమైన కీటకాలు, పురుగుల పెంపకం వంటి చర్యలద్వారా ఉత్పత్తి పెరిగింది. డీసాలినేషన్ ప్లాంట్ విస్తృతంగా ఉపయోగించుకుంటోంది. వ్యవసాయం కోసం శుద్ధి చేసిన మురికినీటిని పునర్వినియోగం చేస్తుంది. లీకేజ్లను కనిపెట్టి, నీటి వేస్టేజ్ తగ్గించడానికి ముందస్తుహెచ్చరిక వ్యవస్థలు, కంప్యూటరీకరించిన బిందుసేద్యం, మైక్రో స్పింక్లర్లు మొదలైనవి వాడుతుంది.

# ‘సర్’ కొరడా!

బీహార్

**ఎ.వి.వి ప్రసాద్**

అసలే కోతి.. ఆపై కల్లు తాగింది.. ఇక చెప్పేదేముంది! దాని రచ్చకు హద్దేం ఉంటుంది! బీహార్‌లో ఉన్న పరిస్థితి ఇప్పుడు అదే. అసలే బీహార్, ఆపై ఎన్నికలు అనుకోవలసిందే.ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నుంచి, ఆ సీటులో కూర్చోవాలనుకుంటున్న తేజస్వి యాదవ్, చిరాగ్ పాశ్వాన్ వరకు అంతా ఒక రేంజిలో రెచ్చిపోతున్నట్లే కనిపిస్తుంది. ఒకరిపై ఒకరు ఆరోపణలు దాటి పార్టీ వర్గాలు ఒకరిపై ఒకరు దాడులు జరుపుకోవడం వరకు వెళ్తోంది. కాలు కదపలేక పోయినా మెదడు చురుగ్గానే ఉన్న మాజీ సిఎం, అవినీతి కేసుల ఊబిలో కూరుకుపోయిన లాలూ యాదవ్ కూడా తాను తక్కువ తిన్నదేమీలేదని మరోసారి ప్రతాపం చూపుదామనుకుంటున్నారు. ఎన్నికల పండుగ ఇక మూడు నెలల్లోకి రావడంతో అంతా బాగానే ముస్తాబవుతున్నారు. అయితే అక్కడే ఎన్నికల కమిషన్ కూడా బరిలోకి దిగి తన కొరడా ఝుళిపించడంతో అంతా ఒక్కసారి ఉలిక్కిపడ్డారు. ఇసి చేతిలో ఉన్న ఆ కొరడా ‘సర్’ ( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ). ఇప్పుడు అన్ని పార్టీల నేతలు గగ్గోలు పెడుతూ సర్ చుట్టూ తిరుగుతున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నుంచి ఆర్జేడీ ఛోటా నాయకుడి దాకా అందరూ ‘సర్’ని దుమ్మెత్తి పోస్తుంటే బిజెపి, ఎన్డీయేలోని మిత్ర పక్షాలు మాత్రం ఇసి చర్యకు హారతి పడుతున్నాయి. బీహార్ ఓటర్లలో స్థానికులను డామినేట్ చేస్తూ నేపాలీలు, రోహింగ్యాలు, మయన్మార్, బంగ్లా జాతీయులు ఉన్నారనీ, వారి ఓట్ల కారణంగా ఫలితాలు తారుమారయ్యే ప్రమాదం ఉన్నదనీ కొన్ని పార్టీలు శంక లేవనెత్తడంతో ఇసి రంగంలోకి దిగింది. వెంటనే ‘సర్’ను ప్రకటించి అటువంటి అనర్హఓట్లు రాష్ట్రంలో 35.65లక్షల దాకా ఉన్నట్లుతేల్చింది.రాష్ట్రంలో నమోదైన మొత్తం ఓటర్లు 7.90 కోట్లు ఉండగా, వారిలో 5.76లక్షల మంది పేర్లు పలు చోట్ల ఉన్నాయట. ఓటర్ల జాబితాల్లో ఇది సాధారణంగా కనిపించే అసాధారణ అంశమే అయినా, మరీ అన్ని లక్షల్లో ఉండడం ఆశ్చర్యకరమే.ఇంకా ఓటర్లుగా చెలామణి అవుతున్న‘మృతులు’12.55 లక్షల దాకా ఉన్నారట.ఇది మరింతఆశ్చర్యకరం. అంటే అన్ని ఓట్లను కొన్ని పార్టీలు యథేచ్ఛగా తమ గెలుపు కోసం ఉపయోగించుకొంటున్నాయన్న మాట. జాబితాల్లో ఉన్న చిరునామాలు వేరు, ఆ ఓటర్లు ఉంటున్న ప్రదేశాలు వేరు. అటువంటి వారు కూడా అధికసంఖ్యలోనే ఉన్నారు. జాబితాల్లోనే ఉన్నా,వ్యక్తులు ఎదురుగా కనిపిస్తున్నా వారువారేనని నిరూపించుకోగల‘ఆధార’ పత్రాలు లేని వారు కూడా లక్షల్లోనే ఉన్నారు. పార్టీలు ప్రత్యేకంగా తయారు చేసిన ఓటర్లు మరికొన్ని లక్షలు ఉన్నారు. ఇలా కొన్ని పార్టీల గెలుపునకు సందర్భాను సారంగా ఉపయోగపడే ఓటర్లు దాదాపు 36 లక్షలు ఉండడంతో ఇసి కూడా ఆశ్చర్యపోతోంది. అందుకే ‘సర్’ను రంగంలోకి దింపింది. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి అసలు ఓటర్లు ఎవరో, నకిలీ ఎవరో గత రెండు వారాలుగా నిగ్గుతేల్చడం ఆరంభించారు. ఇసి ఈ సర్ కొరడా ఝుళిపించేసరికి పార్టీల వెన్నులో వణుకు మొదలైంది. దాదాపు 36 లక్షల ఓటర్లను జాబితాల నుంచి తొలగిస్తే దాదాపు నాలుగున్నర శాతం ఓట్లు మాయమైపోతాయి ఒక్క శాతం ఓట్లు తగ్గితేనే దాదాపు 20 సీట్లు పడిపోతాయి. దానితో పార్టీలు, నేతలు డీలా పడిపోతున్నారు. నాలుగున్నర శాతంఓట్లు తొలగిస్తే దాదాపు 100 సీట్లు తారుమారవుతాయి. అంటే ఏదో ఒక రకంగా అధికారంలోకి రావాలనుకొనే నేతల వ్యూహాలు తలకిందులవుతాయి. అందుకే ఈ గగ్గోలు.7.89కోట్ల ఓటర్లలో 6.60 కోట్ల మంది పేర్లు సరైనవని తేలినట్లు ఇసి గత సోమవారం ( 14,జూలై) అధికారికంగా ప్రకటించింది. అంటే 83.66 శాతం మంది ఓటర్లు వివాదరహితంగా ఉన్నారన్నమాట.ఇంకా దాదాపు కోటి మంది పేర్లు ఖరారు కావలసి ఉంది.వాటిలో ఎన్ని మళ్లీవివాదంలో చిక్కుకొంటాయో తెలియదు. ఆ పేర్లన్నీ యధాతథంగా ఉంచాలనీ, కేంద్రం కుట్రవల్లే ఈపరిస్థితి తలెత్తిందనీ విపక్షాలు విమర్శిస్తున్నాయి. కేంద్రంలోని అధికార బిజెపికి ఎన్నికల కమిషన్‌తొత్తుగా మారిందనీ, మోడీ, అమిత్ షా కనుసన్నల్లో ఇసి పనిచేస్తోందనీ రాహుల్,తేజస్వి యాదవ్ ఘాటుగానేలో ఆరోపిస్తున్నారు కానీ ఇసి తనపనితాను చేసుకుపోతోంది. ఓటర్లందరు తమ ధ్రువపత్రాలు సమర్పించవలసిన గడువుముగుస్తుండడంతో పత్రికాప్రకటనల ద్వారా ఇసి వారినిజాగృత పరుస్తోంది. అయినా నిర్లిప్తంగానే ఉన్నవారు ఇంకా 15లక్షలమంది వరకు ఉన్నారట. ఓటరుజాబితాల ‘ప్రత్యేక సమగ్ర సవరణ’ సబబేఅయినా ఎన్నికలు సమీపిస్తున్నవేళ మొదలు పెట్టడమేమి టని కూడా చాలామంది ప్రశ్నిస్తున్నారు. కొన్ని విపక్షాలు, ప్రజాసంఘాలు ఇసిచేపట్టిన ‘సర్’నుసుప్రీం కోర్టులో సవాల్‌చేశాయి కూడా. దానిపై ప్రస్తుతం విచారణ జరుగుతోంది. అటువంటి ప్రక్రియ అవసరమేనని అభిప్రాయపడుతూనే,ఎన్నికలముందు హడావుడిగా చేపట్టడమేమిటని సుప్రీంకోర్టుకూడా ప్రశ్నించింది. ఓటర్ల గుర్తింపు నకు పరిశీలించే పత్రాలలో ఆధార్,రేషన్, ఓటర్ ఐడి కార్డునూ చేర్చాలని ఇసికి సుప్రీంకోర్టు సూచించింది. అయితే ఆధార్‌ను ధ్రువపత్రంగా పరిగణించడానికి ఇసి కొన్నిఅభ్యంతరాలను వ్యక్తంచేస్తోంది. ఆధార్ కార్డుల్లో కూడా నకిలీలు పెరిగిపోవడమేఅందుకు కారణం. ఒకే వ్యక్తికి నాలుగైదు రకాల అడ్రస్‌లతో వేర్వేరు ఆధార్ కార్డులు ఉండడాన్ని కూడా ఇసి కనుగొనడంతో చాలాచోట్ల నిజమైన కార్డులున్నవారు సైతంవేరే ధ్రువపత్రాలు తేలేక ఇబ్బందులు పడుతున్నారు. ఆకారణంగా కూడా చాలా మందిఓటర్లు కాలేకపోతున్నారు ఇవన్నీ కేంద్రం కుట్రలే అంటున్నాయి విపక్షాలు.బీహార్ అయ్యాక అసోం, బెంగాల్, కేరళ, తమిళనాడు ఎన్నికలు రాబోతున్నాయి.ఈ ‘సర్’ కొరడాను ఆ రాష్ట్రాల్లో కూడా ఇసి ప్రయోగిస్తుంది కనుక ఇప్పటి నుంచే గణన మొదలు పెడితే ఎన్నికల ముందు సమస్యలేర్పడకుండా ఉంటాయి. ముందు బీహార్ ఎలా గట్టెక్కుతుందో చూడాలి. ●



ఓటర్లు

# సంక్షోభాలు, సవాళ్లకు ఎదురీత!

జపాన్

**గన్ని మోహన్**

అమెరికాతో ఎదురవుతున్న సుంకాల ఆంక్షలు, దేశంలో పెరుగుతున్న జీవన వ్యయం, ధరల పెరుగుదల, నగదు కొరత వంటి వాటితో ఆసియాలోనే మూడో అతిపెద్ద దేశం అయిన జపాన్ ఇప్పుడు రాజకీయ సంక్షోభం ఎదుర్కొంటోంది. ఇప్పటికే గత ఏడాది అక్టోబరులో దిగువసభకు జరిగిన ఎన్నికల్లో ప్రస్తుత ప్రధాని షిగేరు ఇషిబాకు ఇప్పుడు ఎగువ సభ ఎన్నికలు సవాల్‌గా మారాయి. ఒక్క మాటలో చెప్పాలంటే సంక్షోభాలు, సవాళ్లకు ఇషిబా ఎదురీదుతున్నట్లుగా ఉంది. 248 సీట్లు ఉన్న జపాన్ ఎగువ సభలో ఇషిబా లిబరల్ డెమొక్రటిక్‌పార్టీ పైచేయి సాధించాలంటే తన సుదీర్ఘకాల మిత్రపక్షం కోమీటోతో కలిపి 50 స్థానాలు అదనంగా గెలవాలి. మొత్తం66 స్థానాలు ఇప్పుడు ఎన్నికలకు వచ్చాయి. వీటిలో 50 స్థానాలు విధిగా గెలిస్తేనే ఇషిబాకు అటు ప్రజల్లో విశ్వాసం పెరగడం, ప్రభుత్వంపైనా పాలకపక్షం పైనా పట్టు సాధించుకోగలుగుతారు. నిజానికి గత ఏడాది అక్టోబరులో జరిగిన దిగువ సభ ఎన్నికల్లో ఎల్డీపీతో పాటు సంకీర్ణ పక్షం కోమీటో రెండూ కూడా ఘోరంగా విఫలం అయ్యాయి. జపాన్‌కు అత్యంత శక్తివంతమైన దిగువ సభలో వీరు తమ పట్టును నిరూపించుకోలేకపోయారు. 2009లో అధికారం కోల్పోయిన తర్వాత జరిగిన ఈ ఎన్నికల్లో కూడా షిగేరు పట్టుసాధించడంలో పూర్తిస్థాయి విజయం సాధించలేకపోయారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత సుదీర్ఘ కాలం జపాన్‌లో ఎల్డీపీయే పాలించింది. అలాంటి పార్టీకి ఇప్పుడు గడ్డుకాలం ఎదురయింది. ఇక ఎగువ సభ ఎన్నికల్లో ముఖ్యంగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం కూడా ప్రధాన సమస్య. బియ్యం ధరలు దాదాపుగా రెట్టింపు అయ్యాయి. దిగుబడులు లేకపోవడం, ప్రభుత్వ విధానాలు వంటివి ధరల పెరుగుదలకు కారణం కాగా ప్రజల్లో ఎల్డీపీ పట్ల అసంతృప్తిని పెంచేందుకు దోహదం చేసింది. ఇందుకు ధీటుగా ప్రతిపక్షాలు పన్నుల్లో కోతలు ఉంటాయని, సంక్షేమ పథ కాలు కొనసాగిస్తామని, జపాన్‌ను దీర్ఘకాలంగా పీడిస్తున్న ఆర్థిక ప్రతిష్టంభనకు తెరదించుతామని వాగ్దానాలు చేస్తూ ఎన్నికలకు వస్తున్నాయి. నిజానికి ప్రజలకు దేశంలో కరెన్సీ యెన్ మరింత క్షీణించడంతో జీవన వ్యయం మరింత పెరిగింది. దీనివల్ల విదేశీ టూరిస్టులు ఎక్కువ మంది వస్తున్నారు. స్థానిక సాంప్రదాయాలకు విలువలు పోతున్నాయన్న అసంతృప్తి అసమ్మతి కూడా ప్రజల్లో పెరగడంతో ప్రతిపక్షంలో ఉన్న శాన్‌సీటో ఇదే అస్త్రంగా వాడుతోంది. గడచిన కొవిడ్-19తో ఈపార్టీకి ప్రజల్లో మరింత ఆదరణ పెరుగుతూ వస్తోంది. ఇప్పుడు అమెరికా తరహాలోనే జపనీస్ ఫస్ట్, జపాన్ ఫస్ట్ నినాదంతో ఎన్నికల ప్రచారం ముమ్మరం చేసింది. అలాగే అక్రమ వలసలను సమూలంగా నిర్మూలిస్తామని హామీలు ఇస్తోంది. వలసదారులపై చాపకిందనీరులా దండయాత్ర తప్పదన్న హెచ్చరికలతో ప్రజల్లో చొచ్చుకుపోతున్నది. మొత్తం జనాభాలో 3శాతం వరకూ వలస దారులే ఉన్నందున జపాన్‌కు వస్తున్న అక్రమ వలసదారులను కట్టడిచేస్తే దేశ ఆర్థిక వ్యవస్థతో పాటు దేశంలో జీవన వ్యయం కూడా నియంత్రించుకోగలుగతామని ఈ పార్టీ వాదిస్తోంది. గడచిన మూడు దశాబ్దాల్లో పది లక్షల మంది వలస ఉద్యోగుల వల్ల జపనీయులకు ఉద్యోగ భద్రత కొరవడిందన్న వాదనను తెరపైకి తీసు కురావడంతో అధికారంలో ఉన్న షిగేరుకు కొత్త సమస్యలు ఎదురయినట్లయింది. శాన్‌సీటో వ్యవ స్థాపక అధ్యక్షుడు 47 ఏళ్ల కామియా ఎన్నికల్లో గెలవాలంటే ప్రస్తుత ప్రభుత్వం పెరుగుతున్న వసలకు జవాబు చెప్పాల్సి ఉంటుందని చెప్పారు. గతంలో ఎవ్వరైనా వలసలపై మాట్లాడితే వామపక్షాలు తీవ్రస్థాయిలో దాడికి దిగేవి. ఇపుడు మాకు వలసలపై ప్రజలనుంచి మద్దతు లభిస్తోందని ఎల్డీపీ, కోమీటో ఇపుడు మౌనంగా ఉంటే చాలదని ప్రధాన సమస్య సవాలుగా మారిన వలసలపై జవాబు చెప్పాల్సిందేనని ఆయన పట్టుబడుతున్నారు. అయితే ఎన్నికల్లో శాన్‌సీటో పార్టీ కేవలం పదినుంచి 15కి మించి సీట్లు సాధించలేదన్న సర్వేలున్నా ప్రధాని ఇషిబాకు ఈ స్థానాలు కూడా కొంత విఘాతం కలిగించేవే. ఎల్డీపీ సంకీర్ణంలో సీట్ల సంఖ్య తగ్గితే ఇషిబా తన పట్టునిరూపించుకునేందుకు మరిన్ని అస్త్రాలు ప్రయోగించాల్సి ఉంటుంది. ప్రతిపక్ష పార్టీలతో కొన్ని రాజీసూత్రాలకు దిగాల్సి ఉంటుంది. అలా కాని పక్షంలో ఇషిబా పదవినుంచి దిగిపోయే ముప్పు తప్పదని మేధావులుఅంచనా వేస్తున్నారు. అదే జరిగితే జపాన్‌లో మళ్లీ రాజకీయ సంక్షోభం ఉధృత రూపం దాలుస్తుంది. వీటన్నింటిని పక్కన పెడితే అమెరికా వచ్చే ఆగస్టు ఒకటినుంచి 25 శాతం సుంకాలు వేస్తామని ప్రకటించింది. సుంకాలను అధిగమించేందుకు అత్యవసరంగా అమెరికా, జపాన్ ఆర్థిక మంత్రులు చర్చలకు దిగారు. చర్చల అనంతరం ఒక మంచి డీల్ కుదిరిందని అమెరికా ఆర్థిక మంత్రి బెస్సెంట్ వెల్లడించడంతో అధికార కూటమికి కొంత ఊరట లభించింది. పరస్పరం ప్రయోజనకారి అయిన ఆర్థిక ఒప్పందం జపాన్ అమెరికాల మధ్య సానుకూలం అవుతున్నదని అమెరికా ఆర్థికమంత్రి స్వయంగా ప్రకటించడంతో ఎగువసభ ఎన్నికల పరంగా ప్రధాని షిగేరు ఇషిబాకు కొండంత బలం చేకూరినట్లయింది. ఆసియా ఖండం మొత్తం జిడిపలో 10.89 శాతం వాటాతో ఉన్న జపాన్ జనాభా 12.31 కోట్లమంది మాత్రమే. అయితే కూడా మేధావులకు కొదవలేదు. శాస్త్రసాంకేతిక రంగాల్లో నిపుణులకు కొదవలేదు. ప్రపంచ వ్యాప్తంగా 11వ ప్రభావవంతమైన దేశం అయిన జపాన్‌లో మొత్తం జనాభాలో 93.1శాతం పట్టణ ప్రాంతాల్లోనే జీవిస్తారు. ఆర్థికవృద్ధిలో ఒకప్పుడు చైనాతో పోటీపడిన ఈ దేశం ఇప్పుడు విభిన్న సంక్షోభాలతో సతమతం అవుతోంది. ఈ సవాళ్ల నుంచి ప్రస్తుత ప్రధాని ఇషిబా బయటపడిఆర్థిక వ్యవస్థను ఎలా గాడిన పెడతారన్నదే ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా నిలిచింది. ●



షిగేరు ఇషిబా

# బనకచర్ల ప్రాజెక్టుపై వివాదం ఎందుకు!

**బొల్లిముంత సాంబశివరావు**

తెలుగు రాష్ట్రాల మధ్య పోలవరం బనకచర్ల లింక్ ప్రాజెక్టు వివాదం రెండు రాష్ట్ర ప్రభుత్వాలు సృష్టి. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన ప్రాజెక్టు డిజైన్ దృష్టా అది ఉపయోగం లేనిది. ఉపయోగంలేని ప్రాజెక్టు గురించి వివాదం ఎందుకు. ఏపీ ప్రభుత్వం పంపిన బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనను కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ వెనక్కి పంపింది. కేంద్ర జల సంఘం అనుమతి తీసుకోకపోవటమే అందుకు కారణం. పోలవరం బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి డీపీఆర్ (ప్రాజెక్టు సమగ్ర రూపం) ప్రతిపాదన) రూపకల్పనకు అనుమతి కోరుతూ ఏపీ ప్రభుత్వం తరపునకృష్ణా డెల్టా చీఫ్ ఇంజనీర్ మే 22న కేంద్ర జల సంఘంకు ప్రాథమిక నివేదికను సమర్పించారు. దీనిపై పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) అభిప్రాయాన్ని కేంద్ర జలసంఘం కోరింది. దీనిపై పీపీఏ ఈ ప్రాజెక్టుకు నీరు ఇవ్వటం సాధ్యం కాదని తేల్చిచెప్పింది. పోలవరం జలాశయంలో 41.15 మీటర్ల ఎత్తువరకే నీటి నిల్వతో ప్రాజెక్టు పూర్తి చేయటానికి కేంద్ర మంత్రి మండలి ఆమోదించిందని, ప్రాజెక్టు నీరుదాని ఆయకట్టు భూములకే సరిపోదని, అలాంటప్పుడు బనకచర్లకు నీరు ఇవ్వటం ఎలా సాధ్యమని పీపీఏ డైరెక్టర్ మన్నూ జీ ఉపాధ్యాయ కేంద్ర జల శక్తికి లేఖ వ్రాశారు. 45.72 మీటర్ల ఎత్తున నీటిని నిల్వ చేసేలా పోలవరాన్ని పూర్తి చేశాకే పోలవరం బనకచర్లపై ఆలోచన చేయవచ్చని స్పష్టం చేశారు. అసలు ఈ ప్రాజెక్టు పోలవరంలో భాగం కాదని పేర్కొన్నారు. పోలవరం బనకచర్ల ప్రాజెక్టుపై తన అభిప్రాయాన్ని పోలవరం అథారిటీ చెప్పిన తర్వాత కూడా కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ఈ ప్రాజెక్టు గురించి చర్చించటానికి రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఎందుకు పిలవాలి. ఇరువురు ముఖ్యమంత్రులు సమావేశానికి వెళ్లే విషయమై చేసిన విరుద్ధమైన ప్రకటనలపై చర్చలు సాగి చివరికి ముఖ్యమంత్రులు ఇద్దరూ కేంద్ర మంత్రి వద్దకు పోవటం, పైకి మాత్రమే ఇద్దరి మధ్య వివాదమని తేలింది. సమావేశం తర్వాత విలేకరులు బనకచర్ల ప్రాజెక్టు విషయం అడగగా, దానిపై చర్చే జరగలేదని, ఎజెండాలో లేని దాని గురించి మాట్లాడానికి ఏముందని,ప్రాజెక్టు కడతామని ఎపి ప్రస్తావిస్తే గదా, మేము ఆపమని అభ్యంతరం చెప్పేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అదే రాత్రి 7.27 గంటలకు కేంద్ర జల శక్తి శాఖ విడుదల చేసినప్రెస్ సమాచార ప్రకటనలో బనకచర్ల ప్రస్తావనే లేదు. ఎపి జల వనరుల మంత్రి నిమ్మల రామ నాయుడు బనకచర్లపై చర్చ జరిగిందని బనకచర్లపై నిపుణులతో కూడిన సాంకేతిక కమిటీ వేస్తామని ప్రకటించాడు. ముఖ్యమంత్రి రేవంతరెడ్డి, ఎపి జల వనరుల మంత్రి ప్రకటనలు పరస్పర విరుద్ధంగా ఉండటంతో గందరగోళానికి, అనుమానాలకు అవకాశం ఏర్పడింది. దీనిపై రెండు రాష్ట్రాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు కొనసాగుతున్నాయి. పోలవరం బనకచర్ల పై జరుగుతున్న రాద్ధాంతమంతా ఎన్నికల్లో చేసిన వాగ్దానాలు అమలు జరపడంలో రెండు రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం కావడంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. ఈ వ్యతిరేకతను పక్కదారి పట్టించటానికే పోలవరం బనకచర్ల ప్రాజెక్టును ముందుకు తెచ్చి రెండు రాష్ట్రాల ప్రజల మధ్య వివాదం సృష్టిస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సాగు నీటి రంగ విధానాలు రైతాంగ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వలేదు. ఎపిలో జల వనరులు పుష్కలంగా ఉన్నావాటిని వ్యవసాయానికి మళ్లించడంలో రాష్ట్ర పాలకులు విఫలమయ్యారు. చిన్న, మధ్య తరహా ప్రాజెక్టుల నిర్మాణంకాకుండా కొద్ది భారీ ప్రాజెక్టుల వైపు మొగ్గు చూపారు. ఫలితంగా సాగు నీటి సమస్య కొనసాగుతుంది. రైతుల ఆందోళన ఫలితంగా సాగు, తాగు నీరు కోసమంటూ కొన్ని నీటి పథకాలు చేపట్టి దశాబ్దాలు గడిచినా అవి ఇంకా పూర్తి కాలేదు. ఫలితంగా రాయలసీమతో పాటు నెల్లూరు, ప్రకాశం, పల్నాడు, విజయనగరం జిల్లాలో కొన్ని ప్రాంతాలు కరువు పీడిత ప్రాంతాలుగా నేటికీ కొనసాగుతున్నాయి. పాలకుల విధానాల వెడల రైతాంగంలో వ్యతిరేకత వ్యక్తమైన ప్రతి సందర్భంలో కొత్త సాగునీటి పథకాలు ముందుకు తెస్తున్నారు. అందులో భాగమే కొత్తగా తెరమీదకు వచ్చిన పోలవరం బనకచర్ల ఎత్తిపోతల లింక్ ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం, పల్నాడు ప్రాతాలకు సాగు నీరు, తాగు నీరు అందించటం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రకటించింది. ఇందు కోసం తాజాగా ‘జల హారతి కార్పొరేషన్ లిమిటెడ్’ అనే సంస్థను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇది అమరావతి కేంద్రంగా పనిచేస్తుంది. ఈ ప్రాజెక్టు అనుసంధానానికి 81,900 కోట్ల భారీ ఖర్చుగా అంచనా వేశారు. ఈ అనుసంధానం ద్వారా 12.4 లక్షల హెక్టార్ల భూమికి సాగు నీరు, 400 వందల కిలోమీటర్ల పొడవునా ఉన్న గ్రామాలకు తాగు నీరు,340 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా కూటమి ప్రభుత్వ ప్రకటించింది. ఈ ప్రాజెక్టుకోసం 54 వేల ఎకరాల భూసేకరణ అవసరమని పేర్కొంది. వరద నీటిని ఉపయోగించుకోవటానికే ఈ ప్రాజెక్టు నిర్మాణం చేస్తున్నట్లు చంద్రబాబు ప్రభుత్వం అంటే, ప్రాజెక్టు వల్ల తీవ్ర నష్టం జరుగుతుంది, ప్రాజెక్టు ప్రతిపాదన విరమించుకోవాలని తెలంగాణ ప్రభుత్వం అంటున్నది. ఈ ప్రాజెక్టును నీటిపారుదల అధికారులు మూడు దశలుగా విభజించారు. మొదటి దశలో పోలవరం నుండి తాడిపూడి వరద కాలువ ద్వారా 175 కిలోమీటర్ల వరకు 18 వేల క్యూసెక్కుల డిశ్చార్జ్‌తో ప్రకాశం బ్యారేజ్‌కు నీటిని విడుదల చేస్తారు. దీనికి 1,401 ఎకరాల భూమి కావాలి. ఈ మొదటి దశకోసం 13,800 కోట్లు ఖర్చు చేయాలి. రెండవ దశలో ప్రకాశం బ్యారేజ్ నుండి బొల్లాపల్లి రిజర్వాయర్ వరకు 23వేల క్యూసెక్కుల నీటిని తరలిస్తారు. ఇందుకు 83.40 కిలోమీటర్ల మేర ఓపెన్ కెనాల్ నిర్మించి,12.05 కిలోమీటర్ల పైప్‌లైన్, ఆరు లిఫ్టులు నిర్మించాలి. మూడవ దశలో బొల్లాపల్లి రిజర్వాయర్ నుండి బనకచర్ల రెగ్యులేటర్ 23 వేల క్యూసెక్కుల నీటి విడుదలతో నీటిని తరలిస్తారు. ఇందుకోసం 109.80 కిలోమీటర్ల మేర ఓపెన్ కెనాల్ నిర్మించాలి. మూడో దశ చాలా క్లిష్టమైనదిగా సాగు నీటి రంగ నిపుణులు చెబుతున్నారు. నల్లమడ పులుల అభయార్యంలో 34 కిలోమీటర్ల మేర సొరంగంతవ్వాలి. 2005లో ప్రారంభించిన వెలుగొండ ప్రాజెక్టు రెండు సొరంగాల తవ్వకం పనులు నత్తనడకన నడుస్తూ ఇప్పటికీ పూర్తి కాలేదు. ఈ అనుభవరీత్యా నల్లమడలో తవ్వాల్సిన ఇంత అత్యంత క్లిష్టమైన సొరంగం ఎప్పటికి పూర్తి చేస్తారో చెప్పలేము.ప్రస్తుతం రాష్ట్రంలో 59ప్రాజెక్టులు నిర్మాణంలోఉన్నాయి. దశాబ్దాలు గడుస్తున్నా వీటి నిర్మాణం పూర్తి కాలేదు. నిధులు కేటాయిస్తే తక్కువ వ్యయంతో అనేక ప్రాజెక్టులు పూర్తి చేయవచ్చు.ముఖ్యంగా వెలుగొండ ప్రాజెక్టు, వంశదార రెండవ దశ,వంశధార నాగావళి,మహేంద్ర తనయ, గజపతి నగరం బ్రాంచికాల్వ,చింతలపూడి ఎత్తిపోతల పథకం, అమరావతి తీర్థసాగరం, సోమశిల స్వర్ణ ముఖి లింక్, గాలేరు నగరి ప్రాజెక్టు తొలిదశ, రెండవ దశ, హంద్రీనీవా తొలిదశ, పల్నాడు ప్రాంతంలో వరికలపూడి సెల పథకం, ఈ పథకాలన్నీ రూ.20వేల కోట్లలోపే పూర్తి చేయవచ్చు. 50 నుండి రూ.100కోట్ల ఖర్చుతో ఇంకాఅనేక ప్రాజెక్టులు పూర్తి అవుతాయి. ఇవన్నీ పూర్తిచేస్తే సాగునీటి సమస్య దాదాపు పరిష్కారం అయినట్లే. రూ.20 వేలకోట్లలోపు ఖర్చు చేసి పైన పేర్కొన్న ప్రాజెక్టులు పూర్తి చేయకుండా, 81 వేల కోట్లతో ప్రయోజనం లేని పోలవరం బనకచర్ల లింక్ ప్రాజెక్టును ముందుకు తేవటం ఎందుకు. ఇలాంటి విధానాల వల్లసాగు నీటి సమస్య ఇంకా సుదీర్ఘ కాలం కొనసాగుతుంది. సాగు నీరు ప్రశ్నార్థకమైన ఈ ప్రాజెక్టు కోసం దాదాపు 82 వేల కోట్లు ఖర్చు చేయటం సరైన విధానంకాదు. ఒక వేల పోలవరం బనకచర్ల ప్రాజెక్టుమొదలు పెట్టినా, రూపొందించిన దాని డిజైన్లదృష్ట్యా అదిపూర్తి కావటానికి ఎన్ని సంవత్సరాలకు పూర్తి అయ్యేది చెప్పలేము. పూర్తిఅయ్యే నాటికి అనుకున్న వ్యయంకన్నా దానివ్యయం ఎన్నోరెట్లు పెరుగుతుంది. వేల కోట్లు జేబులు మారతాయి. ప్రాజెక్టు పేరుతో 54 వేల ఎకరాలు తమ భూములు రైతులు కోల్పోతారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన ఈ లింక్ ప్రాజెక్టువల్ల రెండుతెలుగు రాష్ట్రాలమధ్య గోదావరి జలాల వివాదం ముందుకు వచ్చింది. రెండూ రాష్ట్రాల ప్రజల మధ్య వైషమ్యాలు పెరిగే పరిస్థితులు ఏర్పడతాయి. ప్రయోజనకరం కాని బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ ప్రతిపాదన విరమించాలని, తక్కువ ఖర్చుతో పూర్తి అయ్యే ప్రాజెక్టులను ముందుగా పూర్తి చేసి, నిర్మాణంలో ఉన్న మిగిలిన ప్రాజెక్టులను కూడా పూర్తి చేసి,సాగు, తాగు నీరు అందించాలని యావన్మంది ప్రజలు ఉద్యమించాలి. ●



# రష్యాపై ఇయు మరిన్ని ఆంక్షలు

## భారత్ చమురు కంపెనీలపై ప్రభావం



న్యూఢిల్లీ,జూలై 19: ఉక్రెయిన్‌తో యుద్ధంలో ఉన్న రష్యా ఆర్థిక మూలాలను దెబ్బతీసేందుకు యూరోపియన్ యూనియన్ (ఈయూ) సర్వశక్తులు ఒడ్డుతోంది. ఈక్రమంలోనే రష్యా చమురు ఎగుమతులపై తాజాగా మరిన్ని ఆంక్షలను ప్రకటించింది. వీటి ప్రభావం తొలిసారిగా భారత్‌పైనా పడింది. ఈయూ ఆంక్షల్లో గుజరాత్‌లోని వాదినార్ కేంద్రంగా కార్యకలాపాలు కొనసాగిస్తున్న నయారా ఎనర్జీ కంపెనీ రిఫైనరీ (చమురు శుద్ధి కర్మాగారం) ప్రతికూలంగా ప్రభావితం కానుంది. రష్యాకు, నయారా ఎనర్జీకి సంబంధం ఏమిటంటే, ఈ రిఫైనరీలో రష్యా ప్రభుత్వానికి చెందిన రోస్‌నెఫ్ట్ కంపెనీకి 49.1 శాతం వాటా ఉంది. అందుకే నయారా ఎనర్జీపై ఆంక్షలను విధించామని ఈయూ విదేశాంగ విధానాల విభాగం అధిపతి కాజా కలస్ ఇటీవల వెల్లడించారు. దీనిపై భారత విదేశాంగ శాఖ ఘాటుగా స్పందించింది. యూరోపియన్ యూనియన్ ఏకపక్షంగా విధించిన ఆంక్షలను అంగీకరించేది లేదని తేల్చి చెప్పింది. చట్టపరమైన నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగానే విదేశాల నుంచి భారత్ బాధ్యతాయుతంగా చమురును దిగుమతి చేసుకుంటోందని స్పష్టం చేసింది. ఇంధన భద్రత విషయంలో ఈయూ దేశాల ద్వంద్వ ప్రమాణాలను భారత్ అంగీకరించదు. భారత ప్రజల కనీస అవసరాలను తీర్చేందుకు ఇంధన భద్రతకు భారత ప్రభుత్వం అత్యుత్తమ ప్రాధాన్యం ఇచ్చి తీరుతుంది. ఇంధన వాణిజ్యం విషయంలో ద్వంద్వ ప్రమాణాలకు అస్సలు తావు ఉండకూడదని మేం పునరుద్ఘాటిస్తున్నామని పేర్కొంటూ భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. సంపన్న దేశాల కూటమి జీ7లో లేని దేశాలు రష్యా నుంచి దిగుమతి చేసుకునే ముడి చమురుకు చెల్లించాల్సిన రేటును యూరోపియన్ యూనియన్ (ఈయూ) మరింతగా తగ్గించింది. ఒక బ్యారెల్ రష్యన్ ముడి చమురుకు ప్రస్తుతం 60 డాలర్ల రేటు మాత్రమే ఉంది. దీని కంటే తక్కువ రేటును ఈయూ తాజా ఆంక్షల్లో భాగంగా నిర్దేశించింది. ప్రస్తుతం ఇతర దేశాలు ఒక బ్యారెల్ ముడి చమురును సగటున 69.35 డాలర్లకు విక్రయిస్తున్నాయి. చమురు ఎగుమతులతో రష్యాకు లభించే ఆదాయాన్ని వీలైనంత మేరకు తగ్గించేందుకు ఈవిధమైన ఆంక్షలను ఈయూ అమలు చేస్తోంది. తాము నిర్దేశించిన తక్కువ రేటుకు రష్యా నుంచి ముడి చమురును కొనే దేశాలకే ఐరోపా దేశాల చమురు రవాణా నౌకలు, బీమా సేవలను వినియోగించుకునే అవకాశం ఉంటుందని ఈయూ ఇటీవలే స్పష్టం చేసింది. రాడార్లకు చిక్కకుండా రష్యా ముడి చమురును రవాణా చేస్తున్న మరో 105 ఆయిల్ ట్యాంకర్ నౌకలను తమ ఆంక్షల జాబితాలో చేర్చామని యూరోపియన్ యూనియన్ వెల్లడించింది. ఇప్పటివరకు ఈవిధమైన మొత్తం 223 రాడార్లకు చిక్కని నౌకలపై ఆంక్షలను విధించామని తెలిపింది. దాదాపు 400కుపైగా ఆయిల్ ట్యాంకర్ నౌకలతో విదేశాలకు రష్యా క్రూడ్ ఆయిలును ఎగుమతి చేస్తుంటుంది. దాదాపు 223 నౌకలను ఆంక్షల పరిధిలోకి చేర్చడం ద్వారా రష్యా చమురు ఎగుమతులను అడ్డుకునేందుకు ఈయూ యత్నిస్తోంది.



# మాతో పెట్టుకుంటే కనుమరుగే..

## బ్రిక్స్ దేశాలకు ట్రంప్ హెచ్చరిక

వాషింగ్టన్, జూలై 19: వాణిజ్య సుంకాల విషయంలో కఠిన వైఖరిని అవలంబిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బ్రిక్స్ కూటమిపై మరోసారి విరుచుకుపడ్డారు. అది 'చిన్న గ్రూప్' అంటూ విమర్శించిన ఆయన ఆ దేశాలు డాలర్ ఆధిపత్యానికి సవాల్ చేస్తే గనుక 10 శాతం అదనపు సుంకాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని పునరుద్ఘాటించారు. క్రిప్టో కరెన్సీ చట్టబద్ధతకు సంబంధించిన 'జీనియస్' బిల్లుపై సంతకం చేసిన ట్రంప్ తర్వాత వైట్‌హౌస్ వద్ద మీడియాతో మాట్లాడారు. 'బ్రిక్స్ అనే చిన్న గ్రూప్ ఉంది. అది చాలా వేగంగా తన ఉనికిని కోల్పోతోంది. వారిని మేం చాలా బలంగా కొట్టాం. డాలర్ ఆధిపత్యాన్ని నియంత్రించాలని వారు చూస్తున్నారు. మా కరెన్సీ ప్రమాణాన్ని అధిగమించాలని ప్రయత్నిస్తున్నారు. అందుకే వారిపై టారిఫ్‌లు విధిస్తామని ప్రకటించాం' అని ట్రంప్ వెల్లడించారు. 'మాతో ఆటలు వద్దు. అమెరికా డాలర్‌కు గ్లోబల్ రిజర్వ్ హోదా ఉంది. దాన్ని ఎప్పటికీ కొనసాగించాల్సిన అవసరం ఉంది. డాలర్ విలువ తగ్గడాన్ని మేం ఎన్నటికీ అంగీకరించబోం. మా కరెన్సీ స్టేటస్ పడిపోతే దాన్ని మేం ఓటమిగానే భావిస్తాం' అని ట్రంప్ స్పష్టం చేశారు. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికాలతో కలిసి బ్రిక్స్ కూటమి ఏర్పడింది. ఆ తర్వాత అందులో ఇరాన్, ఇథియోపియా, ఈజిప్ట్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఇండోనేసియా కూడా చేరాయి. ఈ పది దేశాలను కలిపి బ్రిక్స్ ప్లస్‌గా వ్యవహరిస్తున్నారు. ఇటీవల బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో ట్రంప్ ఏకపక్ష సుంకాల పెంపుపై ఈ దేశాలు ఆందోళన వ్యక్తం చేశాయి. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన అమెరికా అధ్యక్షుడు బ్రిక్స్ అనుసరిస్తున్న అమెరికా వ్యతిరేక విధానాలకు మద్దతిచ్చే దేశాలపై 10 శాతం అదనపు సుంకాలు విధిస్తామని హెచ్చరించారు. బ్రిక్స్ దేశాల పైనా టారిఫ్‌లు ఉంటాయని ప్రకటించారు.

# నాలుగేళ్ల బాలికపై డిజిటల్ రేప్

లక్నో,జూలై 19: ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో నాలుగేళ్ల బాలికపై జరిగిన లైంగిక వేధింపు ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనను డిజిటల్ అత్యాచారంగా పరిగణిస్తున్నారు. జులై 14న జరిగిన ఈ దారుణ ఘటనలో స్కూల్ వ్యాన్ డ్రైవర్ మొహమ్మద్ ఆరిఫ్‌ను ప్రధాన నిందితుడిగా పోలీసులు గుర్తించి అరెస్ట్ చేశారు. ఈ ఘటన ఇందిరానగర్ పోలీస్ స్టేషన్‌పరిధిలో చోటుచేసుకుంది. బాధిత బాలిక తల్లి ఫిర్యాదు మేరకు ఆరిఫ్‌పై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), లైంగిక వేధింపుల నుంచి బాలల రక్షణ చట్టం (పోక్సో), మరియు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదైంది. బాధిత బాలిక తల్లి తెలిపిన వివరాల ప్రకారం, బాలిక తన మర్మావయవాల వద్ద నొప్పి గురించి ఫిర్యాదు చేయడంతో తల్లి పరీక్షించగా, ఆ భాగంలో గాయాలు కనిపించాయి. ఈ ఘటన గురించి పోలీసులకు సమాచారం అందించినప్పుడు, నిందితుడు ఆరిఫ్ బాధిత కుటుంబాన్ని బెదిరించి, ఫిర్యాదు చేయవద్దని హెచ్చరించినట్లు ఆరోపణలు వచ్చాయి. స్కూల్ మేనేజర్ సందీప్ కుమార్‌ను కూడా సహనిందితుడిగా పేర్కొన్నారు. ఈ ఘటనపై లక్నో ఈస్ట్ డిసిపి శశాంక్ సింగ్ మాట్లాడుతూ, నిందితుడు మొహమ్మద్ ఆరిఫ్‌ను అరెస్ట్ చేసి, ఘటన జరిగిన వ్యాన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బాధిత బాలిక వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించగా, మర్మావయవాల వద్ద గాయం ఉన్నట్టు నిర్ధారణ అయింది. ఈ ఘటన స్థానికంగా ఆగ్రహాన్ని రేకెత్తించింది, మరియు స్కూల్ యాజమాన్యం బాధ్యతారాహిత్యంపై ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. డిజిటల్ రేప్ అంటే ఒక వ్యక్తి యొక్క ప్రైవేట్ భాగాలలో బలవంతంగా, సమ్మతి లేకుండా చేతి వేళ్లు లేదా కాలి వేళ్లను చొప్పించడం. ఇక్కడ "డిజిటల్" అనే పదం (డిజిట్స్) చేతి లేదా కాలి వేళ్లను సూచిస్తుంది. ఈ చర్యను తీవ్రమైన లైంగిక వేధింపుగానే పరిగణిస్తారు. కేవలం బాహ్య సంపర్కంతో కూడిన వేధింపులకు భిన్నంగా, డిజిటల్ రేప్ అనేది సమ్మతి లేని లైంగిక చర్యగా భావిస్తారు. ప్రపంచవ్యాప్తంగా వైద్య నిపుణులు మరియు మానవ హక్కుల సంస్థలు డిజిటల్ రేప్‌ను శరీరస్వయం ప్రతిపత్తి మరియు మానవ గౌరవంపైతీవ్రమైన ఉల్లంఘనగా గుర్తిస్తున్నాయి.

# 42దేశాలు చుట్టివచ్చిన మోడీకి మణిపూర్ వెళ్లాలనిపించలేదా?

## మైసూరులో ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే



బెంగళూరు, జులై 19: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. ఇప్పటి వరకు 42 దేశాల్లో ప్రధాని మోదీ పర్యటించారనీ, కానీ జాతుల మధ్య వైరంతో ఏడాదికిపైగా అల్లర్లతో అట్టుడుకుతున్న మణిపుర్ సందర్శనకు సమ యం లేదని చురకలు వేశారు. రాజ్యాంగాన్ని హత్య చేశారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చడానికి ఎంత యత్నించినా దేశ ప్రజలు అనుమతించరని చెప్పారు. రాజ్యాంగం వల్లే మోదీ ఒకప్పుడు ముఖ్యమంత్రి, ప్రస్తుతం ప్రధానమంత్రి అయ్యారని ఖర్గే గుర్తుచేశారు. కర్ణాటకలోని మైసూర్‌లో 2 వేల 500 కోట్లకుపైగా వ్యయం తో కూడిన అభివృద్ధి పనులకు ప్రారంభో త్సవాలు, శంకుస్థాపనలు చేసిన తర్వాత ఖర్గే మాట్లాడారు. మరోవైపు కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ భర్త రాబర్ట్ వాద్రాపై ఈడీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయడంపైనా మల్లిఖార్జున ఖర్గే స్పందించారు. వాద్రాతో పాటు గాంధీ కు టుంబానికి అపఖ్యాతి తెచ్చేందుకే ఈ ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కానీ వారు అనుకున్న పనులు జరగవని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగానే ఈడీ ఇలా వ్యవహరిస్తుందని విమర్శించారు. వాద్రాను వేధించడం సరైనది కాదని, ఆయన చేసిన మంచి పనులకు తమ మద్దతు ఉంటుందని ఖర్గే పేర్కొన్నారు. కాంగ్రెస్ ల్యాండ్ జిహాద్‌కు పాల్పడుతుందంటూ బిజెపి చేసిన ఆరోపణలపైన స్పందించిన ఖర్గే, అదేంటో తనకు తెలియదని చెప్పారు. ఒకవేళ తనకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలనుకుంటే స్వాగతిస్తానని తెలిపారు. వారు ఎప్పుడు చర్యలు తీసుకున్నా, తాను స్పందిస్తానని వివరించారు. అంతకుముందు తన బావ రాబర్ట్ వాద్రాను పదేళ్లుగా బీజేపీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం వెంటాడుతూనే ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. రాజకీయ కక్ష, దురుద్దేశంతో పెట్టిన ఈ కేసును ఎదుర్కొనేందుకు రాబర్ట్, ప్రియాంకల కుటుంబానికి తాను అండగాఉంటానని హామీ ఇచ్చారు. వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాపై షికోపుర్ ల్యాండ్స్ వ్యవహారానికి సంబంధించిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తాజాగా ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసుకు సంబంధించి 2018 సెప్టెంబర్‌లో వాద్రా పేరు ఎఫ్ఐఆర్‌లో నమోదు కాగా, ఇప్పటికే ఆయన్ను పలుమార్లు దర్యాప్తు సంస్థ విచారణకు పిలిచి ప్రశ్నించింది. ఈడీ ప్రకారం వాద్రాకంపెనీ 2008 ఫిబ్రవరిలో గురుగ్రామ్‌లోని షికోపూర్‌లో 3.5ఎకరాల స్థలాన్ని ఓంకారేశ్వర్ ప్రాపర్టీ నుంచి కొనుక్కుంది. అయితే, దీని విలువ రూ.7.5కోట్లు కాగా, ఆ తర్వాత వాద్రా కంపెనీ ఆభూమిని రియల్ ఎస్టేట్ కంపెనీ అయిన డీఎల్ఎఫ్‌కు రూ.58 కోట్లకు విక్రయించింది.

# భారీ రుణాలిస్తానని ఫీజులురూపంలో రూ.32కోట్లు స్వాహా

## రహస్య గదిలో దాక్కున్న నిందితుడిని అరెస్టుచేసిన పోలీసులు

బెంగళూరు,జూలై 19: పెద్ద మొత్తంలో రుణాలు ఇస్తానని అనేక మంది వ్యాపారవేత్తలను కర్ణాటకలో ఒక వ్యక్తి రూ.32 కోట్లు మోసం చేశాడు. పోలీసులు కేసునమోదు చేసుకున్నారు. దర్యాప్తులో భాగంగా అతడిని తన విలాసవంతమైన ఇంటిలోని ఒకరహస్య బేస్‌మెంట్ గదిలో ఉన్నట్లు గుర్తించి వెంటనే అరెస్ట్ చేశారు. మంగళూరు జెప్పినమొగరు ప్రాంతంలోని బొల్లాగుడ్డకు చెందిన నిందితుడు రోషన్ సల్దాన్హాపై భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్)లోని వివిధ విభాగాల కింద కేసులు నమోదయ్యాయి. తన విలాసవంతమైన ఇంటిలోని ఒక రహస్య బేస్‌మెంట్ గదిలో రోషన్ సల్దాన్హా అనే నిందితుడు దాక్కున్నట్లు పోలీసులకు సమాచారమిచ్చారు. వార్డ్‌రోబ్ వెనుక ఉన్న రహస్య ద్వారాన్ని గుర్తించిన పోలీసులు భూగర్భ గదిలోకి వెళ్లారు. సల్దాన్హానుగుర్తించి అరెస్టు చేసిన తర్వాత మరొక రహస్య గదిని కూడా కనుగొన్నారు. ఆ తర్వాత సీక్రెట్ బేస్‌మెంట్‌లో సోదాలు చేపట్టారు. ఆ సమయంలో అనుమతి లేకుండా నిల్వ చేసిన విదేశీ, దేశీయబ్రాండ్‌లతో సహా రూ.6.72 లక్షల విలువైన మద్యాన్ని కూడా పోలీసులు కనుగొని స్వాధీనం చేసుకున్నారు. అదనంగా అధికారులు ముఖ్యమైనపత్రాలు, ఖాళీ చెక్కులు, దాదాపు 667 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.2.75 కోట్ల విలువైన వజ్రాల ఉంగరాలను స్వాధీనం చేసుకున్నారు. కర్ణాటకలోనే కాకుండా ముంబయి,గోవా,బెంగళూరు, పుణె, విజయపుర, తుమకూరు, కోల్‌కతా, సాంగ్లి, లక్నో, భాగల్‌కోట్ వంటినగరాలకు చెందిన వ్యాపారవేత్తలకు సల్దాన్హా మోసం చేశారని నగర పోలీసు కమిషనర్ సుధీర్‌కుమార్ రెడ్డి తెలిపారు. పెద్దమొత్తంలో వ్యాపార రుణాలు ఇస్తానని హామీ ఇచ్చి, ప్రాసెసింగ్ లేదా ఫెసిలిటేషన్ ఫీజులుగా భారీ మొత్తాలను వసూలు చేశారని చెప్పారు.ఆపై ఎటువంటి రుణాలు ఇవ్వలేదన్న ఆరోపణలు ఉన్నాయని సిపి తెలిపారు. గత మూడు నెలల్లోనే బాధితుల నుంచి రూ.32 కోట్లకుపైగా వసూలుచేసినట్లు తెలిపారు. సల్దాన్హాను కోర్టులో హాజరుపరుస్తామని తెలిపారు.

# కేన్సర్ చికిత్సకోసం కొత్త టీకా..

న్యూఢిల్లీ,జూలై 19: ఫ్లోరిడా విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు ప్రయోగాత్మక ఎంఆర్ఎన్ఏ (మెసెంజర్ రిబోన్యూక్లియిక్ యాసిడ్) టీకాను అభివృద్ధి చేశారు. కేన్సర్‌నివారణకు ఇదొక కొత్త ఔషధంగా పేర్కొంటున్నారు. ఇది కణతులు (ట్యూమర్లు)పై శరీర రోగ నిరోధక వ్యవస్థ స్పందనను పెంచుతుంది. ఈ టీకాను ప్రామాణిక ఇమ్యునోథెరపీ ఔషధాలతో కలిపి ఎలుకలకు ఇచ్చినపుడు కణతులపై గట్టి ప్రభావం చూపింది. ఈ అధ్యయన నివేదికను 'నేచర్ బయోమెడికల్ ఇంజినీరింగ్' జర్నల్‌లో ప్రచురించారు. ఈ టీకా పట్ల భరోసా ఎందుకంటే, ఇది నిర్దిష్ట ట్యూమర్ ప్రొటీన్స్‌ను లక్ష్యంగా చేసుకోదు. ఇది ఓ వైరస్‌తో పోరాడుతున్నట్లుగా, రోగ నిరోధక వ్యవస్థను క్రియాశీలం చేస్తుంది. కణతులలోని పీడీఎల్1 అనే ప్రొటీన్ ఎక్స్‌ప్రెషన్‌ను బలోపేతం చేయడం ద్వారా ఈ ఫలితాన్ని సాధించారు. దీనివల్ల కణతులు చికిత్సకు మరింత ఎక్కువగా స్పందిస్తాయి.



# ప్రధాని వచ్చేవారం యుకె, మాల్దీవుల్లో పర్యటన

న్యూఢిల్లీ, జులై 19: ప్రధాని నరేంద్రమోడీ వచ్చే వారంలో విదేశ పర్యటనకు వెళ్లనున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. జులై 23 నుంచి 26 వరకు యుకె, మాల్దీవుల్లో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. గతేడాది మోడీపై, లక్షద్వీప్‌పై మాల్దీవుల మంత్రులు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలతో రెండు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్న విషయం తెలిసిందే. విభేదాల అనంతరం ప్రధాని ఆ దేశానికి వెళ్లడం ఇదే మొదటిసారి కావడంతో ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. మాల్దీవులతో బలమైన దౌత్య సంబంధాలు, పరస్పర ప్రయోజనాలు పునరుద్ధరిం చడానికి ఈ పర్యటన సహకరిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. జులై 23,24 తేదీలలో మొదట యుకెలో జరగనున్న భారత్, బ్రిటన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై జరిగే చర్చల్లో మోడీ పాల్గొని ఒప్పందంపై సంతకం చేయనున్నట్లు అధికారులు తెలిపారు. యుకె ప్రభుత్వంతో దౌత్య, వాణిజ్య చర్చలు జరపనున్నారు. అనంతరం జులై 25,26 తేదీలలో ప్రధాని మాల్దీవులకు వెళ్లనున్నారు. మాల్దీవుల 60వ జాతీయ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరవుతారు.

# రాజస్థాన్‌లో భారీగా వరదలు: యాత్రికుడిని కాపాడిన స్థానికులు



జైపూర్, జులై19: రాజస్థాన్‌లోని అజ్మేర్‌ను భారీ వర్షాలు ముంచెత్తడంతో రోడ్లన్నీ నదులను తలపించాయి. ఖ్వాజా గరీబ్ నవాబ్ దర్గా ప్రాంతాన్ని వరద నీరు చుట్టుముట్టింది. ఇరుకు సందుల్లోకి ఆకస్మికంగా వరదనీరు రావడంతో ఓ వ్యక్తి కొట్టుకుపోతున్న దృశ్యాలు ప్రతిఒక్కరిని భయభ్రాంతులకు గురిచేశాయి. అది చూసిన వారంతా అతడకి సహాయం చేసేందుకు తమ వంతు ప్రయత్నాలు చేయడం మొదలెట్టారు. వెంటనే అక్కడ హోటల్‌లోని ఒక వ్యక్తి ధైర్యంగా ముందుకువచ్చాడు. చేయి అందిపుచుకుని, ఇతరుల సహాయంతో పైకి లాగాడు. దాంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. గత 24గంటలుగా రాజస్థాన్‌లోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. కోటాలోని సంగాడ్‌లో రికార్డుస్థాయిలో వర్షపాతంనమోదైంది.కాగా అల్పపీడన ప్రభావంతో రానున్న 24గంటల్లో వానలు కురిసే అవకాశం ఉందని వాతావరణ విభాగం వెల్లడించింది.

# సంక్షిప్తంగా..

## బోల్సొనారోపై ఆంక్షలు.. బ్రెజిల్ 'జడ్జి' వీసా రద్దు చేసిన యుఎస్



వాషింగ్టన్, జూలై 19: బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సొనారో కాలి చీలమండకు ఎలక్ట్రానిక్ పర్యవేక్షక పరికరాన్ని అమర్చి ఆయన కదలికల్ని గమనించాలని ఆ దేశ సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ చర్యలపై అమెరికా దీటుగా స్పం దించింది. బోల్సొనారోపై ఆంక్షలు విధిం చిన బ్రెజిల్ న్యాయమూర్తి వీసా రద్దు చేసింది. అంతకు ముందు ట్రంప్ స్పందిస్తూ తన మిత్రుడైన బోల్సొనారో పట్ల బ్రెజిల్ న్యాయ వ్యవస్థ అన్యాయంగా వ్యవహరించిందని పేర్కొన్నారు. మాజీ అధ్యక్షుడు బోల్సొనారోపై బ్రెజిల్ సుప్రీం ఫెడరల్ కోర్టు న్యాయమూర్తి కక్షసాధింపు చర్యలకు పాల్పడ్డారని అమె రికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో ఆరోపించారు. న్యాయస్థానం చర్యలు బ్రెజిలియన్ల ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడమే కాకుండా అమెరికన్లను లక్ష్యంగా చేసుకునే ప్రయత్నమేనని మండిపడ్డారు.

## 12వ తరగతి విద్యార్థినికి నిప్పంటించిన దుండగులు

భువనేశ్వర్,జూలై 19: బిజెపి పాలిత ఒడిశాలో నేరాలు పెరుగుతున్నాయి. స్నేహితురాలి ఇంటికి వెళ్తున్న అమ్మాయిని ముగ్గురు వ్యక్తులు అడ్డుకున్నారు. ఆమెకు నిప్పంటించి పారిపోయారు. తీవ్రంగా కాలినగాయాలైన బాలిక ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నది. ఒడిశాలోని పూరీ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బయాబర్ గ్రామానికి చెందిన 12వ తరగతి చదువుతున్న బాలిక బుక్స్ తిరిగి ఇచ్చేందుకు శనివారం ఉదయం 8.30 గంటలకు స్నేహితురాలి ఇంటికి వెళ్తున్నది.భార్గవి నదిసమీపంలోని నిర్జన ప్రదేశంలో ముగ్గురువ్యక్తులు ఆమెను అడ్డుకున్నారు. ఆ అమ్మాయిని కట్టేసి ఒంటిపై పెట్రోల్ పోసి నిప్పంటించారు.ఆతర్వాత అక్కడి నుంచి పారిపోయారు. కాగా అరుస్తున్న బాలికను స్థా నికులు పిపిలీలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## బీవర్‌జిల్లాలో గరీబ్‌రథ్ ఎక్స్‌ప్రెస్ బోగీల్లో మంటలు

జైపూర్,జూలై 19: రాజస్థాన్‌లో బీవర్ జిల్లాలోని ఓ రైలు అగ్ని ప్రమాదానికి గురైంది. పైలట్ అప్రమత్తతతో పెను ప్రమాదం తప్పింది. పైలట్ రైలును నిలిపివేసి కంట్రోల్ రూమ్‌కి సమాచారం ఇవ్వగా, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపుచేశారు. కాగా ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని అధికారులు తెలిపారు. ఈ ప్రమాదం నేపథ్యంలో పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. బీవర్ జిల్లాలో శనివారం ఉదయం సెంద్రా రైల్వే స్టేషన్ సమీపంలో రైళ్లో అగ్ని ప్రమాదం జరిగింది. ముంబయిదిల్లీకి వెళ్లే 12216 గరీబ్‌రథ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లో మంటలు చెలరేగాయి. మొదట చక్రాల నుంచి పొగలు రావడంతో గమనించిన పైలట్ రైలును నిలిపివేసి కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన రైల్వే సిబ్బంది అడిషనల్ డివిజనల్ రైల్వే మేనేజర్(ఏడీఆర్ఎం) వికాస్ బురా, సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ ఆఫీసర్‌స్వాతి జైన్ తమ బృందంతో ఘటనాస్థలానికి చేరుకున్నారు. ఇంజిన్ కింది నుంచి వస్తున్న పొగలను నియంత్రించారు.

## అజారుద్దీన్ మాజీ భార్య సంగీతా బిజ్లాని ఫామ్‌హౌస్ ధ్వంసం

పూణె,జూలై 19: క్రికెట్ దిగ్గజం మహ్మద్ అజారుద్దీన్ మాజీ భార్య, బాలీవుడ్ నటి సంగీతా బిజ్లానీకి చెందిన ఫాంహౌస్ ధ్వంసమైంది. మహారాష్ట్రలోని పుణే సమీపంలోని టికోనా గ్రామంలో సంగీతా బిజ్లానీకి ఫాంహౌస్ ఉంది. ఈ నెల 18న ఆమె తన ఇద్దరు సహాయకులతో కలిసి ఫాంహౌస్‌ను సందర్శించినప్పుడు ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. మెయిన్ గేటు, కిటికీల గ్రిల్స్ విరిగిపోయిన స్థితిలో కనిపించాయి. రూ.7 వేల విలువైన ఒక టీవీ చోరీకి గురైంది. అంతేకాక, మరో టీవీ, బెడ్‌లు, రిఫ్రిజిరేటర్, సీసీటీవీ కెమెరాలు ధ్వంసం అయ్యాయి. ఫాంహౌస్‌లో ఉన్న ఇంటిలో ఎగువ అంతస్తు పూర్తిగా దెబ్బతింది. ఇంట్లోని గృహోపకరణాలు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. తన తండ్రి ఆరోగ్య సమస్యల కారణంగా నాలుగు నెలలుగా ఫాంహౌస్‌ను సందర్శించలేదని సంగీతా బిజ్లానీ తెలిపారు. ఇప్పుడు వచ్చి చూసేసరికి అంతా ధ్వంసమై ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

## కరుణానిధి పెద్దకుమారుడు ముత్తు మృతి

చెన్నై,జూలై 19:తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి పెద్దకుమారుడు ముత్తువేల్ కరుణానిధి ముత్తు (ఎంకే ముత్తు) అనారోగ్యంతో మరణించారు.ముత్తు శనివారం ఉదయం 8 గంటల ప్రాంతంలో చెన్నైలోని తన నివాసంలో తుది శ్వాస విడిచారు. ఈయన 1948 జనవరి 14న కరుణానిధిపద్మావతి దంపతులకు జన్మిం చారు. తన తండ్రి కళాభిరుచి లాగే ఎం.కె. ముత్తు కూడా తొలుత నాటకాల్లో, తరువాత సినిమాల్లో నటించడం ప్రారంభించారు. ఇదే సమయంలో 70వ దశకంలో డీఎంకే వేదికలపై పార్టీ విధానాలను వివరిస్తూ పాటలు పాడటం ద్వారా ప్రజల్లో ఎంతోఆదరణ పొందారు. ఆయన నటించిన చిత్రాలు ప్రేక్షకులను అలరించాయి. ఆయన డీఎంకే వేదికలపైనే కాకుండా పలు సినిమాల్లో కూడా పాటలు పాడారు.

# ఒక వధువు ఇద్దరు భర్తలు..

## హిమాచల్‌లో కొనసాగుతున్న పురాతన ఆచారం

సిమ్లా,జూలై 19: పురాతనకాలం నాటి ఆచారానికి హిమాచల్ ప్రదేశ్‌లోని ఓ గ్రామం వేదికగా మారింది. హట్టి తెగకు చెందిన ఇద్దరు అన్నాదమ్ముళ్లు ఒకే అమ్మాయిని పెళ్లి చేసుకున్నారు. ఈ ఘటన ఆ రాష్ట్రంలోని సిర్‌మోర్ జిల్లాలో జరిగింది. షిల్లాయి గ్రామానికి చెందిన ప్రదీప్ నేగి, కపిల్ నేగి అనే అన్నదమ్ములు సమీపంలోని కున్హత్ గ్రామానికి చెందిన సునీతా చౌహాన్ అనే అమ్మాయిని మ్యారేజ్ చేసుకున్నారు. ఆ ముగ్గురూ హట్టి తెగకు చెందినవారే. ఆ తెగలో ఇన్నాళ్ల వరకు ఆ వివాహ సంప్రదాయం చాలా గోప్యంగా జరిగేది. కానీ నేగి సోదరులు మాత్రం తమ పెళ్లిని ఘనంగా చేసుకున్నారు. శతాబ్దాల క్రితం నాటి సంప్రదాయాన్ని నిలబెట్టినట్లు వాళ్లు చెప్పుకుంటున్నారు. వివాహ వేడుకను అందరి అనుమతితో శాస్త్రోక్తంగా నిర్వహించారు. బహుభార్యత్వానికి సంబంధించిన ఈ వేడుకను ఆ గ్రామంలో చాలా గ్రాండ్‌గా చేపట్టారు. హట్టి వర్గ ప్రజల్లో ఉండే ఈ సంప్రదాయాన్ని జోడిధారణ లేదా ద్రౌపది ప్రాథ అని పిలుస్తారు. ఈ సంప్రదాయంలో అన్నాదమ్ముళ్లు ఒకే భార్యను షేర్ చేసుకుంటారు. సిర్‌మోర్ జిల్లాల్లోని ఈ సంప్రదాయం ఇక్కడ ఆచారంగా మారింది. ప్రదీప్ నేగి ఆ రాష్ట్ర జలశక్తిశాఖలో పనిచేస్తున్నాడు. ఇక సోదరుడు కపిల్ విదేశాల్లో ఉద్యోగం చేస్తు న్నాడు. ఇద్దరూ దూరంగా పనిచేస్తున్నా సునీతా ను మనువాడే విషయంలో ఆ ఇద్దరూ శాస్త్రాలను అనుసరించారు. పరస్పర అంగీకారంతో ఈ నిర్ణయం తీసుకున్నామని ప్రదీప్ తెలిపాడు. పారదర్శకతను తానేప్పుడూ నమ్ముతానని, నేను విదేశాల్లో ఉన్నా, మ్యారేజీ వల్ల భార్యకు సపోర్టు, సెక్యూర్టీ, ప్రేమ లభిస్తుందని కపిల్ తెలిపాడు. ఈ పెళ్లి తన ఇష్టప్రకారమే జరిగిందని, నన్ను ఎవరూ వత్తిడి చేయలేదని, ఈ ఆచారం గురించి తనకు తెలుసు అని, అందరం కలిసి ప్రతిజ్ఞ చేశామని, మా బంధంపై నాకు నమ్మకం ఉందని వధువు సునీత తెలిపింది.మూడు రోజుల పాటు పెళ్లి వేడుకను వైభవంగా నిర్వహించారు. గ్రామస్థులు, బంధువులు ఆ పెళ్లికి హాజరయ్యారు. అతిథులకు స్థానిక ఆచారాల ప్రకారమే భోజనాలు పెట్టారు. పాహారి సంప్రదాయ పాటలు, నృత్యాలతో పెళ్లి వేడుకను ఎంజాయ్ చేశారు.

# 300కుపైగా డ్రోన్లతో ఉక్రెయిన్‌పై విరుచుకుపడిన రష్యా!



కీవ్, జూలై 19: కాల్పుల విరమణ కోసం ఒకవైపు మంతనాలు కొనసాగుతున్నప్పటికీ ఉక్రెయిన్‌పై రష్యా దాడులు కొనసాగిస్తోంది. తాజాగా మాస్కో కీవ్‌పై 300కి పైగా డ్రోన్లు, 30 క్షిపణులతో విరుచుకుపడినట్లు ఉక్రెయిన్ అధికారులు వెల్లడించారు. దాడిలో అనేక నివాస భవనాలు, ఆస్పత్రులు, వాహనాలు ధ్వంసమైనట్లు పేర్కొన్నారు. భవనాల శిథిలాల కింద అనేక మంది ప్రజలు చిక్కుకున్నారని వారిని బయటకు తీసుకొచ్చేందుకు భద్రతా బలగాలు సహాయక చర్యలు చేపడుతున్నాయని తెలిపారు. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నామన్నారు. రష్యన్ దళాలు ఉక్రెయిన్‌లోని ఒడెసా నగరంపై 20కి పైగా డ్రోన్లు, పదుల సంఖ్యలో క్షిపణులు ప్రయోగించడంతో ఒకరు ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్ర గాయాలపాలైనట్లు ఆ దేశాధ్యక్షుడు జెలెన్‌స్కీ పేర్కొన్నారు. భారీ ఆస్తి నష్టం సంభవించిందని, ఈశాన్య సుమీ ప్రాంతంలో కీలకమైన మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయని తెలిపారు. యుద్ధ సమయంలో తమకు అండగా ఉంటూ, ఆయుధాలను సరఫరా చేస్తున్న మిత్ర దేశాలకు కృతజ్ఞతలు తెలిపారు. రష్యాతో జరుగుతున్న యుద్ధాన్ని ఎదుర్కోవడానికి ఉక్రెయిన్‌కు ఆస్ట్రేలియా ఆయుధ సహాయం చేస్తోంది. ఇందులో భాగంగా శనివారం కీవ్‌కు ఎం1ఎ1 అబ్రమ్స్ ట్యాంకులను అందజేసింది. ఇతర సామగ్రిని రాబోయే నెలల్లో పంపనున్నట్లు ఆస్ట్రేలియా రక్షణ మంత్రి రిచర్డ్ మార్లెస్ పేర్కొన్నారు.మాస్కో, కీవ్‌పై చేస్తున్నచట్ట విరుద్ధమైన, అనైతిక దండయాత్రకు వ్యతిరేకంగా తాము ఈ సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు.

# వాల్‌స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌కు పైలట్ల సంఘం లీగల్ నోటీసులు

## తప్పుడు కథనాల ప్రచారానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్




న్యూఢిల్లీ, జూలై 19: జూన్ 12న జరిగిన అహ్మదాబాద్ విమానం ప్రమాదంపై విదేశీ మీడియా తప్పుడు వార్తలపై ఇండియన్ పైలట్ల సంఘం (ఎఫ్ఐపి) అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌కు లీగల్ నోటీసులు పంపింది. తప్పుడు కథనాలు ప్రచారం చేసినందుకు రెండు సంస్థలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ఇండియన్ పైలట్ల సంఘం (ఎఫ్ఐపి) అధ్యక్షుడు ఎసి రంధవా మాట్లాడుతూ తాము చట్టపరమైన చర్యలు ప్రారంభించామన్నారు. ఆయా వార్తా కథనాలపై ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌కు నోటీసులు పంపినట్లు చెప్పారు. క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశామన్నారు. ఆ సంస్థలకు పంపిన మెయిల్‌లో ధ్రువీకరించని సమాచారంతో ప్రమాదంపై పదే పదే తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారంటూ తమకు తెలిసిందని పైలట్ల సంఘం పేర్కొంది. ఈ ప్రమాదం ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలిపింది. అధికారికంగా నిర్ధారణ లేకుండా ప్రమాదానికి గల కారణాలపై ఊహాగానాలు చేస్తూ మరణించిన పైలట్లదే తప్పు అని ఏ వార్తనైనా మీడియా సంస్థలు ప్రచారం చేయకూడదని పైలట్ల సంఘం పేర్కొంది.

ఊహాజనిత సమాచారంతో వార్తలు ప్రచురించడం బాధ్యతారహితమైన చర్య అని, మరణించిన పైలట్ల ప్రతిష్టకు తీవ్రమైన, కోలుకోలేని నష్టాన్ని కలిగించిందని ఆగ్రహం వ్యక్తం చేసింది. మృతి చెందిన పైలట్లతో పాటు ప్రయాణికుల కుటుంబాలు తీవ్రంగా ఆవేదనకు గురవుతున్నాయని పేర్కొన్నారు. ఈ నెల 17న ప్రచురించిన వార్తపై వెంటనే సమీక్షించి సవరించాలని రాయిటర్స్‌కు సూచించింది. 'పైలట్లదే కారణం' అన్న ఏ విషయాన్ని అయినా తొలగిస్తూ వివరణ ఇవ్వాలని పైలట్ల సంఘం రాయిటర్స్‌కు సూచించింది. ఈ విషయంలో స్పందించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని నోటీసుల్లో హెచ్చరించింది. ఎన్‌టిఎస్‌బి బోర్డు ప్రకటనపై పైలట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంధవా హర్షం వ్యక్తంచేశారు. యుఎస్ ఫెడరల్ ఏజెన్సీ అయిన నేషనల్ ట్రాన్స్ పోర్టేషన్ సేఫ్టీ బోర్డు (ఎన్‌టిఎస్‌బి) ఇటీవలి విమాన ప్రమాదం మీడియా కవరేజీని తీవ్రంగా తప్పుపట్టింది. ఎయిర్ ఇండియా 171 కూలడంపై వచ్చిన వార్తలన్నీ ఊహాజనితమైనవని ఎన్ఎస్‌బిటి ఛైర్ జెన్నిఫర్ హోమెండి పేర్కొ న్నారు. భారత దేశ ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదికను విడుదల చేసింది.

# మేడారం మాస్టర్‌ప్లాన్ వారం రోజుల్లో సిద్ధం

## సమ్మక్క సారలమ్మ జాతరపై మంత్రి సీతక్క సమీక్ష



**హైదరాబాద్, జూలై 19, ప్రభాతవార్త:** మేడారంలోని సమ్మక్క సారలమ్మ ఆలయం ఆధునీకరణ పనులపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. శనివారం రాష్ట్ర సచివాల యంలో అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. రాబోయే మేడారం జాతరకు సంపూర్ణ ఏర్పాట్లు చేసేందుకు సమావేశం అయినట్లు తెలిపారు. ఆదివాసిల సంప్రదాయాలను, పూజారుల ఆలోచ నలకు అనుగుణంగా మేడారం ఆధునీకరణ పనులు చేపట్టాలని సిఎం ఆదేశించినట్లు తెలిపారు. సిం ఆదేశానుసారం భక్తులకు సౌకర్యాలు కలిగించే విధంగా ఆలయ ప్రాంగ ణాన్ని ఆధునీకరణ చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. దేవా దాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వరంగల్ లో ఉన్న కారణంగా సమావేశానికి రాలేకపోయారని తెలిపారు. మంత్రి సురేఖ సూచన మేరకు మేడారం ఆధునీకరణ రాష్ట్రస్థాయి రెండో సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు. సమ్మక్క సారల మ్మల ప్రధాన గద్దెల్లో ఎలాంటి మార్పులు చేయకుండా పరిసరా లను భక్తుల ఆకాంక్షల మేరకు, పూజారుల ఆలోచనల మేరకు విశాలంగా తీర్చిదిద్దుతామన్నారు. పూజారుల ఆలోచనలు కనుగుణంగానే మేడారం మాస్టర్ ప్లాన్ ఉంటుందని, ఒక వారం రోజుల్లో గద్దెల చుట్టూ ఆధునీ కరణ పనులకు సంబంధించి ప్లాన్లు సిద్ధం చేస్తామన్నారు. పూజారుల ఆమోదంతో పనులు ప్రారంభిస్తామని, పనుల ప్రతి దశలో వారి అభిప్రాయాలను తీసుకొని ముందుకెళ్లాలని అధికారులకు సూచించారు. ఆధునీకరణ పనులకు సంబంధించి ప్లాన్లు సిద్ధం చేస్తామన్నారు. పూజారుల ఆమోదంతో పనులు ప్రారంభిస్తామని, పనుల ప్రతి దశలో వారి అభిప్రాయాలను తీసుకొని ముందుకెళ్లాలని అధికారులకు సూచించారు. వచ్చే జాతర లోపు చేయాల్సిన పనులను ముందస్తుగా చేపడుతామన్నారు.

భక్తులు పుణ్య స్నానాలు చేసే జంపన్న వాగు అభివృద్ధి కోసం ఐదు కోట్లు మంజూరు చేశామని అన్నారు. జంపన్నవాగు పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అత్యవసర సేవలు, భద్రత, వైద్య సిబ్బంది, పూజారులు, భక్తులు, మీడియా ప్రతినిధులకు మరిన్ని వస్తువులు కల్పించే విధంగా గుడి చుట్టూ ఏర్పాట్లు చేస్తామన్నారు. మేడారంలో బస చేసే భక్తులకు ఎలాంటి లోటు రాకుండా అన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. కుంభమేళాలో భక్తులకు వసతులు కల్పించిన ఏజెన్సీలను సంప్రదించి వారి సలహాలు తీసుకుంటామని వివరించారు.



# మట్టి పరీక్షలు, పశు పాలనపై శిక్షణ

## మొబైల్ వలస కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, జూలై 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎంపిక చేసిన ప్రాంతాల్లో రైతులకు మట్టి పరీక్షలు, సేంద్రీయ వ్యవసాయ విధానాలు, పశు పాలనపై వర్చువల్ శిక్షణ ఇవ్వాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సూచించారు. వలసదారులు, బడుగు, బలహీనవర్గాల సంక్షేమాభివృద్ధికి, జీవనోపాధి అవకాశాలను పెంచేందుకు మద్దతుగా హైదరాబాద్‌లో శనివారం మొబైల్ వసల సహాయ కేంద్రాన్ని ప్రారంభించారు. తదుపరి మాట్లాడుతూ ఈ మొబైల్ వలస సహాయ కేంద్రం ద్వారా నిజామాబాద్, నారాయణ్‌పేట్ జిల్లాల్లో వసల వెళుతున్న గ్రామీణ కుటుంబాలకు వలసకు ముందు, వచ్చిన తర్వాత వారి జీవన ప్రమాణాలు పెంచేందుకు అవసరమైన సమాచారం, మార్గదర్శకత, సేవలు అందించబడతాయని తెలిపారు. ఇదే సమయంలో ఈ వసల వాహనాన్ని పూర్తి స్థాయిలో వినియోగించి ఎంపిక చేసిన ప్రాంతాల్లోని రైతులకు మట్టి పరీక్షలతో పాటు, వ్యవసాయ, పశు సంవర్థక శాఖలకు సం బంధించిన వివిధ సేవలను అందించాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డైరక్టర్ డాక్టర్ గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్‌పాయిజన్ సమస్యలను పరిష్కరించాలి

## గురుకులాలను సిఎం సందర్శించాలి: ఎఐఎస్ఎఫ్

**హైదరాబాద్, జూలై 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగుతున్న వివిధ సంక్షేమ గురు కులాల్లో జరుగుతున్న ఫుడ్ ఫాయిజన్ సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఎఐఎస్ఎఫ్) డిమాండ్ చేసింది. గురు కులాల్లో అధికారుల పర్య వేక్షణ లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురుకులాలను సందర్శించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష ్మణ్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టల్ విద్యార్థులు సమస్యలతో సతమతమవుతున్నారని, నిత్యం రాష్రంలో ఏదో ఒకచోట ఫుడ్ పాయిజన్స్ అవుతున్నాయన్నారు. గత విద్యాసంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా వందలాది మంది విద్యార్థులు అస్వస్థతకు గురై పాముకాట్లతో, అనుమానాస్పదస్థితిలో కొందరు విద్యార్థులు మరణించగా.. ప్రభుత్వం ఎలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పినప్పటికీ మళ్లీ విద్యాసంవత్సరం ప్రారంభమైన గురుకులాల్లో ఫుడ్ పాయిజన్స్, విద్యార్థుల ఆత్మ హత్యలు ఆగడం లేదన్నారు. గురుకుల విద్యార్థుల పట్ల వారి సంక్షేమం పట్ల అధికారులు నిరక్ష్య వైఖరి వ్యవహరిస్తున్నారని, గురుకులాలు సంక్షేమ హాస్టల్లో ఫుడ్ పాయిజన్ గల కారణాలు గుర్తించాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలల పట్ల అధికారుల పర్యవేక్షణ లేదని విద్యార్థుల సంక్షేమంపై వారి దృష్టి లేకుండా పోతుందని, ప్రభుత్వం కేటాయించే నిధులు సక్రమంగా విద్యార్థుల సంక్షేమానికి ఉపయోగించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురుకుల పాఠశాలలను సందర్శించాలని.. సమస్యలను గుర్తిం చాలని, గురుకుల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్ష చేసి పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# రేవంత్ మగాడు కాబట్టే మిమ్మల్ని మట్టి కరిపించారు

## ఎఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్

**హైదరాబాద్, జూలై 19, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మొనగాడు, మగాడు కాబట్టే మిమ్మల్ని మట్టి కరిపించాడని ఎఐసిసి కార్యదర్శి ఎ.సంపత్ కుమార్ అన్నారు. గాంధీభవన్‌లో శనివారం మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా రాబోయే పదిపదిహేనేళ్లు ఉండాలని కొల్లాపూర్ ప్రజలు కోరుకున్నారని జనం చెప్పిన దాన్నే సిఎం సభలో చెప్పారని అన్నారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి ఉంటే తమ జిల్లా పెండింగ్ పనులు అవుతాయని సభకు వచ్చిన ప్రజలు భావిస్తున్నారని కెటిఆర్ మాటలు శ్రుతి మించు తున్నాయని సంపత్ తెలిపారు. రావుగారి రాసలీలలు, కల్వ కుంట్ల కథాకమిస్ట్, తారక్ తోడేలు అనే మూడు పుస్తకాలు ఉన్నాయనీ, ఆ పుస్తకాలలో ఒక పేజీ మాత్రమే చదివామని ఇంకా చాలా కథ ఉందని ఆయన వెల్లడించారు. కెటిఆర్ నీకంటే ఎక్కువ భాష మాట్లాడగలను.. నీవు తట్టుకోలేవని ఆయన అన్నారు. లోకేష్‌ను కలవలేదంటావ్ కలిస్తే తప్పేంటి అని నువ్వే అంటావ్ ఇంత పరస్పర విరుద్ధ వ్యాఖ్యలతో ప్రకటనలు చేయడాన్ని సంపత్ ఎద్దేవా చేశారు. సిఎంను ఉద్దేశించి మాట్లాడే పద్ధతి నేర్చుకో కేటీఆర్ అని ఆయన హితవు చెప్పారు.

# పశుసంవర్థక శాఖ గోపాలమిత్రలకు పెండింగ్ వేతనాలు విడుదల

**హైదరాబాద్, జూలై 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పశుసంవర్థక శాఖలో విధులు నిర్వహిస్తున్న గోపాలమిత్రలకు పెండింగ్ వేతనాలను విడుదల చేస్తూ రాష్ట్ర సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 1,484 మంది గోపాల మిత్రలకు ఆరు నెలల పెండింగ్ వేతనాలు కింద మొత్తం 9 కోట్ల రూపాయలను ఆర్థిక శాఖ విడుదల చేసింది. ఈ మేరకు దీనికి సంబంధించి ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా పెండింగ్ వేతన బకాయిలను విడుదల చేసినట్లు ఉత్తర్వులు జారీ చేశారు. కాగా గోపాలమిత్రలు గ్రామీణ ప్రాంతాల్లో పాడి రైతులకు మెరుగైన సేవలు అందించడంలో కృషి చేస్తున్నారు.

అంతేకాకుండా వ్యాక్సినేషన్ వంటి కీలక విధుల్లో సైతం ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. వేతనాల విడుదలతో వారి ఆర్థిక ఇబ్బందులు తీరి, సేవలు మరింత సమర్థవంతంగా అందించేందుకు ఊతం లభిస్తుందని ఈ సందర్భంగా గోపాలమిత్రలు ఆశాభావం వ్యక్తం చేశారు.

# అత్యధిక లోడ్ ఫ్యాక్టర్‌లో టాప్‌లో యాదాద్రి విద్యుత్ ప్లాంట్

**హైదరాబాద్, జూలై 19, ప్రభాతవార్త:** తెలంగాణలోని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ యూనిట్-1 రికార్డులు సృష్టిస్తున్నది. ప్రస్తుత 2025-26 అర్థిక సంవత్సరంలో అత్యధిక ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పీఎల్ఎఫ్)తో టాప్‌లో (77.56శాతం) నిలిచింది. తదుపరి 75.90శాతం పీఎల్ఎఫ్‌తో కాకతీయ థర్మల్ పవర్ స్టేషన్ యూనిట్-2 రెండోస్థానంలో, 71.37 శాతం ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్‌తో భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్-4 యూనిట్ మూడోస్థానం లో నిలిచాయి. విద్యుత్తు ప్లాంట్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్‌గా పిలుస్తారు.

రాష్ట్రంలో మొత్తం 12 థర్మల్‌ప్లాంట్లు ఉండగా, ప్రస్తుతం 10 యూనిట్లు నడుస్తున్నాయి. రెండు యూనిట్లు ఓవరాలింగ్(మరమ్మ తులు) జరుగుతు న్నాయి. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో మొత్తం 2 యూనిట్లుండగా, అందులో ప్రస్తుతం 800 మెగావాట్ల యూనిట్-2 అందుబాటులోకి వచ్చింది. మరో 800 మెగావాట్ల సామర్థం గల యూనిట్-1లో ఈ నెల 12న కమిషనింగ్ ఆఫ్ డేట్ (సీవోడీ) విజయవంతమైంది. 72 గంటలపాటు నిరంతరాయంగా నిర్వహించిన ఈ సీవోడీలో 800 మెగావాట్లకు 814 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి అయ్యింది. బాయిలర్ లైటప్, ట్రయల్స్, సీవోడీ వరకు యూనిట్1 అత్యధిక పీఎల్ఎఫ్‌ను నమోదు చేసింది.



# మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్‌లతో రాష్ట్ర స్వర్ణకారుల సహకార సంఘం భేటీ

**హైదరాబాద్, జూలై 19, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న స్వర్ణకారుల సంక్షేమానికి, స్వర్ణకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి స్వర కారులకు హామి ఇచ్చారు. రాష్ట్ర స్వర్ణకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వింజమూరి రాఘవాచారి ఆధ్వర్యంలో శనివారం మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామిలను వేరువేరుగా కలిసి స్వర్ణకారుల సమస్య లపై వినతిపత్రం అందజేశారు. త్వరలో సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి స్వర్ణకారుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడంతో పాటు స్వర్ణకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటుకు కృషి చేస్తామని స్వర్ణకారుల సంఘం ప్రతినిధులకు మంత్రులు హామి ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ స్వర్ణకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వింజమూరి రాఘవాచారి మాట్లాడుతూ..సాధ్యమైనంత త్వరగా స్థానిక సంస్థల ఎన్నికలలోపే స్వర్ణకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని మంత్రులకు విన్నవించినట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వర్ణకారులందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి పూర్తి మద్దతు ప్రకటించి అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తామన్నారు. మంత్రులనున కలిసి వారిలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వింజమూరి రాఘవాచారి, చేపూరి వెంకటస్వామి, రాష్ట్ర సలహాదారులు దుబ్బాక కిషన్ రావు తదితరులు ఉన్నారు.

# వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఇంటి ముందు, చుట్టుపక్కల నీరు నిల్వ ఉంచుకోవద్దు

## సీజనల్ వ్యాధుల నుంచి అప్రమత్తంగా ఉండాలి

## డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ రవీందర్‌నాయక్

**హైదరాబాద్, జూలై 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాబోయే 5 రోజుల పాటు తెలికపాటి నుంచి భారీ వర్షాలు పడనున్నాయని.. ముఖ్యంగా రాబోయే రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో వైద్య, ఆరోగ్య శాఖ ప్రజలను అప్రమత్తం చేసింది. వర్షాలు కురవనున్న నేపథ్యంలో ఇంటి ముందు, చుట్టు పక్కల ప్రాంతాల్లోనూ నీరు నిల్వకుండా చూసుకోవాలని డైరక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డైరక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్ శనివారం ఒక ప్రకటనలో ప్రజలకు సూచిం చారు. వర్షాలు పడే సమయంలో తక్కువ ఉష్ణోగ్రత, అధిక తేమకు దారితీయ వచ్చని.. దాంతో సీజనల్ వ్యాధులకు దారితీస్తుం దన్నారు. ప్రధానంగా నీరు, గాలి ద్వారా సంక్రమించే వ్యాధుల నుంచి రక్షణ కోసం, ఈ సీజన్‌లో ఆరోగ్యంగా ఉండటానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా రాకుండా ఉండటానికి దోమలను నివారించే చర్యలను తీసుకోవాలని రవీందర్ నాయక్ ప్రజలకు సూచించారు. ప్రధానంగా దోమతెరలను ఉపయోగించాలన్నారు. నీరు నిలిచిపోకుండా గృహ కాలువలను నిర్వహిం చాలని.. గృహ సెప్టిక్ ట్యాంకులను మెష్‌తో కప్పాలి. ఇంటి చుట్టూ నిలిచి ఉన్న నీటిని తొల గించడానికి ప్రతి శుక్రవారం డ్రై డే పాటిం చాలన్నారు. నీటి ద్వారా సంక్రమించే ఇన్ఫెక్షన్లను నివారించడానికి తీవ్రమైన గ్యాస్ట్రోఎంటెరిటిస్, కామెర్లు, టైఫాయిడ్ రాకుండా ఉండటానికి వేడిచేసిన నీటిని తాగాలని సూచించారు. తరచుగా హ్యాండ్ శానిటైజర్‌లను వాడాలని, ఇన్ఫెక్షన్ బారిన పడకుండా ఉండటానికి తుమ్మినప్పుడు లేదా దగ్గినప్పుడు చేతి రుమాలు వాడాలని సూచిం చారు. ఎవరికైనా జ్వరం, తలనొప్పి, గొంతు నొప్పి సంబంధిత ఫ్లూ వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు వెళ్లాలని పబ్లిక్ హెల్త్ డైరక్టర్ సూచించారు.

# కెటిఆర్.. నీ జీవితంలో సిఎం కావు!

## మమ్మల్ని రెచ్చగొడితే దాడులు తప్పవు

## మాజీ ఎమ్మెల్యే, మల్కాజిగిరి ఇన్‌చార్జి మైనంపల్లి




గాంధీభవన్‌లో శనివారం మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

**హైదరాబాద్, జూలై 19, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పదేళ్ల అరాచక పాలనపై ఓ బుక్ రాసి గడపగడపకు పంచుతా.. కెటిఆర్.. నీ జీవితంలో సిఎం కావు అని మాజీ ఎమ్మెల్యే, మల్కాజిగిరి ఇన్‌చార్జి మైనంపల్లి హన్మంతరావు హెచ్చరిం చారు. గాంధీభవన్‌లో శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కెటిఆర్ షాడో సిఎంగా వ్యవహరించి కెటిఆర్ ఇష్టారాజ్యంగా నరంలేని నాలుక మాదిరి అహం కారపూరిత మాటలు మాట్లాడు తున్నారని ఆరోపించారు. ఇంటింటికి ఉద్యోగం, దళిత ముఖ్యమంత్రి, మూడు ఎకరాల దళితులకు భూములు ఇస్తామని మోసపూరిత హామీలు ఇచ్చారని అన్నారు. డబుల్‌బెడ్ ఇళ్లు అంటూ కాలయాపన చేశారని విమర్శిం చారు. సిఎం రేవంత్ పెద్ద మనసుతో డబుల్ బెడ్ ఇళ్లు కట్టిన వాళ్ల కోసం తొమ్మిది వేల కోట్లు నిధులు కేటాయిం చారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్‌తో సినీ, ప్రజా ప్రతినిధుల కుటుంబాల్లో చిచ్చుపెట్టారని ఆరోపిం చారు. నా గన్‌మెన్ల, కుటుంబ సభ్యుల ఫోన్ ట్యాపింగ్ చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో లా అండ్ ఆర్డర్ బ్రహ్మాండంగా ఉందని కితాబు ఇచ్చుకున్నారు. బిఆర్ఎస్ హయంలో ఐఎఎస్, ఐపీఎస్‌ల జీవితాలను నాశనం చేశారని ఆరోపించారు. మీ హయాంలో కబ్జాపెట్టిన ప్రభుత్వ భూములను సందీప్ ఝా కలెక్టర్ కి సిరిసిల్ల లో మీ కార్యకర్తలు హ్యాండ్ ఓవర్ చేశారని ఆయన గుర్తుచేశారు. మమ్మల్ని రెచ్చగొడితే దాడులు చేస్తాం, తగ్గేది లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం దేనికైనా సిద్ధం గుర్తుపెట్టుకో కేటీఆర్, హరీశ్‌రావు.. అవసరమైతే ఇళ్లపై దాడులు చేస్తామని ఆయన హెచ్చరిక చేశారు. నవీన్ పట్నాయక్, బీహార్‌తో ఇతర రాష్ట్ర నాయకులను రాష్ట్రానికి పిలిచి మరీ బురదపూసి వదిలారని ఎద్దేవా చేశారు. సిరిసిల్ల ప్రజలు చెప్పుతో కొట్టే రోజులు వస్తాయి గుర్తుపెట్టుకో కెటిఆర్ అని హెచ్చరించారు. సోషల్ మీడియాను అడ్డం పెట్టుకొని విషప్రచారం చేయడమే కెటిఆర్ పని అని అన్నారు. రెడ్ బుక్ అంటున్నావ్ ఏం చేస్తావని కేటీఆర్ అని మైనం సవాల్ చేశారు. మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు హరి వర్ధన్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, సిదీర్ రెడ్డి నాయకులు బండి రమేష్, భూపతిరెడ్డి నర్సారెడ్డి, హరి కృష్ణ, చరణ్ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పులబాధతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆత్మహత్య



రమేష్ (ఫైల్)

**మేడ్చల్, జూలై 19. ప్రభాతవార్త:** తీవ్రమైన అప్పుల బాధ, రుణ దాతల వేధింపులతో ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆత్మహత్యకు పాల్పడిన విషాదఘటన మేడ్చల్‌లో చోటుచేసుకుంది. పోలీస్‌లు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ పట్టణానికి చెందిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యా యుడు కాముని రమేష్ శనివారం మేడ్చల్‌లోని ఓ లాడ్జిలో ఉరేసుకుని ప్రాణం తీసుకున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఆత్మహత్యకు ముందు రమేష్ ఒక సెల్ఫీ వీడియోను చిత్రీకరించినట్లు సమాచారం. ఈ వీడియోలో తన మరణానికి గల కారణాలను వివరిస్తూ, రుణదాతల వేధింపులపై తీవ్ర ఆరోపణలు చేశారు. 'అప్పులిచ్చిన వారి ఒత్తిడితో మెదక్‌లో ఉన్న సొంత బిల్డింగ్, ప్లాట్లు అమ్మి అప్పులు చెల్లించాను. అప్పులు చెల్లించిన కొందరు ఇంకా తీసుకున్న డబ్బుల కోసం వేధిస్తున్నారు. కోర్టులో చెక్స్ కేసులు వేసి ఇబ్బంది పెడుతు న్నారు. నా భార్య, పిల్లలను రోడ్డుకు ఈడ్చారు' అని రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. తన ఈ దుస్థితికి కారణమైన వారిని కఠినంగా శిక్షి ంచాలని ఆయన ముఖ్యమంత్రి, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌ను మెదక్ పోలీసులను వేడుకు న్నారు. ఈ సెల్ఫీ వీడియోను స్వాధీనం చేసుకున్న పోలీసులు, రమేష్ మరణానికి గల పూర్తి కారణాలపై దర్యాప్తు ప్రారంభిం చారు. ఈ ఘటనతో రమేష్ కుటుంబ సభ్యులతో పాటు, ఉపాధ్యాయ లోకం తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది. అప్పుల వేధింపుల సమస్య తీవ్రతను ఈ ఘటన మరోసారి కళ్లకుకట్టింది. రుణదాతల వేధింపులకు గురవుతున్న బాధితులకు తక్షణ న్యాయం అందించాలని, ఇటువంటి విషాద ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు కోరు తున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు పంచాయతీరాజ్ శాఖ ఏర్పాట్లు

**హైదరాబాద్, జూలై 19, ప్రభాతవార్త :** రాష్ట్రంలో స్థానిక సంసల ఎన్నికల నిర్వహణకు పంచాయతీ రాజ్ శాఖ ఏర్పాటు ముమ్మరం చేసింది. ఈ క్రమంలో అన్ని జిల్లాల్లో డీపీవోలకు పంచాయతీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ అత్యవసర ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల సామగ్రి సేకరణ, వాటి పనితీరుపై మండలాలు, గ్రామాల వారీగా తనిఖీలు చేసి నివేదిక అందించాలని కోరింది. అవసరమైనచోట కొత్తవి సమకూర్చేందుకు ఇండెంట్ పంపాలని స్పష్టం చేసింది. కాగా బిసి రిజర్వేషన్‌పై కారిటీ రాగానే నోటిఫికేషన్ విడుదల య్యే ఛాన్స్ ఉంది. కాగా, తెలంగాణలో సానిక సంసల ఎన్నికలకు హైకోర్టు ఆదేశించడంతో రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నాహాలు ముమ్మరం చేసింది. రెండు విడతలో సర్పంచ్ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అధికారులు సిద్ధమవుతున్నారు. ముం దుగా, ఎంపీటీసీ ఆ తర్వాత సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు సమాచారం.



# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో గెలుపు కాంగ్రెస్‌దే

## కాంగ్రెస్‌లో చేరిన జూబ్లీహిల్స్ వివిధ పార్టీ నేతలు

## పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, జూలై 19, ప్రభాతవార్త:** జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికను కాంగ్రెస్ కైవసం చేసుకోబోతుందని మంచి మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుస్తాడని టిపిసిసి అధ్య క్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ ధీమా వ్యక్తంచేశారు. గాంధీభవన్‌లో శుక్రవారం జూబ్లీహిల్స్ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసిన మురళిగౌడ్, మాజీ కార్పొరేటర్ సంజయ్‌గౌడ్‌తో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరి కండువా కప్పుకొన్నారు. కాంగ్రెస్ లోకి సాదరంగా ఆహ్వానించిన టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ఏ ఎన్నిక వచ్చినా ఇక నుండి బిఆర్ఎస్ ఉనికి ఉండదని కాంగ్రెస్ అభ్యర్థి మంచి మెజార్టీతో గెలు స్తుందని జోస్యం చెప్పారు. కెసిఆర్ కెటిఆర్, కవిత అబద్ధాలా డుతూ ప్రజలను మోసం చేశారని అన్నారు. బనకచర్ల విషయంలో హరీష్ రావు పచ్చి అపద్దాలు ఆడుతున్నారని ఆయన మండిపడ్డారు. హైదరాబాద్ ను ప్రపంచ పటంలో ఉంచేందుకు రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారు. ప్రజల ఆకాంక్షల మేరకే పాలన జరుగుతుందని అందుకే కాంగ్రెస్‌లో చేరికలు జరుగుతున్నవని ఆయ న చెప్పారు. రేవంత్‌రెడ్డి ప్రజాపాలనకు నిదర్శనమే ఈ రోజు కాంగ్రెస్ లో చేరికలని, భవిష్యత్‌లో జరుగబోయే ఉప ఎన్నికలలలో మంచి మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుస్తాపు అని ఆయన అన్నారు.

# తెలుగు కళలను కాపాడుతున్న ప్రవాసాంధ్రులనూ సత్కరించాలి

## కార్మిక ఉపాధి గనుల శాఖ మంత్రి వివేక్



పురస్కారగ్రహీతలతో మంత్రి వివేక్, నిత్యానందరావు, వ్యాసకృష్ణ, హనుమంతరావు, రామమూర్తి తదితరులు


**హైదరాబాద్ (నాంపల్లి), జూలై 19, ప్రభాతవార్త :** తెలుగు విశ్వవిద్యాలయం తెలుగుభాష, సాహి త్యం, లలితకళల అభ్యున్నతకి విశేష కృషిచేస్తున్న వారిని గుర్తించి వివిధ పురస్కారాలతో సత్కరిం చడం చాలా గొప్పపని అని, అయితే విదేశాల్లో ఉంటూ తెలుగు మాతృభాష, కళలు, సాహిత్యంపై మక్కువ కన బరుస్తూ తమవంతు అనితర కృషిసల్పుతున్న తెలుగు సంఘాలవారి కృషినీ గుర్తించి పురస్కారాలతో సత్కరించి ప్రోత్సహిం చాలని విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావుకు కార్మిక, ఉపాధి, కర్మాగారాలు, గనులశాఖ మంత్రి గడ్డం వివేక్ సూచించారు. తెలుగు విశ్వవిద్యాలయం విస్తరణ సేవావిభాగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి గడ్డం వివేక్ విశిష్ట అతిథులు ఉగాండలో నివసించే ప్రవాసాం ధ్రుడు వ్యాసకృష్ణ, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు, విస్తరణ సేవా విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ రింగు రామమూర్తి తదితరులతో కలిసి వివిధరంగాల 12 మంది ప్ర ముఖులను 2024 సంవత్సరానికి ప్రతిభా పుర స్కారాలను, పురస్కారంతోపాటు 20,116 నగ దు, శాలువాతో ఘనంగా సత్కరించారు. విశ్వ విద్యాలయ ప్రతిష్టాత్మక పురస్కారాలను అంద జేయడం వల్ల భావితరానికి స్ఫూర్తి కలుగుతుం దన్నారు. ప్రతీయేటా తెలుగు విశ్వ విద్యాలయం అంద జేస్తున్న వివిధ పురస్కారాల నగదు బహు మతిని పెంచడం కోసం 5లక్షల విరాళాన్ని సభా ముఖంగా ప్రకటించారు. ఆచార్య వెలుదండ నిత్యా నందరావు అధ్యక్షోపన్యాసంలో విశ్వవిద్యా లయ సువిశాల బాచుపల్లి ప్రాంగణంలో విద్యా ర్థులకు మరిన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయ డానికి కృషి చేస్తున్నట్లు, త్వరలో అధునాతన కళా వేదిక నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రతిభా పురస్కారగ్రహీతల్లో ఆయా విభాగాలకు చెందిన డా.యాకూబ్, డా.ఎం.ఎ. శ్రీనివాసన్, ఎల్. నరేందర్, భైరోజు చంద్రశేఖర్, డా. ఆర్.ప్రసన్నరాణి, డా. బి.రాధాసారంగపా ణి, కె.కైలాష్, దుప్పల్లి శ్రీరాములు, గజవెల్లి సమ్మ య్య, ఆముదాల మురళి, డా.పులిగడ్డ విజయ లక్ష్మి, పోల్కంపల్లి శాంతాదేవి ఉన్నారు.

# డ్రగ్ డిటాక్స్ చేసుకొని బ్లడ్ శాంపిల్స్ ఇస్తానంటున్న కెటిఆర్

## ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్

**హైదరాబాద్, జూలై 19,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కెటిఆర్ అమెరికాలో మూడనెలల్లో ఉండి డ్రగ్ డిటాక్స్ చేసుకొని విదేశాలకు వెళ్లొ చ్చిన తరువాత బ్లడ్ శాంపిల్స్ ఇస్తా అంటున్నాడని ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ ఆరోపించారు. శనివారం గాంధీభవన్ ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ కెటిఆర్ మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నాడని అన్నారు. కేదార్ కు మాకు ఎలాంటి సంబంధం లేదని కెటిఆర్ బుకాయించడం తగదని అన్నారు. కేదార్,అశ్విన్ లకు సంబంధించిన కంపెనీ కార్ మీ బామ్మర్ది రాజ్ పాకాల ఎలా వాడుతున్నాడని ఆయన ప్రశ్నించారు. మీ కుటుంబం ఫంక్షన్స్ కేదార్ ఆర్గనైజ్ చేశారని గుర్తుచేశారు. డ్రగ్స్ టెస్ట్ కి రావాలి అని సవాలు విసిరితే చాలా సార్లు కోర్టుకు వెళ్ళావ్ అన్నారు. కోర్టు తీర్పును కూడా వక్రీకరించావ్ అని ఆరోపించారు. కోర్టుకి క్షమాపణ చెప్పకపోతే కోర్టు తీర్పు ఉల్లంఘన కేసు నమోదు చేసేలా కేసు వేస్తానని హెచ్చరించారు. రక్తనమూనాలు ఇన్ని రోజులు ఎందుకు ఇవ్వడానికి ముందకు రాలేదని అనుమానం వ్యక్తం చేశారు

కేదార్‌తో ఎలాంటి సంబంధాలు లేకపోతే పూర్తి విచారణ చేయాలి అని ముఖ్యమంత్రికి లేఖ రాయాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ చేయలేదని అంటున్న కెటిఆర్ కెసిఆర్ లై డిటెక్టర్ టెస్ట్ చేయించుకోవాలని హితవు చెప్పారు. ఇక నుండి కెటిఆర్ ప్రవ ర్తన ఎలా ఉంటదో అలానే నాది ఉంటదని చెప్పారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నువ్వు వైస్‌ప్రెసిడెంట్‌గా నేను చర్చకు సిద్ధం అని ఆయన అన్నారు. ఎమ్మెల్సీగా నేను ఎమ్మెల్యేగా నేను ఏ చర్చకు అయినా సిద్ధమా అని సవాల్ విసిరారు.



హైదరాబాద్‌లో శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన భారత్ క్రికెట్ దిగ్గజం సయ్యద్ కిర్మాణి, చిత్రంలో మంత్రి వివేక్

## మరో నయీంలా వ్యవహరిస్తున్న మైనంపల్లి : దాసోజు శ్రవణ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై 19:** కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. మరో నయీం మాదిరి మైనంపల్లి వ్యవహరిస్తూ... బీఆర్ఎస్ కార్యకర్తలను భయాందోళనలకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్‌లో రౌడీయిజానికి అడ్డూ అదుపూ లేదని చెప్ప డానికి మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలే నిదర్శ నమని అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని శ్రవణ్ మండిపడ్డారు. ఇది రౌడీ పాలనా? లేక ప్రజాపాలనా? అనేది సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మైనంపల్లిలో మార్పు వస్తుందేమోనని ఇన్నాళ్లు ఎదురు చూశామని... కానీ ఆయనలో ఎలాంటి మార్పు రాలేదని అన్నారు. ఈరోజు గాంధీభవన్ లో మాట్లాడుతూ కేటీఆర్, బీఆర్ఎస్ పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని చెప్పారు.



వెంకటేశ్వర్‌రెడ్డిని అరెస్ట్ చేస్తున్న పోలీసులు

## ఉప్పల్ స్టేడియం ముందు టిడిసిఎ మెరుపు ధర్నా

**చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి సహా పలువురు అరెస్టు**

**హెచ్‌సిఎ పేరు తెలంగాణ క్రికెట్ సంఘంగా మార్చాలని డిమాండ్**

**హైదరాబాద్,జూలై 19,ప్రభాతవార్త:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)కు అనుబంధంగా జీహెచ్ఎంసీ పరిధిలో 200లకు పైగా క్లబ్‌లు ఉన్నట్టుగానే మిగిలిన తొమ్మిది జిల్లాల్లో 300 క్లబ్‌లకు సభ్యత్వం ఇవ్వాలని తెలంగాణ జిల్లాల క్రికెట్ సంఘం (టీడీసీఏ) అధ్యక్షుడు అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి కోరారు. శనివారం ఉప్పల్ స్టేడియం ముందు వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీసీఏ ప్రతినిధులు మెరుపు ధర్నా నిర్వహించారు. తెలంగాణ గ్రామీణ క్రికెటర్లకు జరుగుతున్న అన్యాయంపై ప్లకార్డులు పట్టుకుని శాంతియుతంగా నిరసన తెలిపారు. హెచ్‌సీఏ 87వ ఏజీఎం జరుగుతున్నందున కార్యవర్గ సభ్యులకు వినతి పత్రం ఇచ్చేందుకు అనుమతి ఇవ్వాల్సిందిగా కోరగా పోలీసులు నిరాకరించి, వెంకటేశ్వర్ రెడ్డి సహా టీడీసీఏ ప్రతినిధులను అరెస్టు చేసి మేడిపల్లి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఆతర్వాత స్టేషన్ బెయిల్‌పై వారిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తక్షణమే హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ పేరును తెలంగాణ క్రికెట్ సంఘంగా మార్చాలని డిమాండ్ చేశారు. జిల్లాల్లోనూ క్లబ్‌లు ఏర్పాటు చేయాలని కోరారు. లేదంటే హైదరాబాద్ మినహా మిగిలిన తొమ్మిది జిల్లాలకు కలిపి తెలంగాణ జిల్లాల క్రికెట్ సంఘం ఏర్పాటు చేయాలని కోరుతూ బీసీసీఐకి హెచ్‌సీఏ లేఖ రాయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిమ్మి బాబు, మల్లికార్జున్, శరత్, సుధీర్, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

## గందరగోళంగా ముగిసిన హెచ్‌సిఎ సర్వసభ్య సమావేశం

**అంబుడ్స్‌మన్‌గా రిటైర్డ్ జస్టిస్ సురేష్‌కుమార్ కైత్**

**ఎథిక్స్ ఆఫీసర్‌గా కె.సి.భాను ఎన్నిక**

**హైదరాబాద్,జూలై 19,ప్రభాతవార్త:** ఉప్పల్ స్టేడియంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ వార్షిక సమావేశం శనివారం గంరగోళం మధ్య ముగిసింది. ఈసమాశంలో అంబుడ్స్ మెన్‌గా జస్టిస్ సరేష్‌కుమార్ ఖైత్, హెచ్‌సిఏ ఎథిక్స్ ఆఫీసర్‌గా కెసిభానును ఎన్నుకురన్నారు. ఇటీవల ప్రెసిడెంట్‌గా ఉన్న జగన్మోహన్‌రావు అరెస్ట్ కావడంతో ఈసమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అయితే ఈసమావేశం పట్ల పలువురు క్లబ్‌సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. మీటింగ్ జరిగిన ఆరు నిమిషాల్లోనే ముగించారని మండి పడ్డారు. మెజార్టీ సభ్యులు ఆమోదం లేకుండానే ఎన్నిక నిర్వహించారని సభ్యుల అభిప్రాయాలను పట్టించుకోకుండానే తాత్కాలిక అధ్యక్షుడు దల్జిత్‌సింగ్ సమావేశాన్ని ముగించారని మండిపడ్డారు.

## ఆంధ్ర జలదోపిడీ క్లియరెన్స్‌కే ఇరు రాష్ట్రాల సిఎంల సమావేశం

**బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ**

**హైదరాబాద్, జూలై 19, ప్రభాతవార్త:** ఆంధ్ర జలదోపిడి క్లియరెన్స్ కే తెలంగాణ,ఏపీ ముఖ్యమంత్రుల సమావేశం జరిగిందని బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ ఆరోపించారు. బనకచర్ల సమస్య పరిష్కారానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఒక పక్క ప్రకటిస్తే మరోపక్క ఈ అంశంపై చర్చ జరిగిందని ఏపీ మంత్రి రామానాయుడు ప్రకటిస్తుంటే బనకచర్ల ఏజెండాలో లేదని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల ఆయన తన విస్మయాన్ని, అనుమానాన్ని వెల్లడించారు. శనివారం కాచిగూడ లోని అభినందన్ గ్రాండ్లో జరిగిన మీడియా సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణతో కలిసి ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి అసమర్థతతో కేంద్ర సంస్థలేవి క్లియరెన్స్ ఇవ్వని ప్రాజెక్టులకు క్లియరెన్స్ కై జరిగిన కుట్రపూరిత సీఎంల సమావేశమని ఆయన తెలిపారు. దేశంలో ఎక్కడైన వరద జలాలను నమ్ముకొని ప్రాజెక్టులకు అనుమతించిన సంఘటన ఉందా అని ప్రశ్నించారు. గోదావరి, కావేరి నదుల అనుసంధానం పేరిట తెలంగాణ నీటిని ఎట్టి పరిస్థితుల్లో వదులుకోమని..నదుల అనుసంధానమే జరిగితే అది గంగా, నర్మదా, గోదావరి, కృష్ణా, కావేరి నదుల అనుసంధానం జరగాలి తప్ప తెలంగాణకు ఉపయోగపడని గోదావరి, కావేరి నదుల అనుసంధానం మాకెందుకు అని ప్రశ్నించారు. వ్యవసాయం దండగ పేర సరిహద్దు రాష్ట్రాల గ్రామాల పేర గత ఆరు సంవత్సరాలుగా ఏ బహుళార్థక సాదక ప్రాజెక్టుకు అవకాశమివ్వని ఆంధ్ర పాలకులు ఈ రోజు సముంద్రంలోని నీటికై మా ప్రాజెక్టుల అనే కపట నాటకాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించమని హెచ్చరించారు. తెలంగాణ మీద ప్రేముంటే ఇదే చంద్రబాబు తెలంగాణ నీటి ప్రాజెక్టుల ప్రతిపాదనలపై ఎందుకు అభ్యంతర లేఖలు ఇచ్చారని ప్రశ్నించారు.

# రైల్వేకోచ్ ఫ్యాక్టరీ 40 యేళ్ల కల

**పివి కాలంలో మొదలై మోడీ కాలంలో పూర్తి**

**3వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**



**హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త:** కాజీపేట రైల్ కోచ్ ఫ్యాక్టరీలో జరుగుతున్న పనులను పరిశీలించిన కేంద్రమంత్రులు అశ్విని వైష్ణవ్, కిషన్ రెడ్డి పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు పరిశీలించారు.కాజీపేట రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ పనుల పర్యవేక్షణ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతువరంగల్ జిల్లా ప్రజల తరఫున, అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రజల తరఫున, ప్రధాని నరేంద్ర మోదీ గారికి, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు.సుమారు 40 ఏళ్లుగా వరంగల్ జిల్లాలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని ప్రజల డిమాండ్ గా ఉంది అన్నారు.ఎప్పుడో పీవీ కాలంలో అడిగితే ఇప్పుడు మోడీ ప్రభుత్వం లో పూర్తి కావస్తుంది అన్నారు. కాజీపేట రైల్వే మాన్యు ఫాక్చరింగ్ యూనిట్ పను లను పర్యవేక్షించేందుకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ విచ్చేశారు సంతోషం అని అన్నారు. మాజీ ప్రధాని పీవీ కూడా ఈ కోచ్ ఫ్యాక్టరీ కోసం ప్రయత్నాలు జరిగాయి ఇప్పుడు నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత, కాజీపేటలో రైల్వే ఇంజన్లు, కోచ్‌లు, వ్యాగన్ల తయారీకి పరిశ్రమ ఏర్పాటు చేయాలన్న నిర్ణయాన్ని తీసుకుని, మంజూరు చేశారు. అనంతరం ప్రధాని మోదీ స్వయంగా ఇక్కడికి వచ్చి భూమిపూజ చేశారని అన్నారు. ఈ యూనిట్ ద్వారా సుమారు 3 వేల మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు, అలాగే పరోక్షంగా వేలాది మందికి ఉపాధి లభిస్తాయి అని అన్నారు. నరేంద్ర మోదీ ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తారనడానికి ఇది మరో సాక్ష్యం అని తెలంగాణలో మొత్తం 40 రైల్వే స్టేషన్ల అభివృద్ధి జరుగుతోంది. వరంగల్ రైల్వే స్టేషన్ అభివృద్ధి కూడా అందులో భాగమే అన్నారు వరంగల్‌లో రింగ్‌రోడ్‌లో 50 శాతం పనులను కేంద్ర ప్రభుత్వం పూర్తిచేసింది. టెక్స్‌టైల్ ఇండస్ట్రీని మంజూరు చేసింది. వెయ్యి స్తంభాల గుడిలో మంటపాన్ని పునరుద్ధరించారని. అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు.

## మెట్రోరైల్ రెండోదశ సాధనపై ఎంపిలకు అవగాహన సదస్సు


**దిశానిర్దేశం చేసిన డిప్యూటీ సిఎం భట్టి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై 19:** మెట్రో రైల్ రెండో దశ సాధనకు తెలంగాణ రాష్ట్ర ఎంపీలకు పార్క్ హయత్ హోటల్‌లో రాష్ట్ర ప్రభుత్వం, మెట్రో రైల్ సంయుక్తంగా శనివారం సాయంత్రం అవగాహన సదస్సును నిర్వహించాయి. మెట్రో రైల్ రెండో దశ ప్రాజెక్టు సాధనపై ఈ సదస్సులో ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్‌కు వచ్చే రోజుల ట్రాఫిక్ అవసరాలు దృష్టిలో పెట్టుకొని ఫేజ్2 మెట్రోను రెండు కేటగిరీలుగా విస్తృత ప్రణాళికతో రూపొందిం చామని మంత్రి తెలిపారు. ఏ కేటగిరిలో 5 కారిడార్లు-76.4 కి.మీ, బి కేటగిరిలో3 కారిడార్లు, 86.1 కి.మీ మొత్తం 162.5కి.మీ. మెట్రో దశ భవిష్యత్‌ట్రాఫిక్ గణనీయమైన పరిష్కారం అని పేర్కొన్నారు. మెట్రో రైల్ రెండో దశ విస్తరణకు సంబంధించి కేంద్రం త్వరితగతిన అనుమతులు మంజూరు చేసేలా రాష్ట్రానికి చెందిన ఎంపీలు పార్టీలకు అతీతంగా కృషి చేయాలని మంత్రులు కోరారు. కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, కిరణ్ కుమార్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, రఘురామరెడ్డి, పోరిక బలరాం నాయక్, సురేష్ షెట్కర్, అనిల్ కుమార్ యాదవ్. బీజేపీ ఎంపీలు ఈటెల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రఘునందన్ రావు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి మెట్రో రెండో దశ ప్రాజెక్టు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎంపీలకు వివరించారు. ఈ ప్రాజెక్టు ఆవశ్యకత, ప్రణాళికలు, దాని వల్ల నగరానికి కలిగే ప్రయోజనాలను గురించి ఆయన క్షుణ్ణంగా వివరించారు. ఈ ప్రాజెక్టుకు కేంద్రం నుంచి అనుమతులు, నిధుల సమీకరణలో ఎంపీల సహకారం ఆవశ్యకతను నొక్కి చెప్పారు.

**వాల్‌స్ట్రీట్ జర్నల్‌పై 10 బిలియన్ డాలర్లకు**

## ట్రంప్ పరువునష్టం దావా

**న్యూయార్క్, జూలై 19:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌పై ఆ దేశానికి చెందిన వాల్ స్ట్రీట్ జర్నల్ పత్రిక తాజాగా ఓ కథనాన్ని రాసింది. ఫైనాన్షియర్ జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో ట్రంప్‌కు సంబంధాలు ఉన్నాయని, గతంలో ట్రంప్ అతనికి ఓ వ్యంగభరిత శృంగార లేఖను రాసినట్లు ఆ కథనంలో పత్రిక పేర్కొన్నది. అయితే ఆ లేఖా కథనాన్ని తప్పుపట్టని ట్రంప్ ఆ పత్రికపై చర్యలకు పూనుకున్నారు. వాల్ స్ట్రీట్ జర్నల్ పేరెంట్ కంపెనీ డౌ జోన్స్‌తో పాటు దాని ఓనర్ రూపర్ట్ ముర్డోక్ పై పరువునష్టం దావా వేశారు. సుమారు 10 బిలియన్ డాలర్ల పరువునష్టం కేసును ట్రంప్ ఫైల్ చేసినట్లు తెలుస్తోంది. ఎప్‌స్టీన్ 50వ బర్త్‌డే సందర్భంగా ట్రంప్ ఆ లేఖ రాసినట్లు ఆ కథనంలో తెలిపారు. దాంట్లో ట్రంప్ సంతకం కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. కానీ ఆ లేఖ అవాస్తవమని ట్రంప్ వెల్లడించారు. ఆ లేఖలో ఉన్న భాష, పదాలు తాను వాడేవి కాదన్నారు. వాల్ స్ట్రీట్ జర్నల్‌పై కేసు వేస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. జెఫ్రీ ఎప్‌స్టీన్‌పై అమెరికాలో చైల్డ్ సెక్స్ ట్రాఫికింగ్ కేసు నమోదు అయ్యింది. సెక్స్ క్రైంలో దోషిగా తేలిన అతన్ని జైలులో వేశారు. అయితే



మన్‌హట్టన్ జైలులో శిక్ష అనుభవిస్తున్న అతను 2019లో ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. ఎప్‌స్టీన్ కు సబంధించిన అన్ని అంశాలు బహిర్గతం చేయాలని ఇటీవల అమెరికా న్యాయ శాఖ ఆదేశాలు ఇవ్వడంతో తాజా వివాదం మళ్లీ రాజుకున్నది.

## ఆల్ఫాజోలం అక్రమ రవాణా అరికట్టడంలో ఎక్సైజ్ శాఖ విఫలం

**హైదరాబాద్, జూలై 18, ప్రభాతవార్త:** కల్లు కల్తీని అడ్డుకోవడంలో ఎక్సైజ్ శాఖ విఫలమైనట్టు చర్చ జరుగుతున్నది. కల్తీ కల్లు తాగి పలువురు మణించినా.. ఇప్పటికీ మృతుల సంఖ్యను ప్రకటించకపోవడం అనేక అనుమానాలకు అవకాశం ఇస్తోంది. అంతేకాకుండా ఈ ఘటనకు బాధ్యులను చేస్తూ ఒక సీఐను సస్పెన్షన్ చేసి. అధికారికంగా ప్రకటించకపోవడం చర్చనీయాంశంగా మారింది.మరోవైపు కల్లును కల్తీ చేయడానికి వినియోగించే అల్ప్రాజోలంను అడ్డుకోలేకపోతున్నారనే విమర్శలు వస్తున్నాయి. కల్తీ చేయడానికి ముఖ్యంగా అల్ప్రాజోలంను వాడుతారు. ఈ ఆల్ఫాజోలం ఇప్పుడు ట్యాబ్లెట్ల రూపంలో కూడా లభిస్తున్నది. దీని తయారీకి ముడి సరుకును ఢిల్లీ, కర్ణాటక, ఒడిశా, ఏపీ రాష్ట్రాలనుంచి దిగుమతి చేసుకుంటున్నారు. అయితే ఆల్ఫాజోలం రవాణాను ఎక్సైజ్ శాఖ చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నదనే ఆరోపణలు సైతం వస్తున్నాయి. అందుకే కల్లు కల్తీని అడ్డుకోలేకపోతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. బాలానగర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో జరిగిన కల్తీ కల్లు ఘటనలో ఇప్పటి వరకు సుమారు 9 మంది మరణించినట్లు తెలిసింది. అయితే ఈ ఘటనలో ఎవరూ చనిపోలేదని, 28 మంది అస్వస్థతకు గురయ్యారని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం జులై 9న పత్రికా ప్రకటన విడుదల చేశారు.

బాధితులను నిమ్స్ లో పరామర్శించినట్లు వెల్లడించారు. కానీ అప్పటికే ఆరుగురు మరణించినట్లు మరణించిన వారి బంధువులు తెలిపారు.అసలు కల్తీ కల్లు ఘటనలో ఇప్పటి వరకు ఎందరు మృతి చెందారు? ఎంత మంది అస్వస్థతకు గురయ్యారు? అనే స్పష్టత ఎక్సైజ్ శాఖ వద్ద కనిపించడం లేదు.కూకట్ పల్లి ఘటన తర్వాత కుత్బుల్లాపూర్‌లో సైతం మరో ఘటన చోటుచేసుకున్నది. కల్తీ కల్లు సేవించి ఇద్దరు అస్వస్థతకు గురయ్యారు. మరోవైపు కల్తీ కల్లు ఘటనకు బాధ్యులను చేస్తూ ఎక్సైజ్ శాఖ కూటపల్లి ఎస్ హెచ్ వోను సస్పెండ్ చేసినట్లు చెబుతున్నారు. అయితే దీనికిసంబంధించి ఉన్నతాధికారులు నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన విడుదల చేయకపోవడం గమనార్హం.కల్తీ కల్లు ఘటన తర్వాత కల్లు డిపోలపై ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. అరెస్టులు చేశారు. అయితే కల్తీ కల్లు ఘటనపై ఇప్పటి వరకు మీడియా సమావేశం మాత్రం నిర్వహించలేదు. ఘటనకు గల కారణాలు బహిరంగంగా వెల్లడించలేదు. మరణించిన కుటంబాలకు ఎక్సయిజ్ శాఖ తరపున న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన దాఖలాలు సైతం లేవు.

## చందునాయక్ హత్య కేసులో ఐదుగురు నిందితుల అరెస్టు, రిమాండ్

**పరారీలో మరొకరు**

**భూవివాదాలు, అక్రమ సంబంధం అనుమాన నేపథ్యంలోనే హత్య**

**హైదరాబాద్ (మలక్‌పేట), జూలై 19, ప్రభాతవార్త :** భూ తగాదాలు, పాత కక్షల నేపథ్యంలో పార్కులో వాకింగ్ చేసి ఇంటికి వెళుతున్న సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చందూ నాయక్‌ను అందరు చూస్తుండగానే కారులో వచ్చిన ఆరుగురు దుండగులు కళ్ళల్లో కారం కొట్టి,తుపాకులతో కాల్పులు జరిపి హతమార్చిన ఘటన విదితమే... ఈ సంఘటన తీవ్ర కలకలం సృష్టించింది. చందు నాయక్ హత్య కేసు ను పోలీసులు ఛేదించారు.హత్య కు పాల్పడిన హంతకులు 5మందిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్ వెల్లడించారు. శనివారం సాయంత్రం సైదాబాద్ పోలీస్ లో సౌత్ ఈస్ట్ జోన్ టాస్కోర్స్ అడిషనల్ డీసీపీ అందే శ్రీనివాస్ రావు, లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీసీపీ శ్రీకాంత్, మలక్ పేట ఏసీపీ సుబ్బరామిరెడ్డి, సైదాబాద్ ఏసీపీ సోమా వెంకటరెడ్డి, మలక్ పేట్ ఇన్ స్పెక్టర్ పిడమర్తి నరేష్ లతో కలసి సౌత్ ఈస్ట్ డీసీపీ చైతన్య కుమార్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి చందూ నాయక్ మర్డర్ వివరాలు వెల్లడించారు. ఈ నెల 15 మంగళవారం ఉదయం 7:20 నిమిషాల సమయంలో ముసారాంబాగ్ శాలివాహన నగర్ పార్క్ వద్ద వాకింగ్ చేస్తున్న సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కేతావత్ చందు నాయక్ (రాథోడ్) (48)ను ఓ స్విఫ్ట్‌కారులో వచ్చిన ఆరు గురు నిందితులు చందూనాయక్ కళ్లలో కారం కొట్టి,తుపాకులతో కాల్పులు జరిపి హతమార్చి పరారయ్యారు. నాగర్‌కర్నూలు జిల్లా బల్మూరు మండలం నర్సాయిపల్లి తాండకు చెందిన కేతావత్ చందు నాయక్ (రాథోడ్)సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా చేశారు. ఆయనకు భార్య నారీబాయి, కుమారుడు సిద్ధూ, కూతురు సింధూ ఉన్నారు. చందూనాయక్ భార్య నారీబాయి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, లా అండ్ ఆర్డర్, టాస్కోర్స్ పోలీసు బృందాలు,5 సాంకేతిక పోలీస్ బృందాలు ఏర్పాటు చేసి హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ పర్యవేక్షణలో సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్, అడిషనల్ డీసీపీ శ్రీకాంత్, టాస్క్ పోర్స్ డీసీపీ అందే శ్రీనివాస్ రావు, మలక్ పేట ఏసీపీ లు సుబ్బరామిరెడ్డి, సోమ వెంకటరెడ్డి, మలక్ పేట ఇన్ స్పెక్టర్ పెడమర్తి నరేష్ లు కేసు ను దర్యాప్తు చేశారు. హత్య అనంతరం నిందితులు రెంట్ కార్ ను అప్పగించి తలో దిక్కు పరిపోగా సీసీ కెమెరాలు,మొబైల్ టవర్ లోకేషన్ ఆధారంగా ఈ నెల 18న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు కావాలిలో అర్జున జ్ఞాన ప్రకాశ్, రాం బాబులను అదుపులోకి తీసుకుని విచారణ చేయగా తాము పలు దోపిడీలు, దొంగ తనాలు చేసినట్లు అంగీకరించారు. అయితే వీరి వద్ద పెద్ద మొత్తంలో బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకుని, వీరితో పాటు చందునాయక్ హత్య నిందితులు రాజేశ్, ప్రశాంత్, ఏడు కొండ లును 1న జనగామ వద్ద అదుపులోకి తీసుకు న్నామని డీసీపీ చైతన్య కుమార్ తెలిపారు.వీరి వద్ద 2 తుపాకులు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించామన్నారు మరో నిందితుడు శ్రీను నాగరాజు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. చందూనాయక్ హత్యను ఛేదించిన పోలీసులను హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్ అభినందించి, పోలీస్ బృందాలకు 2లక్షల రూపాయల రివార్డులు ప్రకటించారని డీసీపీ చైతన్య కుమార్ తెలిపారు.

**పోలీస్‌స్టేషన్ ముందు మృతుని కుటుంబసభ్యుల నిరసన**

చందూనాయక్ హంతకులను తరలిస్తున్న పోలీసు వాహనాలను సైదాబాద్ పిఎస్ వద్దకు పెద్ద ఎత్తునచేరుకున్న సీపీఐ కార్యకర్తలు, చందు నాయక్ బంధువులు, కుటుంబ సభ్యులు అడ్డు కుని నిరసన వ్యక్తంచేశారు. దీంతో సైదాబాద్ పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. భారీగా పోలీసులు బలగాలు మోహరించి ఆందోళన చేపట్టినవారితో నిందితులకు కఠిన శిక్షలు వేయిస్తామని నచ్చచెప్పి వాహనాలు తరలించారు. డీసీపీను కలిసిన మృతుడి భార్య నారిబాయి, కుమా రుడు సిద్ధూ, కుమార్తె సింధు బంధుమిత్రులు ఈ హత్యకు రవీంద్రచారి, యాదిరెడ్డి కూడా ఉన్నారని, వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.




వివరాలను వెల్లడిస్తున్న డిసిపి చైతన్యకుమార్, చిత్రంలో అడిషనల్ డిసిపి లు అందె శ్రీనివాసరావు, శ్రీకాంత్ తదితరులు

## జూరాలకు 1,14,000 ఇన్‌ఫ్లో

**23 గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదల**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 19, ప్రభాతవార్త:** జూరాల డ్యామ్‌కు వరద ప్రవాహం పెరుగుతున్నది. కర్ణాటక నుంచి భారీగా వరద ప్రవాహం నమోదు కావడంతో శుక్రవారం మళ్లీ గేట్లు ఎత్తారు. శనివారం జలాశయానికి 1,14,000క్యూసెక్కుల ఇన్ ఫ్లో నమోదైంది. జూరాల పూర్తి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం జూరాలలో 3.572 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. పవర్ హౌస్‌కు 28,505 క్యూసెక్కులు, స్పిల్ వే ద్వారా 89,378 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అదేవిధంగా బీమా లిఫ్టు -1కు 650 క్యూసెక్కులు, కోయిల్ సాగర్ లిఫ్ట్ కు 315 క్యూసెక్కులు, ఆర్డీఎస్ కెనాల్‌కు 150 క్యూసెక్కులు, ఎడమ కాలువకు 1030 క్యూసెక్కులు, కుడి కాలువకు 600 క్యూసెక్కులు, సమాంతర కాలువకు 700 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల నుంచి 1,21,994 క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదయింది.

## వ్యవసాయ శాఖకు 2 వేల గజాలు ఇచ్చిన చైర్మన్ కోదండరెడ్డి

**హైదరాబాద్, జూలై 19, ప్రభాతవార్త:** యాచారం మండల కేంద్రంలోని 2 వేల గజాల భూమిని వ్యవసాయ శాఖకు కేటాయిస్తున్నట్లు రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావును కలిసి సదరు భూమితో పాటు, అందులో నిర్మించిన భవనానికి సంబంధించిన పత్రాలను అందచేశారు. ఈ భూమి విలువ దాదాపు 4 కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా. ఈ భూమిని వ్యవసాయ శాఖకు రాసిస్తే రైతులకు మరింత మేలు జరుగుతుందని భావించినట్లు ఈ సందర్భంగా కోదండరెడ్డి తెలిపారు.



శనివారం తిరుమలలో కపిలేశ్వర ఆలయాన్ని శుభ్రం చేస్తున్న ఎపి సిఎం చంద్రబాబు

## హైదరాబాద్‌లో నకిలీ కాల్‌సెంటర్ గుట్టురట్టు

**నిర్వాహకులను అరెస్ట్ చేసిన సైబరాబాద్ ఎస్ఒటి**

**హైదరాబాద్, జూలై 19, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో ఓ నకిలీకాల్ సెంటర్‌పై శనివారం ఎస్వోటీ పోలీసులు దాడి చేశారు. ఆర్థికలావాదేవీలపై అమాయకులకు కాల్స్ చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారని గుర్తించారు. దీంతో 9మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నగరంలోని బాచుపల్లిలో ఓ విల్లాను అద్దెకు తీసుకొని కాల్‌సెంటర్ ఏర్పాటుచేసి పలువురిని ఉద్యోగులుగా నియమించుకున్నారు. వివిధ బ్యాంకుల క్రెడిట్‌కార్డులకు సంబందించిన కాల్‌సెంటర్‌గా నమ్మిస్తూ కలాపాలు సాగిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు సైబారాబాద్ ఎస్వోటీ పోలీసులు నిఘాపెట్టి మోసాలను వెలుగులోకి తెచ్చారు. నిందితులు డానిష్‌ఆలం, ఎండీ సాహెబ్‌అలీ, అమన్‌హాలం, ఇష్తియాక్ అహ్మద్ తదితరులను అదుపులోకి తీసుకోగా మరికొంతమంది పరారీలో ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. వారిని త్వరలో పట్టుకుంటామని వివరించారు. నిందితుల నుంచి 22 మొబైల్‌ఫోన్లు, 10ల్యాప్‌టాప్‌లు తదితరవాటిని స్వాధీనం చేసుకున్నారు.

## హెచ్‌సిఎ గోల్‌మాల్ కేసులో కొనసాగుతున్న నిందితుల కస్టడీ విచారణ

**మూడో రోజున ముగ్గురు నిందితులను ఉప్పల్ స్టేడియంలో విచారించిన అధికారులు**

**ఇంకా పరారీలోనే కోశాధికారి దేవరాజ్**

**హైదరాబాద్, జూలై 19, ప్రభాతవార్త:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఏ) నిధుల గోల్‌మాల్ కేసులో అరెస్టయిన అధ్యక్షుడు జగన్‌మోహన్ రావుతో పాటు కోశాధికారి శ్రీనివాసరావు, సీఈఓ సునీల్, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ కార్యదర్శి రాజేందర్ యాదవ్, అధ్యక్షురాలు కవితల సిఐడి కస్టడీ విచా రణ మూడవ రోజూ కొనసాగింది. ఈ నెల తొమ్మిదవ తేదీన వీరిని సిఐడి అధికారులు అరెస్టు చేయడం తెలిసిందే. హెచ్‌సిఏలో అక్రమాలపై తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ పోరాటంతో పాటు గత ఐపిఎల్ సీజన్‌లో సన్‌రైజర్స్ జట్టును టికెట్ల కోసం బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడినట్లు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తేల్చడం కూడా ఈ అరెస్టులకు దారితీయడం విదితమే. ఓవైపు సిఐడి అధికారులు హెచ్‌సిఏ అక్రమాలపై విచారణ చేస్తుండగా మరోవైపు కేంద్ర దర్యాప్తు సంస్థ (ఈడీ) రంగంలో దిగి నేరుగా విచారణ చేబట్టడం సంచలనం రేపింది. ఐదుగురు నిందితులను సిఐడి అధికారులు గు రువారం నుంచి విచారిస్తుండగా ఇది శనివారం నాటికి మూడవ రోజుకు చేరింది. బిసిసిఐ నుంచి అందిన కోట్లాది రూపాయల నిధులను హెచ్‌సిఏ పక్కదారి పట్టించి, సొంత అవసరాలకు వాడుకుందని సిఐడి విచారణలో తేలింది. దీంతో పాటు ఉప్పల్ స్టేడియంలో జరిగిన కోట్లాది రూపాయల పనులలో భారీగా అక్రమాలు జరిగాయని, హెచ్‌సిఏ అధ్యక్షుడుగా జగన్‌మోహన్ రావు ఎన్నికే అక్రమమని సిఐడి తేల్చింది.

మాజీ మంత్రి కృష్ణా యాదవ్ నెలకొల్పిన గౌలిగుడ క్రికెట్ క్లబ్‌ను ఆయనకు తెలియకుండా సంతకం ఫోర్జరీ చేసి శ్రీచక్ర క్రికెట్ క్లబ్ పేరిట ఓ క్ల బ్‌ను తన వారిచేత తప్పుడు పత్రాలతో జగన్‌మోహన్‌రావు ఏర్పాటు చేసినట్లు సిఐడి విచారణలో తేలిన మొదటి అంశం. హెచ్‌సిఏ అధ్యక్షుడుగా జగన్‌మోహన్ రావు ఎన్నిక అక్రమమని ప్రత్యర్థులు వాదిస్తుండగా ఇందుకు ఇదో ఉదాహరణగా మారింది. తాను హెచ్‌సిఏ అధ్యక్షుడుగా గెలుపొందాక కీలక పదవుల్లో తన వారి నే నియమించి కోట్లాది రూపాయల అక్రమాలకు తెరలేపినట్లు సిఐడి విచారణలో తేలింది.

ఈ క్రమంలో నిందితులను కస్టడీకి తీసుకుని విచారిస్తున్న సిఐడి అధికారులు శనివారం నాడు ముగ్గురిని ఉప్పల్ స్టేడియంకు తీసుకువెళ్లి స్టేడియంలో చేబట్టిన నాసీకరం పనులపై లెక్కలు తీసినట్లు తెలిసింది. దీంతోపాటు ఉప్పల్ స్టేడియం పరిపాలన కార్యాలయంలో వున్న పత్రాలను పరిశీలించారు. ఇందులో భారీగా అక్రమాలు వున్నట్లు సిఐడి అధి కారులు నిర్ధారించినట్లు తెలిసింది.

## హాస్టల్ తెరవాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు రోడ్డుపై బైఠాయింపు

**హైదరాబాద్ (సైఫాబాద్), జూలై 19. ప్రభాతవార్త:** బషీర్‌బాగ్‌లోని నిజాంకళాశాలకు చెందిన ఆనేక మంది విద్యార్థులు హాస్టల్ తెరిపించాలని డిమాండ్ చేస్తూ శనివారం కళాశాల ఎదుట రోడ్డుమీద బైఠాయించారు. తొలుత విద్యార్థులు కళాశాల ప్రిన్సిపల్ వద్దకు వెళ్ళి హాస్టల్‌ను తెరిపించాలని విజ్ఞప్తి చేశారు. కాని ప్రిన్సిపల్ ఆగస్టు నెలలో తెరిపిస్తామని సమాధానం చెప్పడంతో విద్యార్థులు ప్రిన్సిపల్ ఛాంబర్ ఎదుట కొంత సేపు ధర్నా నిర్వహించారు. అనంతరం కళాశాల ఎదురుగా ఉన్న రోడ్డు మీద బైఠాయించి ప్రిన్సిపల్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్రంగా అంతరాయి ఏర్పడింది. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ నిజాం కళాశాలలో తరగతులు ప్రారంభమైనప్పటికి విద్యార్థులకు హాస్టల్ తెరవకుండా ప్రిన్సిపల్ రకరకాల మాటలతో కాలయాపన చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే విద్యార్థులు ఫీజులు చెల్లించడం జరిగిందని కాని హాస్టల్‌ను ప్రారం భించలేదని ఆరోపించారు. అనంతరం పోలీసు అధికారులు రంగ ప్రవేశం చేసి కళాశాల ప్రిన్సిపల్‌లో చర్చలు జరపడం జరిగింది. ప్రిన్సిపల్ ఈ నెల 20వ తేదీ నుంచి అమ్మాయిలకు, 22వ తేదీ నుంచి అబ్బాయిలకు హాస్టల్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళనను విరమించారు.

# హృదయాల్లో నిలిచిపోయే మూవీ 'హరి హర వీరమల్లు'

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం హరి హర వీరమల్లు. ధర్మం కోసం పోరాడే యోధుడి పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్నారు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం.రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఎ.దయాకర్ రావు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ పీరియాడికల్ డ్రామాకు ఎ.ఎం.జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. నిధి అగర్వాల్, బాబీ డియోల్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. జూలై 24న విడుదల కానున్న హరి హర వీరమల్లు సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. జూలై 21న హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించబోతున్నారు. అలాగే తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన లెజండరీ నిర్మాత ఎ.ఎం. రత్నం.. సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

**హరి హర వీరమల్లు సినిమా ఎలా ఉండబోతుంది?**

17వ శతాబ్దం నేపథ్యంలో జరిగే కథ ఇది. బయట ప్రచారం జరుగుతున్నట్టుగా ఇది నిజ జీవిత కథ కాదు. ఓ కల్పిత పాత్రను తీసుకొని, దాని చుట్టూ కథ అల్లుకోవడం జరిగింది. హరి హర వీరమల్లు పేరు పెట్టడానికి కారణం ఏంటంటే.. హరి హర అంటే విష్ణువు, శివుడు కలయిక. అలాగే వీరుడిని సూచించేలా వీరమల్లు అని పెట్టాము.

**హరి హర వీరమల్లు ప్రయాణం గురించి చెప్పండి?**

నేను భారతీయుడు సహా ఎన్నో భారీ చిత్రాలను నిర్మించాను. అయితే నా సినీ జీవితంలో ఇంత సుదీర్ఘ ప్రయాణం చేసిన సినిమా ఇదే. దానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. అయితే ఇది పవన్ కళ్యాణ్ డేట్స్ ఇచ్చినంత మాత్రాన వెంటనే పూర్తి చేయగలిగే సాధారణ చిత్రం కాదు. అత్యంత భారీ చిత్రం. సెట్స్, గ్రాఫిక్స్‌తో ముడిపడిన చారిత్రక కథ. అందుకే ఆలస్యమైంది. అయితే ట్రైలర్‌తో అందరి అనుమానాలు పటాపంచలు అయ్యాయి. నేను నిర్మించిన సినిమాల్లో 90 శాతానికి పైగా విజయం సాధించాయి. ఆ అనుభవంతో చెప్తున్నాను.. హరి హర వీరమల్లు ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది.


నిర్మాత ఎ.ఎం. రత్నం

**సినిమాని రెండు భాగాలుగా తెరకెక్కించాలని ముందే అనుకున్నారా?**

మొదట రెండు భాగాలని అనుకోలేదు. సినిమా అనేది వినోదంతో పాటు, సందేశాన్ని అందించాలనేది నా భావన. నేను రూపొందించిన ఎక్కువ శాతం సినిమాలు అలాగే ఉంటాయి. వీరమల్లు అనేది చారిత్రక నేపథ్యమున్న కథ. ఇలాంటి గొప్ప కథలో సందేశం ఉంటే.. ఎక్కువమందికి చేరువ అవుతుందని భావించాము. అలా చర్చల్లో కథస్పాన్ పెరిగింది.

**తెలుగు రాష్ట్రాల్లో ప్రీమియర్స్ వేస్తున్నారా?**

జూలై 24 తెల్లవారుజాము నుంచి షోలు వేయాలని మేము భావించాము. కానీ అభిమానులు ముందురోజు రాత్రి నుంచే షోలు వేయాలని కోరుతున్నారు.

**పవన్ కళ్యాణ్‌తో మీ అనుబంధం గురించి?**

ఖుషి, బంగారం తర్వాత పవన్ కళ్యాణ్‌తో చేసిన మూడో చిత్రమిది. పేరుకి మూడు సినిమాలే కానీ.. మా మధ్య 25 సంవత్సరాల అనుబంధం ఉంది. పవన్ కళ్యాణ్‌ని దగ్గర నుంచి చూసిన వ్యక్తిగా.. ఓ నటుడిగా కంటే కూడా మంచి ఆశయాలున్న మనిషిగా ఆయన నాకు ఎక్కువ ఇష్టం. ఖుషి సమయంలో ఆయన ఆలోచన విధానం చూసి ఆశ్చర్య పోయాను. అది ప్రేమ కథా చిత్రం అయినప్పటికీ.. ఓ సన్నివేశంలో రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, లాలా లజపత్ రాయ్ వంటి గొప్ప వ్యక్తుల పేర్లు చెప్పారు.

# 'రాజు గాని సవాల్' ట్రైలర్ లాంచ్


లెలిజాల రవీందర్, రితికా చక్రవర్తి హీరో హీరోయిన్‌లుగా నటిస్తున్న సినిమా రాజు గాని సవాల్. ఈ చిత్రాన్ని లెలిజాల కమల ప్రజాపతి సమర్పణలో, ఎల్ ఆర్ ప్రొడక్షన్ బ్యానర్‌పై లెలిజాల రవీందర్ నిర్మిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా రక్షా బంధన్ పండుగ సందర్భంగా ఆగస్టు 8న శ్రీ లక్ష్మి పిక్చర్స్ ద్వారా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. రాజు గాని సవాల్ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో హీరోయిన్స్ డింపుల్ హయతి, రాశీ సింగ్, తెలుగు ఫిలిం ఛాంబర్ అధ్యక్షులు భరత్ భూషణ్, ప్రొడ్యూసర్స్ దామోదర ప్రసాద్, గీత రచయిత గోరటి వెంకన్న, నటుడు డా.భద్రం, ప్రసన్న కుమార్, తుమ్మలపల్లి రామసత్యనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరోయిన్ డింపుల్ హయతి మాట్లాడుతూ, రాజు గాని సవాల్ మూవీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు గెస్ట్‌గా రావడం హ్యాపీగా ఉంది. ఈ మూవీ ట్రైలర్, సాంగ్స్ చాలా బాగున్నాయి. నేను కెరీర్ ప్రారంభించిన కొత్తలో కలిసిన సినిమా మీద ప్రేమ ఉన్న ముగ్గురు వ్యక్తులు బాపిరాజు, సునీల్ కుమార్ రెడ్డి, రవీందర్ రెడ్డి. ఈ అమ్మాయి బాగుంటుందని నాకు మొదటి సినిమా అవకాశం ఇచ్చారు ఈ ముగ్గురు. రాజు గాని సవాల్ మూవీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు మీరు వస్తారా అని బాపిరాజు అడిగినప్పుడు తప్పకుండా వస్తా సార్ అని చెప్పాను. బాపిరాజు సినిమాను సినిమాను రూపొందించడమే కాదు ప్రేక్షకుల దగ్గరకు రీచ్ అయ్యేలా చేస్తారు. రాజు గాని సవాల్ సినిమా సినిమా టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. ఈ మూవీ రిలీజ్ కోసం నేనూ ఎదురుచూస్తున్నానన్నారు. అతిథిగా వచ్చిన ప్రముఖ నిర్మాత దామోదర ప్రసాద్ మాట్లాడుతూ, ఈ మధ్యే రాజు గాని సవాల్ సినిమా టీజర్ చూశాం చాలా బాగుంది. ఇప్పుడు ట్రైలర్ కూడా ఆకట్టుకుంది. ఈ సినిమా బాగుంటుందని మేము నమ్మకంగా ఉన్నాం ఎందుకంటే బాపిరాజు సెలక్షన్ అలా ఉంటుంది. ఆయన బాగుంటేగానీ మూవీ రిలీజ్ చేయరు. బాపిరాజుకి ఆల్ ది బెస్ట్ చెబుతున్నా అలాగే ఈ సినిమాతో హీరో హీరోయిన్స్ తో పాటు మొత్తం టీమ్ అందరికీ మంచి గుర్తింపు విజయం దక్కాలని కోరుకుంటున్నా అన్నారు. అతిథిగా వచ్చిన ప్రముఖ నిర్మాత ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, రాజు గాని సవాల్ టైటిల్ చాలా పవర్‌ఫుల్‌గా ఉంది. కవాడిగూడ ఏరియాలో జరిగే కల్చరల్ ఈవెంట్స్ నేపథ్యంతో సాగే చిత్రమిది. ట్రైలర్ చూస్తే మంచి కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్నట్లు తెలుస్తోంది. రవీందర్ తనే దర్శకుడిగా, నిర్మాతగా, హీరోగా ఈ మూవీ చేశాడు. ఆయన వెనక ఎంతో అనుభవం ఉన్న బాపిరాజు ఉన్నారు. ఈ చిత్రానికి సపోర్ట్ చేసేందుకు హీరోయిన్స్ డింపుల్ హయతి, రాశీ సింగ్ రావడం సంతోషకరం. ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా అన్నారు.



హీరోయిన్ రాశీ సింగ్ మాట్లాడుతూ, ఈ ఈవెంట్ కు వచ్చే ముందే రాజు గాని సవాల్ సినిమా ట్రైలర్ చూశాను చాలా బాగుంది. ఇదొక ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామా మూవీ. హీరో రవీందర్‌తో పాటు రితిక, సంధ్య బాగా నటించారు. ట్రైలర్‌కు మంచి రెస్పాన్స్ వస్తున్న సందర్భంగా టీమ్ అందరికీ కంగ్రాట్స్ చెబుతున్నా. బాపిరాజు నమ్మకాన్ని ఈ మూవీ నిలబెట్టాలి. రాజు గాని సవాల్ సినిమా ఘన విజయాన్ని సాధిస్తుందని ఆశిస్తున్నానన్నారు. నటుడు డాక్టర్ భద్రం మాట్లాడుతూ, రాజు గాని సవాల్ సినిమాకు దర్శకత్వం, నిర్మాత, హీరోగా మూడు పాత్రలు పోషిస్తున్నారు రవీందర్. వీటిలో ఒక బాధ్యత నిర్వర్తించడమే కష్టం. ఈసినిమాను బాపిరాజు రిలీజ్ చేస్తున్నారంటే తప్పకుండా సక్సెస్ అయినట్లే. ఆయన ఈ మూవీ వెనక ఉండటమే ప్రధాన బలం. అందరితో స్నేహంగా ఉండే బాపిరాజు లాంటి వ్యక్తం ఇండస్ట్రీలో ఉండటం మా అదృష్టం. ప్రేక్షకులంతా ఆగస్టు 8న థియేటర్స్‌కు రావాలని, ఇలాంటి మంచి చిత్రాన్ని ఆదరించాలని కోరుతున్నానన్నారు. నటిసంధ్య రాథోడ్ మాట్లాడుతూ, రాజు గాని సవాల్ మూవీ ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌కు వచ్చిన అందరికీ థ్యాంక్స్. ఇది మాకొక ప్రత్యేకమైన సందర్భం.

# 'ట్రాన్: ఆరీస్' ట్రైలర్

డిస్నీ నుంచి వస్తున్న మెగా సైన్స్ ఫిక్షన్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ట్రాన్: ఆరీస్ తాజాగా ట్రైలర్‌తో ప్రేక్షకుల ముందు కొచ్చింది. ట్రోన్ సిరీస్‌లో ఇది మూడవ భాగం కాగా, టెక్నికల్‌గా హై స్టాండర్డ్‌తో రూపొందిన ఈ ట్రైలర్‌కు సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ సినిమా కథలో ఓ ఏఐ ప్రోగ్రామ్ - ఆరీస్ మానవుల ప్రపంచంలోకి అడుగుపెట్టి అక్కడ ఏం చేయబోతున్నాడన్నదే ప్రధాన ప్లాట్. ఆకాడమీ అవార్డ్ విన్నర్ జారెడ్ లేటో ఆరీస్ పాత్రలో మెరిసిపోనున్నాడు. అలాగే, జెఫ్ బ్రిడ్జస్ మరోసారి ట్రాన్ యూనివర్స్‌లోకి రీ ఎంట్రీ ఇవ్వడం అభిమానులకు స్పెషల్ ట్రీట్. బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్, విజువల్స్, వివిఎఫ్ఎక్స్ అన్నీ అద్భుతంగా ఉండటంతో, సినిమా స్థాయిపై హైప్ పెరుగుతోంది. ముఖ్యంగా నైన్ ఇంచ్ నెల్స్ రూపొందించిన అనే పాట ఇప్పటికే మ్యూజిక్ లవర్స్‌లో వైరల్ అవుతోంది. ట్రాన్: ఆరీస్ సినిమా అక్టోబర్ 10, 2025న తెలుగు, హిందీ, తమిళం, ఇంగ్లీష్ భాషల్లో ఇండియన్ థియేటర్లలో గ్రాండ్ రిలీజ్ కానుంది. దాదాపు పదేళ్ల తర్వాత ట్రాన్ సిరీస్‌కు వచ్చిన ఈ సరికొత్త వర్షన్‌పై గ్లోబల్ లెవెల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



# విడుదలకు 'శంబాల' రెడీ

యంగ్ హీరో, వెర్సటైల్ యాక్టర్ ఆది సాయి కుమార్ ప్రస్తుతం శంబాల: ఎ మిస్టికల్ వరల్డ్ చిత్రంతో అందరినీ ఆకట్టుకునేందుకు రెడీ అవుతున్నారు. ఈ సూపర్ నేచురల్ థ్రిల్లర్ మూవీ టీజర్ అందరిలోనూ ఉత్కంఠను రేకెత్తించిన సంగతి తెలిసిందే. శంబాల టీం వదిలిన పోస్టర్లు, గ్లింప్స్, టీజర్, మేకింగ్ వీడియో ఇలా అన్నీ కూడా సోషల్ మీడియా సెన్సేషన్‌గా మారాయి. ఇక తాజాగా నిర్వహించిన నార్త్ అమెరికా తెలుగు సొసైటీ కార్యక్రమంలో శంబాల టీజర్ హాట్ టాపిక్‌గా మారింది. విదేశాలలో తెలుగు సంస్కృతి, సినిమా సెలెబ్రేట్ చేసే ప్రతిష్టాత్మక సమావేశాలలో ఒకటైన నార్త్ అమెరికా తెలుగు సొసైటీ 2025 కార్యక్రమంలో టాలీవుడ్ ప్రముఖులంతా సందడి చేశారు. ఈ క్రమంలో అక్కడ శంబాల టీజర్‌ను ప్రదర్శించారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, సుకుమార్, సమంత, శ్రీలీల వంటి టాప్ స్టార్లు హాజరైన ఈ కార్యక్రమం ఘన విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో శంబాల హాట్ టాపిక్‌గా నిలవడం విశేషం. శంబాల టీజర్‌ను సంగీత దర్శకుడు ఎస్ థమన్ లైవ్ కచేరీలో ప్లే చేశారు. ఆయన అద్భుతమైన ప్రదర్శన వేదికను అలరించింది. కార్యక్రమానికి హాజరైన అతిరథ మహరథుల నుంచి ఈ టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ప్రస్తుతం శంబాల: ఎ మిస్టికల్ వరల్డ్ పోస్ట్‌ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. భారీ స్థాయిలో ఈ మూవీని ఓ విజువల్ వండర్‌గా, టెక్నికల్‌గా హై స్టాండర్డ్స్‌లో ఉండేలా నిర్మిస్తున్నారు. యుగంధర్ ముని దర్శకత్వం వహించిన ఈ మూవీని షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి నిర్మించారు. ఈ సినిమాలో అర్చన అయ్యర్, స్వాసిక, రవివర్మ, మధునందన్, శివ కార్తీక్ వంటి వారు నటిం చారు. ఈ మూవీకి సినిమాటోగ్రాఫర్‌గా ప్రవీణ్ కె.బంగారి అద్భుతమైన విజువల్స్ అందించగా, శ్రీచరణ్ పాకాల నేపథ్య సంగీతం అందరినీ ఆకట్టుకునేలా ఉంది. టీజర్ రిలీజ్ చేసిన తరువాత సినిమా మీద ట్రేడ్ వర్గాల్లో అంచనాలు పెరిగాయి. థియేటర్, ఓటీటీ రైట్స్ విషయంలో అందరూ పోటీ పడుతున్నారని తెలుస్తోంది. ఈ మూవీ రిలీజ్ డేట్‌ను త్వరలోనే మేకర్లు ప్రకటించనున్నారు.



# పెళ్లిపై శ్రీలీల క్లారిటీ

టాలీవుడ్‌లో ప్రస్తుతం మంచి ఫామ్‌తో పాపులారిటీ పొందిన యంగ్ హీరోయిన్ శ్రీలీల. వరుస అవకాశాలతో బిజీగా మారిన ఆమె, గ్లామర్‌తో పాటు డాన్సింగ్ స్కిల్స్‌తోనూ యూత్ మనసు దోచుకుంది. టాలీవుడ్‌లో ప్రస్తుతం మంచి ఫామ్‌తో పాపులారిటీ పొందిన యంగ్ హీరోయిన్ శ్రీలీల. వరుస అవకాశాలతో బిజీగా మారిన ఆమె, గ్లామర్‌తో పాటు డాన్సింగ్ స్కిల్స్‌తోనూ యూత్ మనసు దోచుకుంది. పెళ్లిసందడితో ఎంట్రీ ఇచ్చిన శ్రీలీల, ధమాకా, గుంటూరు కారం వంటి సినిమాలతో క్రేజ్ పెంచుకుంది. ఇప్పుడు పవన్ కల్యాణ్‌తో ఉస్తాద్ భగత్ సింగ్, స్టార్స్ సినిమాలలో స్పెషల్ సాంగ్స్ లాంటి ఆఫర్స్‌తో బిజీగా ఉంది. ఒకవైపు సినిమాల్లో దూసుకుపోతున్నప్పటికి, మరోవైపు ఆమె వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పుకార్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా బాలీవుడ్ యాక్టర్ కార్తీక్ ఆర్యన్‌తో ఆమె ప్రేమలో ఉందన్న వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రీలీల, తన వ్యక్తిగత జీవితం గురించి ఓపెన్‌గా మాట్లాడింది. ఆమె వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. సీతగా సాయి పల్లవినే ఎందుకంటే నాకు ఇప్పుడే 24 సంవత్సరాలు. నా జీవితంలో పెళ్లి అనేది 30 ఏళ్ల తరువాతే జరుగుతుంది. అప్పటివరకు నన్ను పెళ్లి గురించి ఎవరూ అడగవద్దు. ఇంకా ఎన్నో కలలతో కెరీర్‌ను నిలబెట్టుకోవాలని ఉంది. అబ్బాయిల గురించి ఇప్పుడే ఆలోచించాల్సిన అవసరం లేదు.



# నాచురల్‌గా ఉందనే ఆ పాత్ర..

ఎప్పుడైతే సాయి పల్లవి స్క్రీన్‌పై కనిపిస్తారో అప్పుడందరి దృష్టి, ఆలోచనా విధానం మారిపోతుంది. అదే ఆమె స్పెషాలిటీ. తన పక్కన ఎంత మంది ఉన్నా ఆడియన్స్ దృష్టిని ఇట్టే ఆకర్షించగలరామె. అందుకే సాయి పల్లవి నటించిన సినిమాలు ఫ్లాపవుతాయేమో కానీ నటిగా ఆమె మాత్రం ఎప్పుడూ ఫెయిలవలేదు. భానుమతిగా తెలుగు ప్రేక్షకుల్ని ఫిదా చేసిన సాయి పల్లవి, ఆ తర్వాత ఎన్నో సినిమాల్లో నటించారు. సాయి పల్లవి ఒక పాత్రను ఒప్పుకున్నారంటే ఆమె ఆ పాత్రలో ఒదిగిపోయి దానికి ప్రాణం పోయడం ఖాయం. ఎలాంటి కష్టమైన పాత్రనైనా సాయి పల్లవి తన నటనతో ఇట్టే పండించగలరు. ఇప్పటికే ఎన్నో సినిమాల్లో నటించిన సాయి పల్లవి ప్రస్తుతం బాలీవుడ్‌లో రామాయణ అనే భారీ బడ్జెట్ ప్రాజెక్టులో నటిస్తున్న సంగతి తెలిసిందే. నితేష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో రణ్‌బీర్ కపూర్ రాముడిగా నటిస్తుండగా, సాయి పల్లవి సీతగా నటిస్తున్నారు. కాగా రామాయణలో సీతగా సాయి పల్లవిని తీసుకోవడంపై చాలా మంది అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇండియన్ సినిమాలో ఎంతోమంది అందమైన హీరోయిన్లుండగా సీతగా సాయి పల్లవిని తీసుకోవడమేంటని అసహనం వ్యక్తం చేశారు. ఎంతో అందంగా ఉండే సీతాదేవి పాత్రలో సాయి పల్లవి ఎంతమేరకు సూటవుతారని అందరూ అంటున్న నేపథ్యంలో ఈ సినిమా క్యాస్టింగ్ డైరెక్టర్ ముఖేష్ ఛబ్రా ఆసక్తికర విషయాలను వెల్లడించారు. సినిమాలో రణ్‌బీర్, సాయి పల్లవిని తీసుకోవడం వెనుక గల కారణాల్ని తెలిపారు.




మెహ్రీన్ పిర్జాదా న్యూ లుక్

# 27న 'మిస్టర్ కార్తీక్'

ఎన్నో సూపర్ హిట్ చిత్రాలకు దర్శకత్వం వహించిన దర్శకుడు శ్రీ రాఘవ దర్శకత్వంలో టాలెంటెడ్ హీరో ధనుష్ హీరోగా రీచా గంగోపాధ్యాయ హీరోయిన్‌గా నటించిన చిత్రం మయక్కమ్ ఎన్న. తెలుగులో ఈ చిత్రం మిస్టర్ కార్తీక్‌గా 2016 లో విడుదలై రొమాంటిక్ లవ్ స్టోరీగా మంచి విజయం సాధించింది. జివి. ప్రకాష్ అందించిన సంగీతం ఈ సినిమాకు అదనపు ఆకర్షణగా నిలిచింది. ధనుష్ పుట్టినరోజు సందర్భంగా మిస్టర్ కార్తీక్ సినిమాను రీ రిలీజ్ చేస్తున్నారు. జులై 27న ఈ చిత్రాన్ని భారీగా థియేటర్స్‌లో రీ రిలీజ్ చేస్తున్నారు. ఓం శివగంగా ఎంటర్ప్రైజెస్ బ్యానర్ పై శ్రీమతి కాడబోయిన లతా మండేశ్వరి సమర్పణలో నిర్మాత కాడబోయిన బాబురావు ఈ సినిమాను తెలుగులో రీ రిలీజ్ చేస్తున్నారు. దర్శకుడు శ్రీ రాఘవ కొన్ని హృదయానికి దగ్గరగా ఉండే సన్నివేశాలను అద్భుతంగా తెరకెక్కిస్తారు, అలా ఈ మిస్టర్ కార్తీక్ సినిమాలో హీరో హీరోయిన్ మధ్య వచ్చే అనేక ఎమోషనల్ సీన్స్ ప్రేక్షకులను కట్టిపడేస్థాయి. ఇటీవల తమిళంలో ఈ సినిమా రీ రిలీజ్ అయ్యి మంచి విజయం సాధించింది. ఇదే స్థాయిలో తెలుగులో సక్సెస్ కానుంది ఈ మూవీ.



# తెరకెక్కిన 'దేశం కోసం మనలో ఒక్కడు'

ఆపరేషన్ సిందూర్‌లో మన దేశం కోసం వీరోచితంగా పోరాడి ప్రాణాలొడ్డిన మురళీ నాయక్ సాహసాన్ని స్ఫూర్తిగా తీసుకుని తెరకెక్కించిన చిత్రం దేశం కోసం మనలో ఒక్కడు. యువ సంచలనం గోపివర్మ తెరకెక్కించిన ఈ ఇండిపెండెంట్ చిత్రాన్ని ప్రసాద్ (బాబి) నిర్మించారు. కోటేశ్వరరావు, రాజశేఖర్, కృష్ణవేణి, నాగరాజు, శ్వేత, సింధు, నాగబాబు, జ్యోతి, రాజు తదితరులు నటించారు. ఈ చిత్రాన్ని హైద్రాబాద్ ప్రసాద్ లాబ్ లో జులై 19న లాంఛ నంగా విడు దల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విడుదల వేడుకలో ప్రముఖ నిర్మాతలు తుమ్మలపల్లి రామసత్య నారాయణ, డి.ఎస్.రావు, శ్రీమతి గిడుగు కాంతి కృష్ణ, ప్రముఖ రాజకీయ నాయకులు గట్టు రామచంద్రరావు, సీనియర్ పాత్రికేయులు అక్కినేని శ్రీధర్, ధీరజ అప్పాజీ, జూనియర్ రాజశేఖర్ పాల్గొని, గోపివర్మ ను అభినందించారు. దర్శకుడిగా అతనికి ఉజ్వల భవిష్యత్ ఉందని పేర్కొన్నారు. పెట్టిన పెట్టుబడిలో ఒక్క రూపాయి కూడా వెనక్కి వచ్చే అవకాశం లేదని తెలిసి కూడా, దేశం కోసం త్యాగం చేసిన మురళీ నాయక్ పై అమితమైన ఆరాధనతో ఈ చిత్ర నిర్మాణానికి ముందుకొచ్చిన నిర్మాత ప్రసాద్‌కి దర్శకుడు గోపివర్మ కృతజ్ఞతలు తెలిపాడు. దేశం కోసం మనలో ఒక్కడు సీక్వెల్ కూడా ప్లాన్ చేస్తున్నామని, తన దర్శకత్వంలో మొదలైన రాయలసీమ ప్రేమకథ ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేసుకుందని వివరించాడు. ఇంత గొప్ప చిత్రం నిర్మించే అవకాశం రావడం పట్ల నిర్మాత ప్రసాద్ (బాబి) గర్వం వ్యక్తం చేశారు. ఈ చిత్రానికి పని చేయడం, ఇందులో భాగం కావడం తమకు చాలా సంతోషంగా ఉందని.. నటీనటులు సాంకేతిక నిపుణులు అన్నారు. ఈ చిత్రానికి ఎడిటర్: ఎమ్.ఎన్.ఆర్., సినిమాటోగ్రఫీ: వెంకీ కనకాల, సంగీతం: హర్ష ప్రవీణ్, నిర్మాత: ప్రసాద్ (బాబి) కథ స్క్రీన్ ప్లే సంభాషణలు దర్శకత్వం: గోపివర్మ.



# కుంగుబాటువల్లే అధిక నొప్పి !




పీరియడ్స్ సమయంలో భరించలేని నొప్పికి డిప్రెసనే కారణం అంటోంది ఓ రాజు అధ్యయనం. రుతుక్రమ సమయంలో నొప్పి, కుంగుబాటు... ప్రపంచవ్యాప్తంగా మహిళలపైన తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. కానీ వాటి మధ్య సంబంధం ఏంటో అర్థం కాకుండా ఉండేది. ఆ విషయాన్ని తెలుసుకునేందుకు యూకే, చైనాకు చెందిన శాస్త్రవేత్తల బృందం ప్రయత్నించింది. డిప్రెషన్కు కారణమయ్యే కొన్ని రకాల జన్యువులే రుతుక్రమంలో నొప్పికి కారణమవుతున్నాయా అనే కోణంలో పరిశోధన చేపట్టింది. అందుకోసం ఐరోపా, తూర్పు ఆసియాకు చెందిన ఆరు లక్షల మంది నుంచి జన్యు డేటా సేకరించారు. తర్వాత బయోఇన్ఫర్మేటిక్స్ సాయంతో డిప్రెషన్, రుతుక్రమ నొప్పికి దారితీసే నాడీకణ వ్యవస్థల్ని అన్వేషించారు. ఈ అధ్యయనంలో డిప్రెషన్కి కారణ మవు తున్న జన్యువుల్లో కొన్ని పీరియడ్స్ సమయంలో నొప్పినీ కలిగిస్తున్నట్లు గుర్తించారు. భావోద్వేగాల్లో మార్పు వచ్చినప్పుడు పొత్తుకడుపులో నొప్పి 50 శాతం పెరుగుతున్నట్లు చెబుతున్నారు. నిద్రలేమితో బాధపడే వారిలో వీటిమధ్య సంబంధం ఇంకాస్త ఎక్కువనీ తెలిపారు. తద్వారా మానసిక ఆరోగ్యం, రుతుక్రమ సమయంలో నొప్పి మధ్యసంబంధం ఉన్నట్టు తేల్చారు. □

## తెలుసుకుందాం..

నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్లలో ఉన్న ప్రిమెచ్యూర్ బేబీలకు దగ్గరగా కొన్నిసార్లు అల్లిన ఆక్టోపస్‌ని ఉంచుతారట. దీన్నే 'ఆక్టోపస్ థెరపీ' లేదా 'ఆక్టో-హగ్గింగ్' అంటారట. ఇలా చేయటం వల్ల శివువులు గర్భంలో ఉన్నప్పుడు బొడ్డుతాడును ఎలా అయితే తాకుతూ ఉంటారో, అలాంటి ఫీలింగ్ పొందుతారట. ఇది వారిలో భద్రతాభావాన్ని పెంచుతుందట. □



# మేకప్ ఎంతసేపు !



**ప్రత్యేకంగా కనిపించాలి అనుకున్నప్పుడల్లా... మనం చూసేది మేకప్! కొన్ని ఉద్యోగాలకైతే ఇది తప్పనిసరి కూడా. అప్పటికి మెరిసినా అది చర్మానికి చేటు చేస్తుందన్నది వాస్తవం. అలా జరగొద్దంటే ఎంత సమయంలో దాన్ని తొలగించాలో తెలుసా?**

రోజూ గంటలకొద్దీ పట్టే పూర్తి మేకప్ వేయకపోయినా కొద్దో గొప్పో టచప్ ఇచ్చే అమ్మాయిలూ ఎక్కువ కాలం ఉండేవి, వాటర్ ప్రూఫ్ అంటూ బోలెడు వాడేస్తుంటారు కూడా. కానీ నిర్ణీత సమయంలో వాటిని తొలగించాలి. లేదంటే చర్మసమస్యలు చుట్టుముడతాయి. ఉద్యోగినులనే తీసుకోండి... ఉదయం వేసుకున్న సమయం దగ్గర్నుంచి తిరిగి ఇంటికి చేరుకోవడం వరకు లెక్కేసుకోవాలి. పనివేళలు 8గంటలు వేసుకున్నా, ఇంటినుంచి బయల్దేరడం, తిరిగి చేరు కోవడానికి ఇంకో రెండు గంటలు. 10 గంటల వరకూ ఉండొచ్చు అని చెప్పినా... ఎనిమిది గంటలు దాటితే మాత్రం మేకప్ తొలగిస్తే మేలు. అంతకు మించితే చర్మ సమస్యలు మొదలవుతాయి. ఇదికూడా నాణ్యమైన ఉత్పత్తులు వాడే వారికే వర్తిస్తుంది. వేసుకునేప్పుడు ఎంత జాగ్రత్తగా వేసుకుంటారో... తొలగించెప్పుడూ అంతే శ్రద్ధ పెట్టాలి. లేదంటే ఉత్పత్తుల తాలూకూ అవశేషాలు చర్మరంధ్రాల్లో మిగిలిపోయి దద్దుర్లు, చర్మం పొడిబారడం, వృద్ధాప్య ఛాయలకు దారితీయడం వంటి అనేక సమస్యలకు కారణమవుతుంది. నిర్ణీత సమయంలోనే కాదు.. సరిగా తొలగించడం పైనా దృష్టి పెట్టాలి. ఇతర ఆల్కహాల్ లేని నాణ్యమైన మేకప్ రిమ్యూవర్ వాడండి. మేకప్ ముందూ తొలగించాకా... మాయిశ్చరైజర్ తప్పక రాయాలి. అలాగే నాన్ కమడోజెనిక్ ప్రొడక్ట్స్ ఎంచుకుంటే చర్మంలో సహజనూనెలు తొలగకుండా ఉంటాయి. □

# డబ్బా కడిగారా?



**తినుబండారాలు ఆర్డర్ చేసుకోవడం** ఇప్పుడెంత సహజమో కదా! వండటానికి సమయం లేకో... పిల్లలు అడిగారనో... బయట తినాలనిపించో చాలాసార్లు తెప్పించుకుంటూనే ఉంటాం. ఆడపాదడపా అలా చేయడం పర్లేదు కానీ, ఇంతకీ ఆహారం వచ్చిన ఆ డబ్బాలను ఏం చేస్తున్నారు? ఏం చేస్తాం... ఒక్కసారి ఉపయోగించి పడేసేవి కదా! పడేస్తున్నా' మంటారా? అది మంచిదే కానీ ఇంతకీ వాటిని కడిగారా? పడేసేవాటిని ప్రత్యేకంగా కడగడమెందుకు అన్న సందేహమా! దాదాపుగా ఇప్పుడు ఈ యూజ్ అండ్ త్రో రకాలను రీసైకిల్ చేసేలానే తెస్తున్నారు. అయితే మనం ఆ డబ్బాల్లో మిగిల్చిన చట్నీ, కూరలు, వాటికి అంటిన నూనెలు కుళ్లి వాసన రావడమే కాదు... రీసైక్లింగ్‌కి పనికిరావట. అంటే తిరిగి ఉపయోగించగలిగిన వాటినీ వృథా చేస్తున్నట్టేగా! ఇదంతా భూమ్మీద పేరుకుపోయి పర్యావరణానికి హాని, ఇదంతా జరగొద్దంటే... ఈసారి నుంచి ఆ డబ్బాని కాస్త ఓపిక చేసుకుని కడగండి. తరువాతే చెత్తబుట్టలో పడేయండి. పర్యావరణానికి కారణం... మనకి మనం మేలు చేసుకున్న వాళ్లమవుతాం... సరేనా. □

# భయం లేదిక



'నా ఆత్మ మీ మధ్యన ఉన్నది గనుక భయపడకుడి' (హగ్గయి 2:5), 'మీ హృదయమును కలవరపడనియ్యకుడి, వెరవనియ్యకుడి' (యోహాను 14:27). ఉదయం లేచిన దగ్గరన్నుంచి మనల్ని భయపెట్టేవి, కలవరపరిచేవి అనేకం జరుగుతూనే ఉంటాయి. లేదా ఆలోచనలు మనల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తుంటాయి. పిల్లల భవిష్యత్తు ఎలా ఉంటుంది, మనకు రోగాలొస్తాయేమో, ఆర్థిక పరిస్థితులు ఎప్పుడు మెరుగుపడుతాయి, వెంటాడే కుటుంబ సమస్యలు ఇలా ఒక్కటేమి! అన్నీ కలిపి మనల్ని నెమ్మదిగా ఉండనివ్వవు. ఈ పరిస్థితుల్లో దేవుడు మనకొక మంచి వాగ్దానం ఇస్తున్నాడు, 'భయపడకుడి' అని. మనం భయం లేకుండా జీవించాలంటే ఒక్కటే మార్గం, దేవుడితో పెనవేసుకుని జీవించడం. నిత్యం ప్రార్థన విజ్ఞాపనలతో దేవుడిని వేడుకుంటూ ఉండాలి. ఏ పరిస్థితుల్లోనైనా దేవుడిపై ఆధారపడి జీవించడం అలవర్చుకోవాలి. అనేకులు తమకు ఆస్తిపాస్తులు, బంధువర్గ బలం, కుటుంబసభ్యుల అండ వంటివాటిపై ఆధారపడి, నిర్భయంగా, ధైర్యంగా జీవిస్తుంటారు. అయితే మనకైతే దేవుడే మన బలం, శక్తి. ఆయనే మన సమస్త సమస్యలకు పరిష్కారకర్త. ఆయనే మన జీవితాన్ని నడిపించే నాయకుడు, నావికుడు. దేవుడిపై విశ్వాసంతో జీవించేవారు ధైర్యంగా జీవిస్తారు. అయినా మనం కూడా మనుష్యులమే కాబట్టి, అన్నిసార్లు ఆ ధైర్యం ఉండకపోవచ్చు. మన బలహీనతలను యేరిగిన దేవుడు 'భయపడకుడి' అని మనకు అభయం ఇస్తున్నాడు. కాబట్టి ముందుగా మనం నిత్యం భయం లేదిక దేవుడితో మన అనుబంధం, అన్యోన్నత ఏవిధంగా ఉందో పరిశీలించుకుంటూ ఉండాలి. పాపపులోకంలో మనం కూడా ఎన్నో తప్పిదాలు, పొరపాట్లను చేస్తుంటాం. అయితే మనస్ఫూర్తిగా దేవుడిని క్షమాపణ వేడుకుని, సరిచేసుకుని, ఆయన రక్తంలో మనల్ని మనం శుద్ధీకరించుకుని, దేవుడి సహవాసంలో ముందుకు సాగిపోవాలి. మనం దేవుడిపై ఆధారపడి జీవిస్తున్నాం అంటే మనమేదో పిరికివారంగా భావించకూడదు. ఆయన సర్వాధికారి, సార్వభౌమాధికారి, సమస్త సృష్టికర్త అయిన దేవాదిదేవుడికి మనల్ని మనం అర్పించుకుని, జీవించడం కంటే ధన్యకరమైనది మరొకటి లేదని గుర్తించాలి. కాబట్టి ధైర్యంగా దేవుడి సన్నిధిలోకి చేరి, మన సమస్యలను

-వి.వాణిపుష్ప

అంతర్వాణి

# రీజనల్ పాస్‌పోర్ట్ ఆఫీసర్‌గా..




**ప్రతి ఒక్కరిలోనూ ప్రతిభ ఉంటుంది. దాన్ని గుర్తించాలి. అందులో నిష్ణాతులు కావడానికి కష్టపడాలి. అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలం. విద్యార్థులతో తరచూ ఇదే చెబుతుంటాను అంటున్నారు. హైదరాబాద్ రీజనల్ పాస్‌పోర్ట్ అధికారి జొన్నలగడ్డ స్నేహజ తాజాగా ఢిల్లీలో నిర్వహించిన 13వ పాస్‌పోర్ట్ సేవాదినంలో భాగంగా 'వినూత్న సంస్కరణలు, పౌర కేంద్రీకృత కార్యక్రమాలు' అనే క్యాటగిరీ కింద తమ కార్యాలయానికి వచ్చిన పురస్కారాన్ని అందుకున్నారు.**

చదువు, ఉద్యోగం, విహారం. కారణమేదైనా పాస్‌పోర్ట్ అవసరం పెరిగింది. అందుకే దీనికి సంబంధించిన సేవలు సులభతరమయ్యేలా చూస్తున్నా. సాధారణ పాస్‌పోర్ట్ వారం రోజుల్లో తత్కాల్ 1-3 రోజుల్లో పూర్తిచేస్తున్నాం. అలాగే రోజుల్లో అపాయింట్మెంట్ పది రోజుల్లోనే దొరికేలా చేస్తున్నాం. పెండింగ్‌లో ఉన్న అప్లికేషన్లను తగ్గించడం, ఫిర్యాదులను త్వరగా పరిష్కరించడం, ఈ-పాస్‌పోర్ట్ విధానాన్ని అమలుచేయడం వంటి సంస్కరణల వల్లే మాకీ గుర్తింపు వచ్చింది.

**సిఏ చదివి సివిల్స్‌కి...** పుట్టి పెరిగింది హైదరాబాద్‌లోనే నాన్న జె. వెంకటేశ్వర్లు, చార్టర్డ్ అకౌంటెంట్ అమ్మ సుజాత ప్రభుత్వ ఉద్యోగిగా రిటైరయ్యారు. పబ్లిక్ సర్వీస్ కమీషన్ సభ్యులుగానూ చేశారు. నేనొక్కదాన్నే కావడంతో ప్రేమంతా నామీదే, నాజర్ స్కూల్లో చదివా. స్కూల్లో టాపర్‌నే, ట్వెల్త్‌లో కెప్టెన్‌గానూ. చేశా ఈరోజు: నేనిలా ఉండటానికి అమ్మానాన్న, టీచర్లు నేర్పిన విలువలే కారణం. సీఏ చదవాల లెవెన్త్‌లోనే కామర్స్ తీసుకున్నా. నాన్న గైడెన్స్ దృష్టి శ్రద్ధగా చదివి. త్రీ లెవల్స్‌నీ మొదటి అటెంప్ట్‌లోనే పూర్తిచేశా సీఏ కోర్స్ కష్టం అనుకుంటారు కానీ క్లాసెస్ అర్థం చేసుకుని మాక్ టెస్ట్ రాస్తే తేలికవుతుంది. సీఏ అయ్యాక జాబ్ ఆఫర్లున్నా చేరలేదు. సివిల్స్ చేయాలన్నది నాన్న కోరిక. అప్పట్లో ఆయనకి సాధ్యపడలేదు. నాతో సామాజిక, రాజకీయ అంశాలెన్నో చర్చించేవారు. మొదట్లో నాన్న కోసమే చదవాలనుకున్నా తరవాత నాకే బలంగా అనిపించింది ముందు డిగ్రీ ఉండాలి కాబట్టి సీఏ పూర్తయ్యాకే సివిల్స్‌కి ప్రిపేరయ్యా అప్పటికే సీఏ స్టూడెంట్స్‌కి ఆడిట్, మేనేజ్ మెంట్ పాఠాలూ చెప్పేదాన్ని ఆడిట్లూ చేసేదాన్ని సమాజసేవమీద ఆసక్తితో ఓ ఎన్జీవోతోనూ పనిచేశా. కానీ తొలి రెండు ప్రయత్నాల్లో ప్రిలిమ్స్ కూడా పాసవ్వలేదు. తప్పు నాదే అన్నీ తెలుసు ఓవర్ కాన్ఫిడెన్స్ మూడో సారి మాత్రం ఢిల్లీకెళ్లి సీరియస్‌గా చదివా. ఇంటర్వ్యూ వరకూ వెళ్లా. ఆర్మ్‌డ్ ఫోర్సెస్‌లో గ్రూప్-బి సర్వీస్ వచ్చింది కానీ చేరలేదు. నాలుగోసారి 103 ర్యాంక్ రావడంతో ఇండియన్ ఫారిన్ సర్వీస్ (ఐఎఫ్ఎస్) వచ్చింది. ఢిల్లీకెళ్లాకే ప్రపంచం అర్థమైంది. అప్పటివరకూ బావిలో కప్పనే. ఐఎఫ్ఎస్ అధికారిగా 2016లో నా ప్రయాణం మొదలైంది. తొలి పోస్టింగ్ చైనా. అక్కడ సెకండ్ సెక్రటరీగా విధులు నిర్వర్తించా అక్కడున్నప్పుడే వూహాల్లో కొవిడ్ రావడం, భారతీయులను వెనక్కు పంపడంలో పాల్గొనడం.. అలా కెరియర్ ప్రారంభంలోనే క్లిష్ట సమయాల్ని హ్యాండిల్ చేయడం తెలిసింది. వెనక్కి వచ్చాక మయన్మార్‌కి డెస్క్ ఆఫీసర్‌గానూ విజిలెన్స్ విభాగంలో పనిచేశా 2023లో ఆర్పీవోగా ఇక్కడికొచ్చా ఈ క్రమంలో మావారు రోహిత్, అత్తమామల సహకారం ఎంతో, రోహిత్ కూడా సివిల్ సర్వీస్ అధికారి, ఢిల్లీలో చేస్తున్నారు. మాకో పాప సహస్ర ఢిల్లీ చేసేటప్పుడు అమ్మ లేనప్పుడు మావయ్య వచ్చి పాపను చూసుకున్నారు. అప్పటికి మావయ్య రిటైరయ్యారు. అత్తయ్య ఉద్యోగం కావడంతో ఎలాంటి భేషజాల్లేకుండా మనవరాలిని పెంచారు అందుకే. అనుకుంటా నేను అదృష్టవంతురాలినని. నాతో ఎన్నో కష్టాలు దాటి, ఎంతో చేస్తోన్న వాళ్లు ఎందరో ఉన్నారు. వాళ్లని చూసి స్ఫూర్తి పొందుతుంటాను.

రీజనల్ పాస్‌పోర్ట్ ఆఫీసర్‌గా... ఎవరి ప్రమేయం లేకుండా సాధారణ పౌరులూ పాస్‌పోర్ట్ తీసుకోవా లన్నదే నా లక్ష్యం. నకిలీ డాక్యుమెంట్లని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. గురువారాన్ని ఎంక్వైరీలకు కేటాయించాం.. అవసరాన్నిబట్టి పాస్‌పోర్ట్ త్వరగా వచ్చేలానూ చూస్తున్నాం. ఎప్పుడొచ్చినా వృద్ధులు, పిల్లలున్న మహిళలు, వికలాంగులకి ముందుగా సేవలందేలా చూస్తున్నారు. మా ముందు రెయిన్వాటర్ హార్వెస్టింగ్ చేయించాం. ఆఫీస్ చుట్టూ ఉన్న చెత్తను జీహెచ్‌సీ వాళ్లతో కోఆర్డినేట్ చేసి శుభ్రం చేయించారు. దీనికి మంత్రి స్థాయిలోనూ గుర్తింపు వచ్చింది. సిబ్బంది అనుకూలంగా పనిచేసే వాతావరణాన్ని కల్పించగలిగారు. మా దగ్గర 50 శాతం మహిళలే వాళ్లను బాగా అర్థం చేసుకోగలను. డేటా ఎంట్రీ ఆపరేటర్లు, మెయింటెనెన్స్ సిబ్బంది ఎవరైనా నేరుగా వచ్చి వాళ్ల సమస్యలు చెప్పు కునే సౌలభ్యం ఉంది. ఉద్యోగుల్లో చాలామంది వేరే ఊళ్లవారే. నెలవులూ ట్రాన్స్ ఫర్లూ అడుగుతారు. వాళ్ల అవసరాల్ని గమనించుకుంటూ అందరిపట్ల సహానుభూతితో ఉంటా ఉద్యోగం జీవితంలో మనం సీనియర్ల సహకారం తీసుకున్నట్లే జూనియర్లనీ చూసుకోవాలి కదా. మహిళలు వృత్తి, ఉద్యోగాల్లో రాణించాలంటే ఇల్లు, పిల్లల్ని వాళ్లకిష్టమైనది చేయా నివ్వాలి. ఫెయిలైనా పరవాలేదు. దాన్నుంచే నేర్చుకుంటారు. ముఖ్యంగా అమ్మాయిలకు చదువే ఆయుధం. అప్పుడే శక్తిమంతంగా ఎదుగుతారు. □

# అన్నం రుచులు

రోజు ఒకేలా తింటామా చెప్పండి. అప్పుడప్పుడైనా కాస్త ఘాటుగా, వేడివేడిగా ఏమైనా తినాలనిపిస్తుంది కదా.. అయితే అన్నంతో ఇలా ప్రయత్నించొచ్చు. దీంతో తెల్లని అన్నంకాస్తా రకరకాల రంగులను అద్దుకొని, సరికొత్త రుచులను సొంతం చేసుకుని మనసునూ నింపేస్తుంది. ఇంకెందుకాలస్యం..

## వంకాయతో..



**కావలసినవి:** బాస్మతీ బియ్యం రెండు కప్పులు, వంకాయలు ఆరు సన్నగా పొడవుగా తరిగిన ఉల్లిపాయ ఒకటి, ఉప్పు తగినంత, నూనె కప్పు, బిర్యానీ ఆకులు రెండు, దాల్చినచెక్క ఒకటి, మరాఠీ మొగ్గలు, లవంగాలు, యాలకులు రెండు చొప్పున, షాజీర పావు టీస్పూన్, **స్టఫింగ్ కోసం!** బంగాళదుంపలు, క్యారెట్, బీన్స్ ముక్కలు పావుకప్పు చొప్పున, చిన్న సోయాచంక్స్. గుప్పెడు (వీటన్నిటినీ వేడినీళ్లలో వేసి ముప్పావువంతు ఉడికించి.. నీళ్లు వంపేసి పక్కన పెట్టుకోవాలి). **గ్రేవీ కోసం:** గరంమసాల, కారం, ఉప్పు, వేయించిన జీలకర్రపొడి, ధనియాల పొడి పావుటీస్పూన్ చొప్పున, పెరుగు మూడు టేబుల్ స్పూన్లు, నిమ్మరసం టీస్పూన్, నెయ్యిటేబుల్స్పూన్, అల్లంవెల్లుల్లి పేస్టు టీస్పూన్

**తయారీ.....** బాస్మతీ బియ్యాన్ని కడిగి అరగంట నానబెట్టాలి వంకాయలకు గాట్లు పెట్టి ఉప్పు. పసుపు నీళ్లలో నానబెట్టాలి. ఇలాచేస్తే రంగు మారకుండా ఉంటాయి. కడాయిలో నూనె పోసి వేడిచేసి ఉల్లిపాయ ముక్కలను ఎర్రగా వేయించి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు వంకాయలను గోధుమరంగులోకి వచ్చేంతవరకూ వేయించి తీసి చల్లారనివ్వాలి. ఉడికించి పెట్టుకున్న బంగాళదుంప, క్యారెట్, బీన్స్, సోయాచంకను గిన్నెలో వేయాలి. దీంట్లో వేయించిన ఉల్లిపాయముక్కలు, గరంమసాల, పసుపు, కారం, ఉప్పు, కొంచెం నిమ్మరసం, నెయ్యి, కొత్తిమీర, పుదీనా తరుగు చేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని వంకాయల్లో బాగా కూరి కాస్త మిగిలితే పక్కన ఉంచాలి. వెడల్పాటి గిన్నెలో కప్పు పెరుగు తీసుకుని గరంమసాలా, కారం, ఉప్పు, వేయించిన జీలకర్రపొడి, ధనియాల పొడి పావుటీస్పూన్ చొప్పున, చీల్చిన పచ్చిమిర్చి, పసుపు, తరిగిన ఉల్లిపాయ ముక్కలు బాగా కలపాలి. ఈ మసాలానూ, వంకాయలను గిన్నె మొత్తం పరిచి పక్కన ఉంచాలి. మరోగిన్నెలో రెండున్నర లీటర్ల నీరు పోసి బిర్యానీ ఆకులు, దాల్చినచెక్క మరాఠీ మొగ్గలు, షాజీరా, లవంగాలు, యాలకులు, అల్లం వెల్లుల్లి పేస్టు, ఉప్పు కలిపి ఐదు నిమిషాలు బాగా మరగించాలి. నానబెట్టిన బియ్యం వేసి ఎక్కువ మంట మీద సగానికి పైగా ఉడికించాలి. నీటిని పారేయకుండా పక్కనుంచాలి. వంకాయలు, మసాల మిశ్రమం మీద బియ్యాన్ని సమానంగా పేర్చి పైన నెయ్యి వేసి ఆ తర్వాత వార్చిన నీటిని పోయాలి. ఇప్పుడు మూతపెట్టి ఎక్కువ మంట మీద ఐదు నిమిషాలు తక్కువ మంట మీద మరో ఐదు నిమిషాలు ఉడికించాలి. స్టౌ ఆప్ చేసి పావుగట అలాగే ఉంచేస్తే వేడి వేడి వంకాయ్ పులావ్ సిద్ధం.

## పనీర్‌తో..



**కావలసినవి:** పన్నీర్ పావుకేజీ, నెయ్యి టీస్పూన్, జీడిపప్పులు పది, పసుపు, గరంమసాలా, ధనియాల పొడి కారంపావు టీస్పూన్ చొప్పున, బిర్యానీ ఆకులు, యాలకులు రెండు చొప్పున, లవంగాలు నాలుగు, చిన్నదాల్చిన చెక్కలురెండు, షాజీరాటీస్పూన్, షాజీరాటీస్పూన్ అల్లంవెల్లుల్లి పేస్టుటీస్పూన్, చిన్నగా తరిగిన టొమాటో ఒకటి, పసుపు, ధనియాలపొడి టీస్పూన్ చొప్పున, కారం అరటీస్పూన్, గరంమసాలా. లేదా బిర్యానీ మసాలా టీస్పూన్, పుదీనా, కొత్తిమీర తురుము గుప్పెడు, నెయ్యి, నూనెతగినంత, ఉప్పు సరిపడా.

**తయారీ:** బియ్యాన్ని కడిగి రెండు గ్లాసుల నీళ్లు పోసి అరగంట నానబెట్టాలి. పన్నీర్ ముక్కల్లా కోసుకోవాలి. కడాయిలో నెయ్యి, నూనె పోసి వేడిచేసి జీడిపప్పు వేయించి పక్కన పెట్టుకోవాలి. దీంట్లో పసుపు, గరంమసాలా, ధనియాల పొడి, కారం, తర్వాత పన్నీర్ ముక్కలను వేయించి తీసి పక్కనుంచాలి. ఇప్పుడు బిర్యానీ ఆకులు, యాలకులు, లవంగాలు, దాల్చినచెక్క, షాజీరా వేడి చేయాలి. ఇవి బాగా వేగిన తర్వాత ఉల్లిపాయ, పచ్చిమిర్చి ముక్కలు కలపాలి. తర్వాత అల్లంవెల్లుల్లి పేస్టు, టొమాటో ముక్కలు వేయాలి. పసుపు, ధనియాలపొడి, గరంమసాలా లేదా బిర్యానీ మసాలా, కారం చేర్చి, తగినంత ఉప్పు కలపాలి. తర్వాత రెండు గ్లాసుల నీళ్లు పోసి మరిగించి బియ్యం వేయాలి. కొత్తిమీర, పుదీనా తురుము వేసి మూతపెట్టి ఉడికించాలి. బియ్యం పూర్తిగా ఉడకక ముందు కాస్త నిమ్మరసం చల్లి. వేయించిన జీడిపప్పు, పన్నీర్ ముక్కలు వేసి ఐదు నిమిషాలు ఉడికిస్తే పన్నీర్ పులావ్ సిద్ధం.

## గోంగూరతో....

**కావలసినవి:** బియ్యం రెండు కప్పులు, ఎర్ర గోంగూర నాలుగు కట్టలు, పొడవుగా, సన్నగా తరిగిన ఉల్లిపాయలు రెండు, బిర్యానీ ఆకులు, అనాసపువ్వులు రెండు చొప్పున, లమగాలు సాలుగైదు, దాల్చినచెక్క చిన్నముక్క మరాఠీమొగ్గ ఒకటి, యాలకులు నాలుగు, జీడిపప్పు పలుకులుపది, షాజీర టీస్పూన్లు, పచ్చిమిర్చి టీస్పూన్, అల్లంవెల్లులి పేస్టు రెండు టీస్పూన్లు, చిన్నగా తరిగిన టొమాటోలు మూడు, నీళ్లు మూడు కప్పులు, ఉప్పు తగినంత, నూనె సరిపడా.



**తయారీ :** వెడల్పుగా, మందంగా ఉన్న కడాయి తీసుకుని నూనె పోసి వేడిచేయాలి. ఉల్లిపాయ ముక్కలు చేసి కరకరలాడేలా వేయించి పక్కన పెట్టుకోవాలి బిర్యానీ ఆకులు, అనాసపువ్వులు, యాలకులు మరాఠీమొగ్గ దాల్చినచెక్క ఒకదాని తర్వాత ఒక్కటి వేసి.. జీడిపప్పు పలుకులు అటచేయాలి. తర్వాత షాజీరా, పచ్చిమిర్చి, కరివేపాకు కలపాలి. పసుపు, అల్లంవెల్లులి పేస్టు చేసి పచ్చివాసన పోయి నూనె పైకి తేలేంతవరకూ వేగనివ్వాలి. తర్వాత టొమాటో ముక్కలు వేయాలి. ఒక్కటి వేసుకుంటూ వేయించుకుంటేనే రుచి వస్తుంది. తర్వాత గోంగూర వేసి మూతపెట్టి మగ్గించాలి. దాంట్లో కప్పుల నీళ్లు పోసి, ఉప్పు కలిపి బాగా మరిగించి బియ్యం వేసి ఎనిమిది నుంచి పది నిమిషాలపాటు ఉడికించాలి. తర్వాత స్టావ్ ఆఫ్ చేసి కాసేపు మూత తీయకుండా అలాగే ఉంచాలి. కుక్కర్లో అయితే మూడు విజిల్స్ వస్తే సరిపోతుంది. దీన్ని రైతాతో తింటే అదిరిపోతుంది. మాంసాహారులైతే మటన్ కర్రీతో కలిపి తింటే చాలా బాగుంటుంది. □

## మెక్కజొన్న..



**కావలసినవి:** బాస్మతీ బియ్యం కప్పు, స్వీట్‌కార్న్ కప్పు, నెయ్యి టేబుల్‌స్పూన్, నూనెతగినంత, జీలకర్ర అరటీస్పూన్, గరంమసాలా టీస్పూన్, బిర్యానీ ఆకులు మూడు, నల్ల యాలకులు, దాల్చినచెక్కలురెండు చొప్పున, లవంగాలు ఆరు, మిరియాలు నాలుగు, స్టార్‌పువ్వు రెండు పచ్చిమిరపకాయలు అల్లంవెల్లుల్లి టీస్పూన్, ఉప్పు సరిపడ, నూనెతగినంత, కొత్తిమీర తురుము గుప్పెడు. **తయారీ:** బియ్యం కడిగి రెండు కప్పుల నీళ్లు పోసి పావుగంట పక్కన పెట్టుకోవాలి. కుక్కర్లో నూనె, నెయ్యి వేసి వేడిచేసి జీలకర్ర, గరంమసాలా, బిర్యానీ ఆకులు, నల్లయాలకులు, దాల్చిన చెక్క, లవంగాలు, మిరియాలు, సారపువ్వు ఒకదాని తర్వాత ఒకటి వేసి వేయించాలి. తర్వాత ఉల్లిపాయ, పచ్చిమిర్చి కలపాలి. ఉల్లి పాయ ముక్కలు వేగాక అల్లంవెల్లుల్లి పేస్టు వేసి తర్వాత స్వీట్‌కార్న్ వేయాలి. ఉప్పు వేసి మూత పెట్టి నాలుగు నిమిషాలపాటు మగ్గించాలి. తర్వాత కడిగి పక్కన పెట్టిన బియ్యం, గరంమసాలా వేసి బాగా కలిపి ఒకటింపావు కప్పు నీళ్లు పోయాలి. కొత్తిమీర తురుము జతచేసి అరచెక్క నిమ్మరసం పిండాలి. దీనివల్ల అన్నం పొడిగా వస్తుంది. మూతపెట్టి ఒక్క విజిల్ దాగానే స్థాఆఫ్ చేయాలి. పావుగంట తర్వాత మూత తీసి బాగా కలిపితే స్వీట్‌కార్న్ పులావ్ సిద్ధం. ఇష్టముంటే దీంట్లోనే, క్యారెట్, బంగాళాదుంప ముక్కలు కూడా వేసుకోవచ్చు.

## చెలి చిట్కా

★ వేపాకులను వేడనీటిలో నానబెట్టి ఆ నీటిని స్నానానికి ఉపయోగిస్తే శరీరంమీదవున్న ఎటువంటి మచ్చలు అయినా త్వరగా పోతాయి.

★ ఒకకప్పు వేపాకులు కొద్ది నీటిలో మరిగించి చల్లార్చిన తరువాత ఆ నీటిని వడగట్ట ఆ నీటిని ముఖం కడిగిన తరువాత ముఖానికి రాసుకంటే అయిల్‌స్కిన్ వారికి అస్ట్రిజెంట్‌లా పనిచేస్తుంది. □




### యూరోపియన్ ఛాంపియన్‌షిప్‌లో

# నెదర్లాండ్స్ ఓటమి

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ బాస్కెట్‌బాల్ సమాఖ్య (ఎఫ్‌ఐబిఎ) అండర్ 20 పురుషుల యూరోపియన్ ఛాంపియన్‌షిప్ లీగ్‌లో టర్కియే 81-61 తేడాతో నెదర్లాండ్స్‌ను ఓడించి సెమీ ఫైనల్‌కు చేరుకుంది. ఆర్మేనియా రాజధాని యెరెవాన్‌లో కరెన్ డెమిర్చ్యాన్స్పోర్ట్స్‌కాన్సర్ట్ కాంప్లెక్స్‌లో శనివారం జరిగిన మ్యాచ్‌ను టర్కియే ప్రారంభించి, మొదటి పిరియడ్‌ను 24-15తో ముగించింది. రెండవ క్వార్టర్‌లో నెదర్లాండ్స్ అంతరాన్ని తగ్గించడానికి ప్రయత్నించగా, జాతీయ జట్టు 39-36 ఆధిక్యంతో లాకర్ రూమ్‌లోకి వెళ్లింది. రెండవ అర్ధభాగంలో క్రెసెంట్‌స్టార్స్ జట్టు ఆటపై ఆధిపత్యం చెలాయించింది, ముఖ్యంగా బలమైన రక్షణాత్మక ప్రదర్శనతో నెదర్లాండ్స్‌ను మట్టి కరిపించింది. ఫలితంగా జాతీయ జట్టు టర్కియే కేవలం తొమ్మిది పాయింట్లు మాత్రమే ఇచ్చి చివరి క్వార్టర్‌లోకి 66-45 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. మ్యాచ్ చివరి దశలో అంతరాన్ని తగ్గించడానికి అనుమతించని టర్కియే, 81-61 తేడాతో విజయం సాధించి కోర్టును విడిచిపెట్టి సెమీఫైనల్లో క్రొయేషియా ప్రత్యర్థిగా మారింది. జాతీయ జట్టు నుండి, ఎమ్రే మెలిహ్ తుంకా 20 పాయింట్లతో మరియు ఓజ్గున్ సెంగిజ్ 17 పాయింట్లతో విజయంలో ముఖ్యమైన పాత్ర పోషించారు. క్రొయేషియాటర్కియే సెమీఫైనల్ మ్యాచ్ ఈ నెల 20న రాత్రి జరుగుతుంది.



### వరల్డ్ యూనివర్సిటీ గేమ్స్‌లో..

# శ్రీహరి సంచలన రికార్డు

**న్యూఢిల్లీ:** ప్రపంచ విశ్వవిద్యాలయ క్రీడలు-2025లో భాగంగా జరిగిన ఈత పోటీల్లో శ్రీహరి నటరాజ్ రికార్డు సృష్టించాడు. 2025 ప్రపంచ విశ్వవిద్యాలయ క్రీడలలో ఈతగాడు శ్రీహరి అత్యుత్తమ సమయాన్ని నమోదు చేశాడు. పురుషుల 200 మీటర్ల ఫ్రీస్టైల్‌లో భారత ఈతగాడు శ్రీహరి తన రికార్డు బద్దలు కొట్టే ఫామ్‌ను కొనసాగించాడు. రెండవ సెమీఫైనల్ హీట్‌లో, నటరాజ్ 1:48.11 సెకన్ల సమయం సాధించాడు. హీట్స్‌లో అతను నెలకొల్పిన 1:48.22 సెకన్లతో తన జాతీయ ఉత్తమ సమయాన్ని మెరుగుపరుచుకున్నాడు. వ్యక్తిగత మైలురాయి ఉన్నప్పటికీ, పారిస్ ఒలింపియన్ ఫైనల్‌లో తృటిలో స్థానం కోల్పోయాడు, టాప్ ఎనిమిది అర్హత బ్రాకెట్ వెలుపల మొత్తం మీద తొమ్మిదో స్థానంలో నిలిచాడు. అంతకుముందు రోజు, నటరాజ్ 1:48.22 సెకన్ల సమయంతో హీట్ 5లో అగ్రస్థానంలో నిలిచాడు, అతని మునుపటి అత్యుత్తమ సమయం 1:48.66 సెకన్ల కంటే కీలకమైన మిల్లీ సెకన్లు తక్కువ. అతని ప్రదర్శన ప్రాథమిక రౌండ్లలో ఐదవ అత్యుత్తమం, సెమీఫైనల్స్లో బలమైన బెర్తును సాధించింది మరియు రౌండ్లలో అతని స్థిరత్వాన్ని నొక్కి చెబుతుంది. మరోవైపు, అదే ఈవెంట్‌లో అనీష్ గౌడ 1:52.42 సెకన్ల సమయంతో 33వ స్థానంలో నిలిచి మరపురాని ప్రదర్శన ఇచ్చాడు. ఈ క్రీడల్లో సెమీఫైనల్‌కు చేరుకున్న రెండవ భారతీయ స్విమ్మర్ శ్రీహరి, బెనెడిక్షన్ రోహిత్ తర్వాత, 50 మీటర్ల బటర్‌ఫ్లైలో రెండు కొత్త ఉత్తమ సమయంను నెలకొల్పి మొత్తం మీద 13వ స్థానంలో నిలిచాడు.

# ఫ్రీస్టైల్ చెస్ సెమీ ఫైనల్లో అర్జున్ ఓటమి

### ప్లేఆఫ్‌లో ముందుకు ప్రజ్ఞానంద

**న్యూఢిల్లీ:** ఫ్రీస్టైల్ చెస్ టోర్నమెంట్‌లో భాగంగా జరిగిన సెమీ ఫైనల్లో భారత్ టాప్ గ్రాండ్ మాస్టర్ ఎరిగైసి అర్జున్ ఓటమి పాలయ్యాడు. లాస్ వెగాస్‌లో జరిగిన 2025 ఫ్రీస్టైల్ చెస్ గ్రాండ్‌స్లామ్ సెమీ ఫైనల్స్‌లో అర్జున్ లెవాన్ అరోనియన్ చేతిలో పరాభం చెందాడు. ఫ్రీస్టైల్ చెస్ ఈవెంట్‌లో సెమీ ఫైనల్‌కు చేరుకున్న తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించిన 21 ఏళ్ల అర్జున్ అమెరికన్ గ్రాండ్ మాస్టర్ అర్మేనియన్ చేతిలో 0-2 తేడాతో ఓటమి చెంది తన కలల పరుగును నిలిపివేశాడు. సెమీ ఫైనల్స్‌లో అతడు మొదటి గేమ్‌లో సౌకర్యవంతమైన స్థానాన్ని పొందినా, అరోనియన్ తన అత్యుత్తమ సామర్థ్యాలతో డిఫెండ్ చేయడంలో అవకాశాలను అందిపుచ్చుకోలేకపోయాడు. మరింత అను భవజ్ఞుడైన అరోనియన్ తన ప్రత్యర్థి అర్జున్‌పై వత్తిడి తేవడంతో చివరకు దాని నుండి బయటపడ లేక కుప్పకూలాడు. రెండో గేమ్‌లో అరోనియన్ జోరును ప్రదర్శించాడు. ఈ అర్మేనియన్ ఆటగాడు తొలి ఆటలోనే స్వల్ప ఆధిక్యాన్ని సాధించడంతో ఆత్మస్థైర్యంతో దూసుకుపోయాడు. అయితే తప్పక గెలవాల్సిన పరిస్థితుల్లో అర్జున్ బలవంతంగా ఆటను




కొనసాగిచండానికి ప్రయత్నించినా, అవి సఫలం కాలేదు. ఇక ఇదే టోర్నీలో పోటీలో ఉన్న మరో భారత్ గ్రాండ్ మాస్టర్ ఆర్ ప్రజ్ఞానంద 3 నుండి 8వ స్థానం కోసం జరిగిన ప్లే ఆఫ్ మ్యాచ్‌లో జర్మనీకి చెందిన విన్సెంట్ కీమర్‌పై 1.5-0.5 తేడాతో విజయం సాధించాడు. మొదటి గేమ్‌లో నల్ల పావులతో ప్రజ్ఞానంద డ్రాగా ముగించాడు. తద్వారా రెండవ గేమ్‌లో కీమర్‌ను ఓడించి తెల్ల పావులతో విజయం సాధించాడు.



# పాక్ విక్టరీ

### ఇంగ్లండ్‌పై 5 పరుగుల తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** ఉత్కంఠభరితమైన వరల్డ్ క్రికెట్ లీగ్ (డబ్ల్యూసిఎల్)-2025 ఓపెనర్‌లో పాకిస్తాన్ 5 పరుగుల తేడాతో ఇంగ్లాండ్ ఛాంపియన్స్‌పై విజయం సాధించింది. ఈ వరల్డ్ ఛాంపియన్స్ లీగ్ ప్రారంభ మ్యాచ్ బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగింది. టాస్ గెలిచిన ఇంగ్లాండ్ ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. అయితే, పాకిస్తాన్ ఛాంపియన్స్ ఆల్‌రౌండ్ ప్రదర్శనను ప్రదర్శించింది, ముఖ్యంగా ఇన్నింగ్స్ డెత్ ఓవర్లలో బంతితో ఇంగ్లాండ్ టాప్ ఆర్డర్ బలమైన ప్రతిఘటనను ప్రదర్శించినప్పటికీ, పాకిస్తాన్ చివరి వరకు పోరాడి స్వల్ప తేడాతో గెలుపొందింది. పాకిస్తాన్ తమ 20 ఓవర్లలో 9 వికెట్లకు 160 పరుగులు చేసింది. కెప్టెన్ మొహమ్మద్ హాఫీజ్ 34 బంతుల్లో 54 పరుగులు చేసి ఇన్నింగ్స్‌కు స్థిరత్వాన్ని అందించాడు. ఆమేర్ యామిన్ 13 బంతుల్లో 27 పరుగులు చేసి వేగంగా రాణించాడు. సోహైల్ తన్వీర్ కూడా 11 బంతుల్లో 17 పరుగులు చేసి స్కోరును పెంచాడు. అయితే, ఇంగ్లాండ్ బౌలర్లు విరామాలలో




వికెట్లు తీయడం కొనసాగించారు. లియామ్ ప్లంకెట్ (2/28) మరియు క్రిస్ ట్రెమ్లెట్ (2/36) కీలకమైన వికెట్లు తీయగా, ర్యాన్ సైడ్‌బాటమ్ 3 ఓవర్లలో 1/18 పరుగులు చేశాడు. ఇక విజయం కోసం 161 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఇంగ్లాండ్ స్థిరమైన ఆరంభాన్ని ఇచ్చింది కానీ ముఖ్యమైన సమయంలో అదే జోరును కొనసాగించలేకపోయింది. ఫిల్ మస్టర్డ్ 51 బంతుల్లో 58 పరుగులతో ఇన్నింగ్స్‌కు మద్దతు ఇవ్వగా, ఇయాన్ బెల్ 35 బంతుల్లో 51 పరుగులతో అద్భుతమైన ఆటతీరును కనబరిచాడు. అయితే, చివరి ఓవర్లలో ఫినిషింగ్ పవర్ లేకపోవడం ఇంగ్లాండ్‌కు సవాలుగా మారింది. పాకిస్తాన్ బౌలర్లు డెత్ ఓవర్లలో ఆటను బిగించారు. రమ్మాన్ రయీస్ (1/14), అమీర్ యామిన్ (1/27), మరియు సోహైల్ తన్వీర్ (1/41) తమ ధైర్యాన్ని నిలుపుకుని పాకిస్తాన్‌కు 5 పరుగుల స్వల్ప తేడాతో విజయాన్ని అందించారు.



# రెజ్లింగ్‌లో భారత్‌కు రెండు స్వర్ణాలు

### మెరిసిన పంఘల్, హర్షిత

**న్యూఢిల్లీ:** పోలియాక్ ఇమ్రే వర్గా జానోస్ మెమోరియల్ ర్యాంకింగ్ సిరీస్‌లో 53 కిలోల టైటిల్‌ను గెలుచుకుని, భారత రెజ్లింగ్ స్టార్ ఆంటిమ్ పంగల్ అంతర్జాతీయ సర్క్యూట్‌లో తన స్వర్ణ పరుగును కొనసాగించింది. మహిళల 72 కిలోల విభాగంలో హర్షిత స్వర్ణ పతకం గెలుచుకోవడంతో భారతదేశం యొక్క బలమైన ఫామ్ కొనసాగింది, ఫైనల్‌లో నాలుగుసార్లు ఆసియా ఛాంపియన్ కజకిస్తాన్‌కు చెందిన జామిలా బక్‌బెర్గెనోవాను 10-0 తేడాతో ఓడించి అద్భుతం చేసింది. గత నెలలో మంగోలియాలో విజయం సాధించిన తర్వాత, 20 ఏళ్ల ఆంటిమ్ రష్యాకు చెందిన నటాలియా మలిషేవాను 7-4 తేడాతో ఓడించి వరుసగా రెండో ర్యాంకింగ్ సిరీస్ బంగారు పతకాన్ని గెలుచుకుంది. అండర్ 20 ప్రపంచ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను గెలుచుకున్న తొలి భారతీయ మహిళ అయిన పంగల్, భారత రెజ్లింగ్‌లో ప్రకాశవంతమైన అవకాశాలలో ఒకరిగా తనను తాను స్థిరపరచుకుంది. జూన్‌లో జరిగిన మంగోలియా ర్యాంకింగ్ సిరీస్‌లో ఆధిపత్య ప్రచారం తర్వాత కొన్ని వారాల తర్వాత బుడాపెస్ట్‌లో ఆమె విజయం సాధించింది, అక్కడ ఆమె వరుస నమ్మకమైన విజయాలతో స్వర్ణ పతకం సాధించింది. హర్యానాలోని హిసార్‌లోని భగనా గ్రామానికి చెందిన ఆంటిమ్ తన చిన్నప్పటి నుంచీ అత్యుత్తమ ప్రదర్శనకారిని. పంఘల్ అలంకరించబడిన కెరీర్‌లో ఇప్పటికే వయస్సు సమూహం మరియు సీనియర్ స్థాయి పోటీలలో అంతర్జాతీయ పతకాల శ్రేణి ఉంది. ఆమె 2023లో బెల్‌గ్రేడ్‌లో జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లలో మరియు 2022లో హాంగ్‌జౌలో జరిగిన ఆసియా క్రీడలలో కాంస్యం గెలుచుకుంది.



## వాణిజ్యం

# ఎగుమతుల్లో భారత్ దూకుడు!

**న్యూఢిల్లీ, జూలై 19:** వ్యవసాయ, ప్రాసెస్డ్ ఫుడ్ ఎగుమతుల్లో భారత్ గణనీయమైన వృద్ధిని కనబర్చింది. 2025-26 మొదటి త్రైమాసికంలో (ఏప్రిల్-జూన్) భారతదేశ వ్యవసాయ, ప్రాసెస్ చేసిన ఆహార ఉత్పత్తుల ఎగుమతులు సంవత్సరానికి 7 శాతానికి పైగా పెరిగి 5.96 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. బియ్యం, మాంసం, పండ్లు, కూరగాయల ఎగుమతులు దీనికి కారణమయ్యాయని ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ నివేదించింది. బాస్మతి, బాస్మతియేతర రకాలు రెండూ సహా బియ్యం ఎగుమతులు 3.5 శాతం పెరిగి 2.9 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. 2025 ఆర్థిక సంవత్సరంలో బియ్యం ఎగుమతులు రికార్డు స్థాయిలో 12.47 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఇది 2023-24తో పోల్చుకుంటే 20 శాతానికి పైగా పెరిగింది. ప్రపంచ బియ్యం మార్కెట్లో 40 శాతానికి పైగా వాటా కలిగి ఉన్న భారతదేశం, దశాబ్దానికి పైగా ప్రధాన బియ్యం ఎగుమతిదారుగా తన స్థానాన్ని నిలుపుకుంది. మాంసం, పాలు, పౌల్ట్రీ ఎగుమతులు 17 శాతం పెరిగి 1.18 బిలియన్ డాలర్లకు చేరుకోగా, పండ్లు, కూరగాయల ఎగుమతులు 13 శాతం పెరిగి 0.95 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. నివేదిక ప్రకారం. భారతీయ గేదె మాంసం నాణ్యత, పోషక విలువల కారణంగా ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ పెరుగుతోందని అధికారులు గుర్తించారు.



భారతదేశం ఇప్పుడు ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద గేదె మాంసం ఎగుమతిదారుగా ఉంది. వియత్నాం, మలేషియా, ఈజిప్ట్, ఇరాక్, సౌదీ అరేబియా, యుఎఇలలో కీలక మార్కెట్లు ఉన్నాయి. అగ్రికల్చర్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ బాస్కెట్ కింద ఎగుమతులు 2025లో 25.14 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఇది 2024 నుండి 12 శాతానికి పైగా పెరిగి మొత్తం వ్యవసాయ ఎగుమతుల్లో 51 శాతం వాటాను కలిగి ఉంది. మిగిలిన వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల్లో పొగాకు, కాఫీ, టీ ఉన్నాయి.


# హెచ్‌డిఎఫ్‌సి నికరలాభం రూ.18,155 కోట్లు

**ముంబై, జూలై 19:** ప్రైవేటుబ్యాంకింగ్‌రంగంలో అతిపెద్దబ్యాంకు హెచ్‌డిఎఫ్‌సి నికరలాభాల్లో 12.2శాతం వృద్ధిని నమోదుచేసింది. తొలి త్రైమాసికంలో 18,155 కోట్ల నికరలాభం ఆర్జించినట్లు ప్రకటించింది. నికర వడ్డీ ఆదాయంలో వృద్ధి, రుణాల వృద్ధి మందగించడంతో లాభాలు పెరిగాయి. బ్యాంకు అనుబంధ సంస్థ హెచ్‌డిబి ఫైనాన్సియల్ సర్వీసెస్ పాక్షిక పెట్టుబడుల ఉపసంహారణ కూడా కొంత లాభాలకు ఊతం ఇచ్చింది. బ్యాంకు నికరంగా 6,949.27 కోట్ల రూపాయలు వాటాలు విక్రయంద్వారా రాబడులు పెంచుకుంది. కేటాయింపుల పరంగా 14,441 కోట్లుగా ఉన్నాయి. వీటిలో 9 వేల కోట్ల ఫ్లోటింగ్ కేటాయింపులున్నాయి. అదనపు తక్షణ కేటాయింపులు కింద 1700 కోట్లు కేటాయించింది. ఈ కాలంలో నికరవడ్డీ ఆదాయం 5.4శాతం పెరిగి 31,438 కోట్ల వరకూ వచ్చింది. నికర వడ్డీ మార్జిన్ కూడా 3.35శాతంగా పెరిగింది. డిపాజిట్ల కంటే మొత్తం ఆస్తులవృద్ధి అధికంగా ఉంది. ఇతర ఆదాయాలపరంగా చూస్తే 21,730 కోట్లు ఆర్జించింది. బ్యాంకు స్థిరాస్తి ప్రమాణాలు కొంతమేర క్షీణించాయి. స్థూల నిరర్ధక ఆస్తులు 1.4శాతంగా ఉన్నాయి. అంతకు ముందు ఏడాది ఇదేకాలంలో 1.33శాతంగా ఉన్నాయి. ఇక నికర ఎన్‌పిఎలు మొత్తం అడ్వాన్సుల్లో 0.47 శాతంగా ఉన్నాయి. స్థూల అడ్వాన్సులు 6.7 శాతం పెరిగి 26.53 లక్షల కోట్లకు చేరాయి. రిటైల్ రుణాలు 8.1శాతం, చిన్న, మధ్య తరహా మార్కెట్ సంస్థలకు 17.1శాతం రుణాలు అధికంగా ఇచ్చింది. మొత్తంగా టోకురుణాలు 1.7శాతంగా ఉన్నాయి. డిపాజిట్లు 27.64 లక్షల కోట్ల వరకూ ఉన్నాయి. 16.2శాతం వృద్ధిని నమోదు చేసింది. నికర లాభాలు పెరగడంతో 1:1 నిష్పత్తిన బోనస్ ఈక్విటీషేర్లు ప్రకటించింది. ఒకరూపాయి ముఖవిలువ కలిగిన ప్రతిషేరుకు ఒక అదనపు షేరు వస్తుంది. అదనంగా ప్రత్యేకతాత్కాలిక డివిడెండ్‌ను ఈక్విటీషేరుకు ఐదు రూపాయలు చొప్పున పెంచింది.




# 59% పెరిగిన యాక్సిస్‌బ్యాంకు లాభం

**ముంబై,జూలై 19:** ప్రైవేటురంగంలో అభివృద్ధిలోకి వస్తున్న ఎస్‌బ్యాంకు నికరలాభం 59శాతంపెరిగి రూ.801కోట్లకు నమోదుచేసింది. తొలిత్రైమాసిక ఫలితాలను ప్రకటించిన బ్యాంకు నికరవడ్డీ ఆదాయాన్ని పెంచుకుంది. బ్యాంకు నికరవడ్డీ ఆదాయం కూడా రూ.502కోట్లకు పెరిగింది. క్రామనుగతంగా చూస్తే నికరలాభం 8.5శాతం పెరిగి 738 కోట్లుగా గత త్రైమాసికంలో నమోదు చేసింది. నికరవడ్డీ కూడా 5.7 శాతం పెరిగింది. వార్షిక పద్ధతిన గణిస్తే 2371 కోట్లుగా ఉంది. వడ్డీయేతర ఆదాయం 46.12 శాతం పెరిగి 1752 కోట్లుగా నమోదయింది. బ్యాంకు నికరవడ్డీ మార్జిన్ చూస్తే 2.5శాతంగా ఉంది. ఇక వివిధరంగాలకు కేటాయింపులు 34శాతంగా ఉండి 284 కోట్లుగా ఉన్నాయి. స్థూల నిరర్ధక ఆస్తులు మొత్తం అడ్వాన్సుల్లో 1.60శాతంగా ఉన్నాయి. నికర ఎన్పీయేలు కూడా 0.30శాతంగా ఉండటం బ్యాంకు ఆర్థికపరిపుష్టిని సూచిస్తోంది. బ్యాంకు ఈ త్రైమాసికంలో ఐదుశాతం రుణాల్లో వృద్ధినమోదు చేసింది. 2.41లక్షల కోట్లుగా న్నాయి. డిపాజిట్లు కూడా 4.1శాతం పెరిగి 2.75 లక్షల కోట్ల రూపాయలకు చేరాయి.





# సెంట్రల్ బ్యాంకు నికర లాభంలో వృద్ధి

ప్రభుత్వరంగంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 33శాతం నికరలాభాల్లో వృద్ధిని నమోదు చేసి 1169 కోట్ల రూపాయలు సాధించింది. కీలక రాబడుల్లో వృద్ధి, రుణాల్లో తగ్గుదల వల్లనే లాభాలు పెంచుకోగలిగింది. గత ఏడాది ఇదే కాలంలో 880 కోట్లు ఆర్జించిన బ్యాంకు ఈసారి 33శాతం వృద్ధిని నమోదు చేసింది. బ్యాంకు మొత్తం రాబడులు రూ.9500 కోట్లనుంచి రూ. 10,374 కోట్లుగా ఉన్నాయి. బ్యాంకు వడ్డీ రూపేణా 8589 కోట్లు రాబట్టుకోగా గత ఏడాది ఇదే కాలంలో 8335కోట్ల నుంచి కొంతమేర వృద్ధిని నమోదుచేయ గలిగింది. బ్యాంకు నిర్వహణ లాభం 2304 కోట్లుగా ఉంది. స్థూల నిరర్ధక ఆస్తులు మొత్తం అడ్వాన్సుల్లో 3.13శాతంగా ఉన్నాయి. ఇక మొత్తం అడ్వాన్సులు 9.97శాతం పెరిగి 2,75,595 కోట్లుగా ఉన్నాయి. అలాగేనికర నిరర్ధక ఆస్తులు,రానిబాకీలు 0.49శాతానికి తగ్గాయి. ఇక తక్షణ కేటాయింపులు రూ.521కోట్లకు తగ్గాయి. కేటాయింపుల కవరేజి రేషియో 97.02శాతంగా ఉంది. ఆస్తులపై రాబడులు 1.02శాతం మెరుగుపడ్డాయి. క్యాపిటల్ అడక్వసీ రేషియో 17.6శాతంగా ఉన్నాయి. మొత్తం బ్యాంకు బిజినెస్ రూ.6,35,564 కోట్లనుంచి 7,04,485 కోట్లకు పెరిగింది.




# ఎస్‌బిఐకి గ్లోబల్ ఫైనాన్స్ అవార్డ్

**న్యూఢిల్లీ, జూలై 19:** భారతదేశపు అతిపెద్ద బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2025 సంవత్సరానికిగాను ప్రపంచంలోనే అత్యుత్తమ కన్జూమర్ బ్యాంక్ అవార్డును గెలుచుకుంది. విశ్లేషణ, ప్రపంచవ్యాప్తంగా కార్పొరేట్ ఫైనాన్స్ నిపుణులు, విశ్లేషకులు, బ్యాంకర్ల అభిప్రాయాల ఆధారంగా ఈ ఎంపిక జరిగింది. గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్ తన వార్షిక ´వరల్డ్స్ బెస్ట్ బ్యాంక్ కార్యక్రమంలో భాగంగా, ఐఎంఎఫ్/ప్రపంచ బ్యాంకు వార్షిక సమావేశాల సందర్భంగా 2025 అక్టోబర్ 18న వాషింగ్టన్ డీసీలో ఈ అవార్డును ఎస్‌బీఐ చైర్మన్ సీఎస్ శెట్టికి ప్రదానం చేయనున్నారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ చైర్మన్ సీఎస్ శెట్టి మాట్లాడుతూ, తమ విలువైన ఖాతాదారులకు, అంకితభావంతో పనిచేసే ఉద్యోగులకు, నమ్మకం ఉంచిన భాగస్వాములందరికీ కృతజ్ఞతలు తెలిపారు. వినియోగదారులకు మెరుగైన అనుభూతిని అందించడమే తమ వృద్ధి వ్యూహానికి కీలకమని ఆయన పేర్కొన్నారు. ఆన్‌బోర్డింగ్‌ను సరళీకరించడం, ప్రాంతీయ భాషల్లో వాయిస్ బ్యాంకింగ్‌ను ప్రవేశపెట్టడం, 24/7 డిజిటల్ సపోర్ట్ అందించడం వంటి చర్యలతో గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల్లోని వినియోగదారులకు మరింత నిరాటం కమైన, సమ్మిళి తమైన బ్యాంకింగ్ అనుభవాన్ని అందించడమే తమ లక్ష్యమ న్నారు. అలాగే, ఏఐ సామర్థ్యాలతో హైపర్‌పర్సనలైజ్డ్ సేవలను అందిస్తూ, ఆమ్ని ఛానల్ ఎంగేజ్‌మెంట్ మోడళ్లను కూడా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ మ్యాగజైన్ గ్లోబల్ ఫైనాన్స్ నాలుగు దశాబ్దాలుగా ఈ అవార్డులు అంద జేస్తోంది. ఎడిటోరియల్ విశ్లేషణలు, అంతర్జాతీయంగా ఫైనాన్షియల్ నిపుణుల అభిప్రాయాల ఆధారంగా 150కి పైగా దేశాలకు చెందిన సంస్థలను ఈ పురస్కారం కోసం ఎంపిక చేస్తారు.




# గూగుల్, మెటాకు ఇడి నోటీసులు

**ముంబై, జూలై 19:** ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లు ఎంతో మందిని ఆర్థికంగా కుంగదీసి, చివరికి ప్రాణాలనే బలితీసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఆన్‌లైన్ బెట్టింగ్‌పై చర్యలు తీసుకోవాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈ కేసులో తన దర్యాప్తును మరింత వేగంగా కొనసాగిస్తోంది. ఈ క్రమంలో ఇప్పటికే పలువురు సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు ఈ యాప్‌ల ప్రమోషన్ ఆరోపణలపై ఇడి విచారణకు హాజరైన విషయం విదితమే. తాజాగా ఈ కేసులో పెద్ద మలుపు తిరిగింది. టెక్ దిగ్గజాలు గూగుల్, మెటా కంపెనీలు కూడా ఇడి సమన్లు జారీ చేసింది. మనీలాండరింగ్, హవాలా లావాదేవీలు ఇతర ఆర్థిక నేరాలకు సంబంధించి దర్యాప్తులో ఉన్న బెట్టింగ్ యాప్‌ల ప్రచారానికి ఈ రెండు టెక్ సంస్థలు తమ ప్లాట్‌ఫామ్‌లలో వేదిక కల్పించాయని ఇడి ఆరోపించింది. ఈ నేపథ్యంలోనే ఈ నెల 21న విచారణకు హాజరుకావాలని ఇడి అధికారికంగా నోటీసులిచ్చింది. దీనిపై ఈ రెండు సంస్థలు ఏ విధంగా స్పందిస్తాయన్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది.




# ఐసిఐసిఐ నికరవడ్డీ రాబడి రూ.21,635కోట్లు!

**ముంబై, జూలై 19:** దేశంలోనే రెండో అతిపెద్ద ప్రైవేటు బ్యాంకు ఐసిఐసిఐ బ్యాంకు నికరలాభాల్లో 15.5శాతం వృద్ధినమోదుచేసి రూ.12,768 కోట్లు ఆర్జించింది. తొలిత్రైమాసికంలో 2025-26 కాలానికిగాను ట్రెజరీ రాబడులు పెంచుకోగలిగింది. నికరవడ్డీ ఆదాయం 10.6శాతం వృద్ధిని నమోదుచేసి 21,635 కోట్లుగా ఉంది. వడ్డీయేతర ఆదాయం ట్రెజరీ రాబడులు మినహాయిస్తే 13.7శాతంగా పెరిగి 7264 కోట్లుగా ఉంది. ట్రెజరీ రాబడులు తొలిత్రైమాసికంలో రెట్టింపు అయ్యాయి. ట్రెజరీ లాభాలు రూ.1241 కోట్లుగా ఉన్నాయి. గత తొలిత్రైమాసికంలో 613కోట్లు మాత్రమే రాగా ఈసారి రెట్టింపు అయ్యాయి. దేశీయంగా అడ్వాన్సులు 12శాతంపెరిగాయి. రిటైల్ రుణపరపతి కూడా 6.9శాతంపెరిగింది. మొత్తం రుణాల పోర్టుఫోలియోలో 52.2శాతంగా ఉంది. బిజినెస్ బ్యాంకింగ్ విభాగం కూడా 29.7శాతం వృదిధని నమోదుచేస్తే దేశీయ కార్పొరేట్ పోర్టుఫోలియో 7.5శాతంగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం తగ్గింది. 0.4శాతం క్షీణించింది. మొత్తం అడ్వాన్సులు 11.5శాతంగా ఉన్నాయి. రూ.12.64 లక్షలకోట్లకు చేరాయి. మొత్తం డిపాజిట్లు కూడా 12.8శాతం పెరిగి 16.08 లక్షల కోట్లుగా ఉన్నాయి. కేటాయింపులు 1815 కోట్లుగా ఉంటే స్థూల నిరర్ధక ఆస్తులు 2.15 శాతంగా ఉన్నాయి. నికర అడ్వాన్సుల పరంగాచూస్తే 0.41 శాతంగా ఉన్నట్లు బ్యాంకు ప్రకటించింది. స్థూల ఎన్పీయేలు 6245 కోట్లుగా ఉన్నాయి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.